మాలిక్ - గత వారం మార్కెట్ విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-10-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 251 పేజీలు: 12 వెల: 8.00



ఐఓడి అవార్డుకు నారా భువనేశ్వరి ఎంపిక 2లో
పప్పు దినుసుల సాగు మరింత పెరగాలి: ప్రధాని 9లో

# సంపద వృద్ధికి సమగ్ర కృషి



## ప్రజల కోసం పలు పబ్లిక్ పాలసీలు

## మూడేళ్లలో అమరావతి ఇన్‌ఫ్రా పనులు

## 2027 డిసెంబరుకు పోలవరం పూర్తి

## వచ్చే జనవరికి క్వాంటం వ్యాలీ సిద్ధం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ప్రతి ప్రతిపాదన, ప్రణాళిక కచ్చితంగా కార్యచరణలోకి తీసుకుని రావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.16 నెలల కితం పూర్తి ఆర్థికసంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని క్రమంగా గాడిలో పెడుతున్నామని, ఒకరకంగా మెరుపు వేగంతో కార్యచరణ చేస్తున్నామని, అమరావతి నిర్మాణం వేగవంతంగా జరుగుతోందన్నారు.మరో రెండు రోజుల్లో సీఆర్డీఏ కార్యాలయం అమరావతిలో అందుబాటులోకి వస్తోందని సీఎం స్పష్టం చేసారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో విధ్వంసం చేస్తే, మేము వికాసం వైపునకు తీసుకుని వచ్చామన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు అధిగమించమని కాదు.ఆ ప్రభావాన్ని సంక్షేమంపై పడనివ్వడంలేదు. సంపద సృష్టించే దిశలో నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. ఆదాయ అర్జన రంగాలపై దృష్టి పెట్టామన్నారు.సూపర్ సిక్స్ వాగ్దానాలను సూపర్‌హిట్ చేసామన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధిపై పలువురు మంత్రులు, ఎంఎల్‌ఏలు అధికారులు 15 ఏళ్ళ ఆయన ముఖ్యమంత్రి ప్రస్థానం సందర్భంగా అభినందించారు.ఈ సందర్భంగా సీఎం వారితో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.కొన్ని అంశాలపై సమీక్షలు నిర్వహించారు.ఆయా అంశాలపై సీఎం మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో భారతదేశ అభివృద్ధి అన్ స్టాపబుల్ అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాల్లో సంక్షోభాలు వస్తున్నాయని, నేపాల్, బంగ్లాదేశ్, ఫ్రాన్స్ ఇలా చాలా దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు చూస్తున్నామని సీఎం వ్యాఖ్యానించారు. సుస్థిరతకు, నాయకత్వానికి మారుపేరు భారతదేశమేనని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా సంస్కరణలు ప్రారంభించి అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని వికేంద్రీకరించామని అన్నారు. దీనిపై మాట్లాడుతూ విశాఖ, అమరావతి, విజయవాడ, తిరుపతి వంటి నగరాల అభివృద్ధిపై దృష్టి పెడుతున్నామన్నారు. సేవల రంగం ద్వారా ఎక్కువ గ్రోత్ సాధించేలా చర్యలు చేపట్టామన్నారు. అమరావతిలో ప్రారంభించిన ప్రతిపని రాబోయే మూడేళ్లల్లో పూర్తి అవుతాయని, రూ.50వేల కోట్ల విలువైన మోలిక వసతుల పనులు పూర్తయి, ప్రధానిచే ప్రారంభం అవుతాయన్నారు. 2019లో గెలిచి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తి అయ్యేది. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతింది. అధికారంలోకి వచ్చాక పోలవరంపై దృష్టి పెట్టాం. 2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి చేస్తాం. కియా ఫ్యాక్టరీ కోసం గొల్లపల్లి రిజర్వాయరును ఒక్క ఏడాదిలో పూర్తిచేసి నీరిచ్చాం. హంద్రీనీవా ప్రాజెక్టు కాల్వల విస్తరణ పనులు కేవలం 100 రోజుల్లో పూర్తి చేసి నీరు ఇచ్చామని అని సీఎం అన్నారు. అమరావతిలో మొత్తం ప్రైవేట్ భూములే. హైటెక్ సిటీరాక ముందు హైదరాబాద్‌లో ఎకరం రూ.1లక్ష >>2



మరిన్ని గ్లోబల్ సిటీలకు

# విమాన సర్వీసులు

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ-సింగపూర్ మధ్య నూతన విమాన సర్వీస్‌ను ఇండిగో సంస్థ ప్రారంభించనుంది. ఈ సేవను విజయవాడ నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలకమైన పాత్రపోషించారు. తాజాగా ఈ సర్వీసుకు సంబంధించి వివరాలను రామ్మోహన్ నాయుడు మీడియాకు వెల్లడించారు. విజయవాడ నుండి వారానికి మూడు సార్లు మంగళ, గురు, శనివారాల్లో ఈ సర్వీసు ఉండనుందని, ఈ నవంబర్ 15 నుండి ఈ ఇండిగో విమాన సర్వీసు ప్రారంభం కానుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయవాడ నుండి సింగపూర్ లోని ఛాంగీ విమానాశ్రయాల మధ్య నేరుగా వారానికి మూడు సార్లు ఈ విమాన సర్వీసు స్థానికులకు సేవలందించనుంది.కాగా ఇదే సర్వీసు విషయమై ఈ సంవత్సరం జులై 28వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటన సమయంలో ప్రస్తావన వచ్చినట్టు రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. ప్రవాసాంధ్రుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు.. వందరోజులలోనే సర్వీసును ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర 2047లో ప్రవాసాంధ్రుల పాత్ర అత్యంత కీలకమైనదని రామ్మోహన్ నాయుడు తెలిపారు. చంద్రబాబు నాయుడు తన విజన్ ను స్పష్టంగా అమలుచేస్తున్న నేపథ్యంలో విమానయాన అవసరాలు పెరగనున్నాయనీ.. భవిష్యత్ లో కోటికి పైగా ప్రవాసాంధ్రులు ప్రయాణాలు జరిపే అవకాశం ఉండటంతో ఇంటర్నేషనల్ కనెక్టివిటీని మరింత విస్తృతం చేస్తామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ప్రజలు, వ్యాపారవేత్తలు, విద్యార్థుల >>2

## కాలుష్య నివారణకు

# ప్రత్యేక కమిటీ

### కొత్త పొల్యూషన్ పాలసీ తెస్తాం, ఏ సమస్యకైనా శాశ్వత పరిష్కారం కావాలి: డిసిఎం పవన్



శనివారం కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమీక్షిస్తున్న డిసిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,ఆక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏ సమస్యకైనా శాశ్వత పరిష్కారాన్ని ఆలోచించాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కాలుష్య నియంత్రణకు సాంకేతిక కార్యచరణతో పాటు,పొల్యూషన్‌ను వ్యాప్తి చేసే వారి తీవ్రంగా స్పందిస్తామన్నారు. ప్రజారోగ్యంపై ప్రభావితం చేసే కాలుష్యానికి కారణమైన ఉత్పాదక వ్యవస్థలపై తీవ్రంగా స్పందించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో కాకినాడ జిల్లా యంత్రాంగం పాల్గొంది. ఉప్పాడ తీర ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట.. మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు పవన్ కల్యాణ్. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు. ఉప్పాడ తీరం ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని డీసీఎం పవన్ అధికారులను కోరారు.కాకినాడ జిల్లాపై పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న ఇబ్బందులపై డీసీఎం అధి.కారులకు కీలక సూచనలు >>2



శనివారం ఉండిలో కూరగాయలను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

# 'పిఎం ధన్‌ధాన్య కృషి యోజన'తో ఎంతో లబ్ధి

### కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ

**ఉండి, నరసాపురం ప్రభాతవార్త:** న్యూఢిల్లీలోని నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ (ఎన్.ఏ.ఎస్.సి) నుంచి నిర్వహించిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన (పీఎండిడికెవై) పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరవ భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. పశ్చిమగోదావరిజిల్లా ఉండి మండలం ఉండి కృషి విజ్ఞాన కేంద్రం >>2





మార్కెట్ రాబడులతో లైఫ్ కవర్ బెనిఫిట్స్‌ని పొందండి

నాన్-పార్, లింక్డ్, లైఫ్, ఇండివిజువల్, సేవింగ్స్ ప్లాన్

- ₹2,500/- అతితక్కువ నెలవారీ ప్రీమియంతో ప్రారంభించండి
- రెండు ఫండ్స్ నుంచి ఎంచుకోవచ్చు: నిఫ్టీ 50 (ఫ్లెక్సీ స్మార్ట్ గ్రోత్ ఫండ్) లేదా నిఫ్టీ 100 (ఫ్లెక్సీ గ్రోత్ ఫండ్) యొక్క ఎంపికచేసిన స్టాక్స్‌లో 100% వరకు పెట్టుబడిపెట్టడం జరుగుతుంది
- గ్యారంటీడ్ అడిషన్‌లతో*

*నియమ నిబంధనలు వర్తిస్తాయి

LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా
LIC/P/2024-25/22/TEL

వివరాల కొరకు, మీ ఏజెంట్‌ని/సమీపంలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి లేదా 56767474కి మీ నగరం పేరు ఎస్ఎంఎస్ చేయండి

డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ LIC digital | సందర్శించండి: licindia.in | కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827 | మా వాట్సాప్ నం. 8976862090 'Hi' | మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | IRDAI Regn No.: 512

నకిలీ ఫోన్ కాల్స్ మరియు కాల్పనిక/కపట ప్రతిపాదనలకు లొంగకుండా జాగ్రత్తపడండి. ఐఆర్‌డిఎఐ లేదా దాని అధికారులు బీమా పాలసీలు విక్రయించడం, బోనస్ ప్రకటించడం లేదా ప్రీమియంలు పెట్టుబడిపెట్టడం, మొత్తాలను రిఫండ్ చేయడం లాంటి పనులు వేటినీ చేయరు. ఇలాంటి ఫోన్ కాల్స్‌ని అందుకునే ప్రజలను పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది. నష్టాంశాలు, నియమ నిబంధనలపై మరిన్ని వివరాల కొరకు, దయచేసి పాలసీని విక్రయించడానికి ముందు అమ్మకాల బ్రోచర్‌ని జాగ్రత్తగా చదవండి.
మారుతుండే లింక్డ్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్‌లు సంప్రదాయ బీమా ప్రోడక్ట్‌ల కంటే భిన్నంగా ఉంటాయి మరియు నష్టాంశాలకు లోబడి ఉంటాయి.
లింక్డ్ ఇన్సూరెన్స్ పాలసీల్లో చెల్లించిన ప్రీమియం కింద అందించబడే యాన్యుటీ, క్యాపిటల్ మార్కెట్‌లతో మరియు బహిరంగంగా లభిస్తున్న ఇండెక్స్‌తో ముడిపడివున్న పెట్టుబడి రిస్కులకు లోబడి ఉంటుంది. ఫండ్ పనితీరు మరియు క్యాపిటల్ మార్కెట్‌లతో మరియు బహిరంగంగా లభిస్తున్న ఇండెక్స్‌ని ప్రభావితం చేస్తున్న అంశాలపై ఆధారపడి యూనిట్‌ల ఎన్ఏవిలు పెరగవచ్చు లేదా తగ్గవచ్చు మరియు ఇన్‌ష్యూర్డ్ (అతను/ఆమె) తన నిర్ణయాలకు తానే బాధ్యత వహించవలసి ఉంటుంది.
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనేది జీవిత బీమా కంపెనీ పేరు మాత్రమే మరియు ఇండెక్స్ ప్లస్ అనేది లింక్డ్ ఇన్సూరెన్స్ కాంట్రాక్టు పేరు మాత్రమే మరియు కాంట్రాక్టు నాణ్యతను, దాని వృద్ధి అవకాశాలను లేదా రాబడులను ఏ విధంగానూ సూచించడం లేదు.
ఈ కాంట్రాక్టు కింద అందించబడుతున్నవివిధ ఫండ్‌లు ఆయా ఫండ్‌ల పేర్లు మాత్రమే మరియు ఈ ప్లాన్‌ల నాణ్యతను, వాటి వృద్ధి అవకాశాలను మరియు రాబడులను ఏ విధంగానూ సూచించడం లేదు.




## 16న ప్రధాని రాక కర్నూలులో పర్యటన షెడ్యూలు ఖరారు

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడీ ఏపీ పర్యటన షెడ్యూల్ ఖరారయింది. ఈనెల 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఏపీలోని కర్నూల్ జిల్లాలో మోదీ పర్యటన కొనసాగనుంది. ఇందుకు సంబంధించి పూర్తి షెడ్యూల్ విడుదలైంది. ప్రధాని మోడీ టూర్ ఇలా ఉంటుంది, 16వ తేదీ ఉదయం 7.50గం టలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో ప్రధాని నరేంద్ర మోడీ బయలుదేరుతారు. ఉదయం >>2



## పేర్ని నాని, మరో 29 మందిపై కేసు

### సిఐని బెదిరించారని అభియోగం

**విజయవాడ,అక్టోబరు 11,పభాతవార్త ప్రతినిధి:** వైసీపీ నేత,మాజీ మంత్రి పేర్ని నానితో పాటు మరో 29మందిపై కేసు నమోదుచేశారు.ఆర్.పేట సిఐ ఏసుబాబుపై >>2

## కల్తీ మద్యం కేసులో

# బిగుస్తున్న ఉచ్చు

### జయచంద్రారెడ్డి అరెస్ట్‌కు రంగం సిద్ధం

### బెంగళూరులో ఎక్సైజ్ అధికారుల మకాం

### నిందితుల కస్టడీ పిటిషన్ 13కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం తయారీ కేసులో మరింత మందిని నిందితులుగా చేర్చే అవకాశం కనిపిస్తోంది. ఈ కేసులో ఎ2గా ఉన్న కట్టా రాజు ఇచ్చిన వివరాల ఆధారంగా నిందితుల సంఖ్య ఇప్పటికే 23కి పెరిగింది. ఈ సంఠఖ్య మరింత పెరగొచ్చని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. కొత్తగా ఎ-17గా జయచంద్రారెడ్డి,ఎ-18గా గిరిధర్‌రెడ్డిల పేర్లనూ కేసులో చేర్చారు. రిమాండ్‌లో ఉన్న నిందితులను విచారించడానికి కస్టడీకి ఇవ్వాలంటూ ఎక్సైజ్ పోలీసులు తంబళ్ళపల్లె కోర్టులో దాఖలు చేసిన పిటీషన్ సోమవారానికి వాయిదా పడింది. ఇప్పటికే తమ అదుపులో ఉన్న కీలక నిందితుడు ఉ-1 జనార్ధన్‌రావు నుంచి పోలీసులు వివరాలు రాబట్టే ప్రయత్నం ఏస్తున్నారు. కీలక నిందితుడు,టిడిపి నుంచి సస్పెండైన జయచంద్రారెడ్డి అరెస్ట్‌కు ఎక్సైజ్ అధికారులు రంగం సిద్దం చేశారు. బెంగుళూరులో ఆయన ఉంటున్న స్థావరాలను గుర్తించారు. ప్రత్యేక బృందాలు అక్కడికి వెళ్ళాయి. జయంచంద్రారెడ్డి బావమరిది గిరిథర్‌రెడ్డి కూడా లొంగిపోవడానికి సిద్ధమైనట్లు తెలిపింది. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నానికి చెందిన జనార్థన్‌రావు జయచంద్రారెడ్డికి స్నేహితుడు కావడంతో ములకలచెరువుకు వచ్చిన సమయంలో పలువురితో పరిచయం పెంచుకున్నారు. వీరి ద్వారా నకిలీ మద్యం తయారుచేసి నియోజక వర్గంలో వైన్‌షాపులు బెల్ట్ షాపుల ద్వారా >>2

## రూ.8కోట్ల ఎర్రచందనం స్వాధీనం



### ఇద్దరు అంతరాష్ట్ర స్మగ్లర్ల అరెస్టు

**తిరుపతి,అక్టోబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అడవుల్లో అమూల్యమైన జాతీయసంపద ఎర్రచందనం వృక్షాలను నరికి అక్రమంగా రవాణాచేస్తున్న ఎనిమిదికోట్ల రూపాయలు విలువైన ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆక్రమ >>2

12-10Pg2exHMNWJQE 2_12-10Pg2exHMNWJQE.qxd 10/12/2025 12:17 AM Page 1



# సంపద వృద్ధికి సమగ్ర కృషి

>> ఉండేది...ఇప్పుడు రూ.100 కోట్లకు చేరింది. పరిశ్రమలు, రహదారుల లాంటి అభివృద్ధి జరిగితే భూమి విలువ పెరుగుతుంది. అమరావతి రైతుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు అభివృద్ధిని కొంత మేరకే పరిమితం చేస్తే అమరావతి ఓ చిన్న మున్సిపాల్టీగా మిగిలిపోతుంది. హైదరాబాద్ తరహాలో అమరావతి కూడా గుంటూరు-విజయవాడ-తెనాలి తదితర ప్రాంతాలు కలిసి మహానగరంగా రూపొందుతుంది. భూములిచ్చిన వారిని ఆదుకుంటాం. విస్తరణ విషయంలోనూ ఏ మాత్రం ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పుడు ఉండే భూమి ఇప్పటికే సరిపోతుంది. భవిష్యత్ అవసరాల మేరకు రైతులతో మాట్లాడి అమరావతిని అభివృద్ధి చేస్తాం. అమరావతిలో 2026 జనవరికి క్వాంటం వ్యాలీ అందుబాటులోకి వస్తుంది. ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్‌కు అవసరమైన అనుబంధ సంస్థలు పెట్టుబడులతో ముందుకు వచ్చాయి. అలాగే జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ విద్యా సంస్థలు కొన్ని ఉన్నాయి. మరికొన్ని రాబోతున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలి. 1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నాను.ఇప్పుడు సంపద సృష్టిస్తున్నాం..పేదలకు అందిస్తున్నాం. ప్రజలందరికీ ప్రయోజనం కలిగేలా మంచి పబ్లిక్ పాలసీలు తీసుకువచ్చామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం విజన్ కల్పన చేయటంతో పాటు దాన్ని సుసాధ్యం చేసే దిశగాపనిచేయాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.శరీరానికి పోషకాలు ఎంత అవసరమో సమాజానికి మంచి పాలసీల అవసరం అంతే ఉందని సీఎం అన్నారు. వచ్చే 22 ఏళ్లలో మన రాష్ట్రం ఎక్కడ ఉండాలన్న అంశాన్ని నిర్దేశించేందుకే విజన్ రూపొందించి అమలు చేస్తున్నట్టు వివరించారు. వచే."రాష్ట్రంలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం. 25 ఏళ్ల క్రితం భారతీయులకు సరైన గుర్తింపు లేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్‌స్టాపబుల్‌గా మారింది. 2038 నాటికి భారత దేశం నెంబర్1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నాను. ఈ ఏడాది..గతేడాది డబుల్ డిజిట్ గ్రోత్ సాధించగలిగాం. 2028-29 నాటికి రూ. 29,29,402 కోట్ల మేర జీఎస్డీపీ సాధించగలం. 2029- 2034నాటికి రూ. 57,21,610 కోట్ల జీఎస్డీపీ సాధించేలా ప్రణాళికలు రూపొందించాం. దీన్ని సాధించే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది. 202829 నాటికి తలసరి ఆదాయాన్ని రూ.5,42,985 సాధిస్తాం. 20292034 నాటికి తలసరి ఆదాయం రూ.10.55 లక్షల కోట్ల సాధించగలం. ఇదేమీ అసాధ్యం కాదు...నిర్దిష్టమైన ఆలోచనతోనే ప్రణాళికలు వేశాం. దీనికి సంకల్పంతో పాటు మెగా డ్రీమ్స్ ఉండాలి. విజన్ 2020 సాకారం అయ్యాక కూడా విజన్ డాక్యుమెంట్లపై ఇంకా అనుమానాలు సరికాదు. మెడికల్ కళాశాలకు భూమి మాత్రమే ఇచ్చి నిర్మాణం పూర్తి అయినట్టుగా కొందరు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించిన సీఎం..పీపీపీ విధానంలో వీటిని నిర్మించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. కాలేజీలను ఎక్కడా ప్రైవేటుకు అప్పగించటం లేదని స్పష్టం చేశారు. ఇంజనీరింగ్ కాలేజీల విషయంలో నాడు నేను తీసుకున్న నిర్ణయాల వల్లే రైతు కూలీల పిల్లలు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు అయ్యారని అన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని..వైద్య విద్యార్థులకు, వైద్య సేవలకు ఇబ్బంది రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఒకటికి వందసార్లు ఆలోచన చేసే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. సంజీవని ద్వారా సాంకేతికతతో అందరికీ ఆరోగ్యాన్ని అందించేలా ప్రాజెక్టును అమలు చేస్తున్నామని అన్నారు. త్వరలోనే రాష్ట్రమంతటా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వైద్య చికిత్సలు ఇంటెన్సివ్ కేర్ లో కాకుండా ఇంటిదగ్గరే అందేలా సాంకేతికత తీసుకువస్తున్నామన్నారు. పోలవరం బనకచర్ల లింకుపై అడిగిన సీఎం ప్రశ్నకు సమాధానమిస్తూ .. గతంలో ట్యాంకర్లల్లో నీళ్ల తీసుకెళ్లాల్సిన పరిస్థితి రాయలసీమలో ఉండేదని.. ఇప్పుడు హంద్రీనీవాతో నీళ్ల ఇచ్చాక పరిస్థితి మారిందని అన్నారు. నీళ్లు ఇచ్చిన తర్వాత గోదావరి జిల్లాలతో పోలిస్తే అనంతపురం జిల్లానే జీఎస్డీపీలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఉద్యాన పంటల వల్లే ఇది సాధ్యమైందన్నారు. కేవలం సముద్రంలో వృథాగా పోయే జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. అలాగే పీ4 ద్వారా పేదరికం లేని సమాజంతో పాటు ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకే నిరంతరం శ్రమిస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.



కల్తీ మద్యం కేసులో ఎ-1 నిందితుడు జనార్దన్‌రావును రిమాండ్‌కు తరలిస్తున్న దృశ్యం

## కల్తీ మద్యం కేసులో బిగుస్తున్న ఉచ్చు

>> విక్రయించినట్లు అధికారులు అంచనాకు వచ్చారు.జయచంద్రారెడ్డి ఇంట్లో పనిచేస్తున్న అన్బురాసు(బాబు) బ్యాంకు ఖాతా నుంచి లావాదేవీలు జరిగాయని గుర్తించారు. ఏ-2గా ఉన్న కట్టా రాజు వాంగ్మూలం ఆధారంగా బాబుపై పోలీసులు నిఘా ఉంచారు. నిందితులు బాబు,అష్రఫ్‌లను ఎక్సైజ్ సిబ్బంది అదుపులోకి తీసుకొని విచారిస్తే మరికొందరు పాత్రధారుల పేర్లు వెల్లడయ్యే అవకాశముంది.ఈ కేసు నిందితులో ఒకరైన చైతన్యబాబు పీటీఎం లోని ఆంధ్రా వైన్స్ దుకాణం మేనేజర్‌గా పనిచేశారు. ఆంధ్రా వైన్స్‌ను కట్టా సురేంద్రనాయుడి నుంచి స్వాధీనం చేసుకున్న గిరిధర్‌రెడ్డి చైతన్య బాబును మేనేజరుగా నియమించుకొని వ్యవహారాలు నడిపారు.బెంగుళూరుకు చెందిన బాలాజీ, హైదరాబాద్ వాసి నకిరేకంటి రవిల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చిన అబ్కారీ పోలీసులు వారి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. నిందితుల జాబితాలో కొత్తగా పేర్లు చేర్చుతూ పోలీసులు తంబళ్ళపల్లె కోర్టులో మెమో దాఖలు చేసినట్లు కీలక సమాచారం.

## 16న ప్రధాని రాక

>> 10.20 గంటలకు కర్నూల్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు.ఉదయం 11.10 గంటలకు రోడ్డు మార్గం ద్వారా శ్రీశైలం భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు మోదీ చేరుకుంటారు. ఉదయం 11.45కి భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకుంటారు. మధ్యాహ్నం 1.40 గంటలకు సుండిపెంట హెలిప్యాడ్ నుంచి నన్నూరు హెలిప్యాడ్‌కు ప్రధాని మోదీ చేరుకుంటారు. మధ్యాహ్నం 2.30కు రాగమయూరి గ్రీన్ హిల్స్ వెంచర్‌కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. సాయంత్రం 4.15 కు రోడ్డుమార్గంలో నన్నూరు హెలిప్యాడ్‌కు చేరుకొని సాయంత్రం 4.40కు కర్నూలు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి ఢిల్లీకి వెళ్తారు.

## మరిన్ని గ్లోబల్ సిటీలకు విమాన సర్వీసులు

>> అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఈ విమాన సర్వీసును అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇది కేవలం విజయవాడకే కాకుండా, తూర్పు ఆంధ్ర ప్రజలకు కూడా వరంగా మారనుంది. సింగపూర్ వంటి అంతర్జాతీయ నగరానికి ప్రత్యక్ష కనెక్షన్ లభించడంతో విజయవాడ -గుంటూరు ప్రాంతాల విద్యార్థులకు, పరిశ్రమలకు, పారిశ్రామికవేత్తలకు, పర్యాటకులకు నూతన అవకాశాలు ఏర్పడతాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.సన్ రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్ లో అంతర్జాతీయ నగరం అమరావతి రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో ఈ ఇంటర్నేషనల్ కనెక్టివి మరింత లాభిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతనవిమాన సర్వీస్ అందుబాటులోకి తెచ్చినందుకు స్థానికులు కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా రామ్మోహన్ నాయుడుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విజయవాడ నుండి మల్టిపుల్ టైమింగ్స్‌తో ప్రయోజనం పొందేలా ఇండిగో సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంది. ప్రజా విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని ఫ్లైట్ టైమింగ్స్‌ను రూపొందించడంపై అభినందనలు వ్యక్తమ వుతున్నాయి.అంతర్జాతీయస్థాయిలో విజయవాడ అభివృద్ధి సాధించేందుకు ఈ విమాన సర్వీసు దోహదపడుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ రూట్లు తెరవాలని స్థానికులు కోరుతున్నారు.

## రూ.8కోట్ల ఎర్రచందనం స్వాధీనం

>> రవాణాలో కీలకంగా ఉన్న ఇద్దరు అంతర్‌రాష్ట్ర స్మగ్లర్లను అరెస్టుచేసి వారినుండి 10టన్నుల ఎర్రచందనం తిరుపతికి తరలించారు. శనివారం కపిలతీర్థంలోని ఎర్రచందనం అక్రమరవాణ నిరోధక టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో చీఫ్ లంకెల సుబ్బరాయుడు, ఎస్పీ పి.శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. తిరుపతి శేషాచలం అడవులనుండి ఎర్రచందనం దుంగలను పదిటన్నులు బరువున్న వాటిని విదేశాలకు తరలించేందుకు దేశరాజధాని ఢిల్లీకి చేర్చారు.అక్కడ భారీగా ఎర్రచందనం పట్టుబడటంతో ఢిల్లీ పోలీసుల సమాచారంతో తిరుపతి నుండి టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్, డిఎస్పీలు వి.శ్రీనివాసరెడ్డి, ఎండి షరీఫ్, సిఐ షేక్‌ఖాదర్‌బాష, ఎస్ఐ రఫీ సిబ్బందితో ఢిల్లీకెళ్ళారు. అక్కడ హైదరాబాద్ హాకీంపేటకు చెందిన మహమ్మద్ఇర్ఫాన్(36), మహారాష్ట్రకు చెందిన సంపత్‌పవార్(38)ని అరెస్టుచేశారు. వీరికి సహకరిస్తున్న వారిపై కూడా నిఘా ఉంచామన్నారు. ఢిల్లీలోని గోదాంలో అక్రమంగా నిల్వచేసిన 356 ఎర్రచందనం దుంగలు పదిటన్నుల బరువువాటిని తిరుపతికి తరలించామన్నారు. ఎర్ర చందనం స్మగ్లర్లను వదలిపెట్టే ప్రసక్తే లేదని, కఠినంగా వ్యవహరిస్తామని టాస్క్‌ఫోర్స్ చీఫ్ సుబ్బరాయుడు తెలిపారు. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని అభినందించారు.

## కాలుష్య నివారణకు ప్రత్యేక కమిటీ

>> చేసారు. సమీక్షలో ప్రధానంగా పిఠాపురం నియోజక వర్గం పరిధిలో తీర ప్రాంత కాలుష్యం గురించి సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. సమీక్షలో భాగంగా పవన్ కళ్యాణ్ కాకినాడలో చేపట్టిన మత్స్యకా రులతో మాట..మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారు వెలిబుచ్చిన సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకొంటున్నట్లు వివ రించారు. మత్స్యకారుల జీవితాలకు భరోసా కల్పించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషిస్తుంది. తూ తూ మంత్రం చర్యలు కాకుండా మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో ముం దుకు వెళ్తాం. 100 రోజుల్లో మత్స్యకారులు చెప్పిన ప్రతి సమస్యకు ప్రాథమిక పరిష్కార మార్గాలు చూపే విధంగా రోడ్ మ్యాప్ రూపొం దిస్తామని స్పష్టం చేశారు. తీరంలో కాలుష్య సమస్యకు పరిష్కారం చూపే దిశగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పని చేస్తామని చెప్పారు. అందు కోసం తన అధ్యక్షతన ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయిలో నూతన పొల్యూషన్ పాలసీ తీసుకురానున్నట్టు తెలిపారు. అంతకు ముందే సమస్య ఉన్న పరిశ్రమల్లో పొల్యూషన్ ఆడిట్ నిర్వహించనున్నట్టు చెప్పారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ లో మత్స్యకార సోదరులతో మాట... మంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. యు.కొత్తపల్లి మండల పరిధిలోని తీర ప్రాంత గ్రామాల నుంచి వచ్చిన మత్స్యకార ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.మత్స్యకార సోదరులతో మాట్లాడే సమయంలో రెండు పరిష్కార మార్గాలు ప్రస్తావించారు. వ్యర్థాలను శుద్ధి చేసి వదలాలి. లేదా చేపలు గుడ్లు పెట్టే రెండు నెలలు వ్యర్థాలు సముద్రంలోకి వదలకుండా ఆపాలి అని అడిగారు. ఈ అంశాలపై అధ్యయనం చేసేందుకు ఒక కమిటీ వేస్తాం. గత ప్రభుత్వం మాదిరి మేము పారిశ్రామికవేత్తలను భయపెట్టి, బ్లాక్ మెయిల్ చేసి తర్వాత డబ్బు తీసుకుని సమస్యను గాలికి వదిలేయం. సమస్యకు కచ్చితమైన పరిష్కారం వెతుకుతాం. పరిశ్రమలు ఎంత మేర వ్యర్థాలను విడుదల చేస్తున్నాయి. శుద్ధి చేయకుండా వదులుతుంటే వారికున్న సమస్య ఏంటి? తదితర అంశాలపై పొల్యూషన్ ఆడిట్, ఎన్విరాన్మెంట్ ఆడిట్ నిర్వహిస్తాం. ఆడిట్ అనగానే పారిశ్రామికవేత్తలు భయపడతారు. ఇది భయపెట్టడానికి కాదు. ఎక్కడ పరిశ్రమలు స్థాపించినా కాలుష్యం ఎంత వస్తుంది? ఎంత శుద్ధి చేసి వదులుతున్నారు? అనే అంశాలు తెలుసుకోవాలి. ప్రస్తుతం ఉప్పాడ తీరంలో సమస్య ఉన్న పరిశ్రమలపై వారం రోజుల్లో పొల్యూషన్ ఆడిట్ నిర్వహించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించాం.పరిశ్రమల కాలుష్యం సముద్ర జలాల్లో కనబడుతుందని మత్స్యకార సోదరులు చెప్పారు. మూడు రోజుల్లోపు బోటులో సముద్రంలోకి వస్తాను. పరిశ్రమల కాలుష్య ప్రభావాన్ని ప్రత్యక్షంగా పరిశీలిస్తాను. కాలుష్యం ఎక్కడ ఉందో చూపండి. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు క్లీన్ అండ్ గ్రీన్ ఏపీ... హ్యాపీ ఏపీ అని చెప్పారు. . అందరూ ఆనందంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. చిన్న చిన్న పరిశ్రమల వ్యర్థాలు పంట కాలువల్లో కలిపేస్తున్నారు. ఈ విషపూరిత సైకిల్ ని ఎక్కడో ఒక చోట బ్రేక్ చేయాలి. ముఖ్యమంత్రితో మాట్లాడి నా నాయకత్వంలో కాలుష్యం మీద ఒక కమిటీ ఏర్పాటు చేస్తాం. రాష్ట్రానికి కొత్త పొల్యూషన్ పాలసీ తీసుకువస్తాం. ఇతర ప్రాంతాల్లో వేట, ఫిష్ ల్యాండింగ్ సమస్యల మీద మచిలీపట్నం, అంతర్వేది మత్స్యకారులతో మాట్లాడుతున్నాం. ఈ సమస్యకు సామరస్యపూర్వక పరిష్కారం చూపుతాం. అన్ని సమస్యలకు ప్రాథమిక పరిష్కార మార్గాలు వెతికేందుకు 100 రోజుల సమయం ఇవ్వండి" అన్నారు.



అమితాబ్ బచ్చన్ 83వ పుట్టిన రోజు సందర్భంగా కోల్‌కతాలోని ఆయన విగ్రహం వద్ద వేడుక జరుపుతున్న అభిమానులు

## పేర్ని నాని, మరో 29 మందిపై కేసు

>> దౌర్జన్యం చేశారని చిలకలపూడి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వైసీపీ నేత సుబ్బన్నను శుక్రవారం విచారణ కోసం మచిలీపట్నం టౌన్ పిఎస్‌కు పిలిచారు. ఈ క్రమంలో అక్కడికి వెళ్ళిన పేర్ని నాని సిఐ విధులకు ఆటంకం కల్గిడదంతో పాటు హల్‌చల్ చేశారు. ఈ ఘటనను ఎస్పీ తీవ్రంగా పరిగణించారు. పేర్ని నాని అధ్వర్యంలో వైకాపా నేతలు మెడికల్ కళాశాల వద్ద ఇటీవల నిరసన చేపట్టారు. కళాశాలలో పరీక్షలు జరుగుతున్నాయని, నిరసన తెలిపేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పినా వినలేదు. వాగ్వాదానికి దిగి లాఠీలు లాక్కున్నారు. ఈ ఘటనలో 400 మందిపై పోలీసులు కేసు నమోదు చేసి 41ఎ నోటీసులు ఇచ్చారు. ఠాణాకు విచారణకు రావాలని పోలీసులు వారికి నోటీసులు జారీ చేశారు. తాము చెప్పే వరకు పోలీసుల వద్దకు ఎవరూ వెళ్ళొద్దంటూ వైకాపా నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్న సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. దీంతో సుబ్బన్నను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలిసి పేర్ని నాని పెద్ద సంఖ్యలో వైకాపా కార్యకర్తలతో కలిసి మచిలీపట్నం టౌన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. నేరుగా సిఐ గదిలోకి వెళ్ళి బెదిరింపులకు దిగారు. పలువురు వైకాపా నేతలు కూడ పోలీసులను అవహేళన చేస్తూ మాట్లాడారు. అలా మాట్లాడటం సరికాదంటూ సిఐ ఏసుబాబు అనడంతో పేర్ని నాని రెచ్చిపోయారు. ఆయనకు వేలు చూపిస్తూ..మా వాళ్ళనే తీసుకొస్తావా అంటూ ఆవేశపడ్డారని అభియోగం దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

## 'పిఎం ధన్‌ధాన్య కృషి యోజన'తో ఎంతో లబ్ధి

>> సమావేశ మందిరం నుండి వర్చువల్ విధానంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షి ంచే కార్యక్రమంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు, పిఎసి ఛైర్మన్ పులపర్తి రామాంజనేయులు పాల్గొన్నారు. నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రైతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, రైతుల ప్రయోజనాల కోసం అనేక పథకాలు తీసుకొచ్చామన్నారు. పాల ఉత్పత్తుల్లో ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామని, వ్యవసాయ రంగంలో నేడు ధనధాన్య కృషి యోజన, పప్పుధాన్యాల ఆత్మ నిర్భరత అనే రెండు పథకాలు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏ పథకం ప్రారంభించిన పేదలను దృష్టిలో పెట్టుకునే చేస్తున్నామని, రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనుకాడేది లేదని, రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వాలు రైతులను ఏనాడు పట్టించుకోలేదని, రైతులు ముఖాల్లో ఆనందం చూడాలనేదే మా మొదటి ప్రాధాన్యత అని, రైతులకు ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమని, గత ప్రభుత్వాలు రైతాంగాన్ని పూర్తిగా నిరక్ష ్యం చేశాయన్నారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఆర్థిక భద్రత కల్పించడం, వారికీ రెట్టింపు ఆదాయాన్ని పెంచడం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే నేడు ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నమన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతాంగం సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా పురోగతి సాధించాలన్నారు. రైతాంగం వరితోపాటు ప్రత్యామ్నాయ పంటలైన పప్పు ధాన్యాల సాగుపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. భారతదేశం నేడు ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా ఎదిగిందని, శాస్త్ర సాంకేతిక రంగాల పురోభివృద్ధిలో ముందున్నమన్నారు. మన దేశం ప్రతి సంవత్సరం పప్పు ధాన్యాల దిగుమతికి 60 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. కావున రైతాంగం పప్పు ధాన్యాల సాగుపై దృష్టి కేంద్రీకరిస్తే దిగుమతులు తగ్గించుకోవచ్చు అన్నారు. కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించి వాటిని వినియోగించుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ పథకం అమలుకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు కేటాయించిందని ఈ పథకాన్ని వినియోగించుకొని అదనంగా ఆదాయాన్ని పెంచుకోవాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మార్టేరు వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు సిహెచ్ శ్రీనివాస్, డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ ఆనంద్ కుమార్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విజయలక్ష్మి ్మ, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వర రావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎన్.మల్లికార్జునరావు, జిల్లాలోని మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఎన్ ఆర్ పి అగ్రహారం సర్పంచ్ కనకదుర్గ, విద్యార్థులు, రైతులు, సిబ్బంది

## బిజినెస్‌మాన్ హత్యకేసులో హిందూ మహాసభ ప్రతినిధి అరెస్టు

**లక్నో, అక్టోబరు 11:** టూవీలర్ షాపు యజమాని హత్యకేసులో అఖిల్‌భారత్ హిందూ మహాసభ కార్యవర్గప్రతినిధి పూజా షాకున్ పాండేను ఆలిఘర్‌పోలీసులు అరెస్టుచేసారు. ఆలిఘర్‌లోని రోరావార్ ప్రాంతంలో 25 ఏళ్ల అభిషేక్ గుప్తా అనే టూవీలర్ షోరూమ్ ఓనర్‌ను పూజాషాకున్ ఆమె భర్త ఇద్దరు కిరాయి వ్యక్తులతో హత్యచేయించారని అభియోగాలున్నాయి. అశోక్ పాండే ఇద్దరు షార్ప్‌షూటర్లను ఏర్పాటుచేసాడు. వమ్మద్ ఫాజన్, ఆసిఫ్ అనే ఇద్దరు షూటర్లను కిరాయికి తీసుకని అభిషేక్ గుప్తాను హత్యచేయించారని పోలీసులు రోరావార్ పోలీస్‌స్టేషన్ లో కేసునమోదుచేసారు. గతనెల 26వ తేదీ గుప్తా రోరవార్‌నుంచి హత్రాస్ వెళ్లేందుకు బస్సు ఎక్కుతుండగా ఈ షార్ప్‌షూటర్లు తుపాకులతో కాల్పులుజరిపి హత్యచేసారని పోలీసులు అభియోగాలుమోసారు. పోలీసులు పూజా, అశోక్ ఇదనదరిపైనా కేసునమోదుచేసారు. ఎస్ఎస్‌పి నీరజ్‌కుమార్ జదౌన్ కథనం ప్రకారం పూజాను రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌నుంచి శుక్రవారం రాత్రి అరెస్టుచేసామన్నారు. అభిషేక్ కుటుంబం ఆమెపై లైంగిక వేధింపుల ఆరోపణలుచేస్తున్నట్లు తెలిపారు. అభిషేక్ అన్నింటినీ వదులుకోవడంతో ఆమె కక్ష పెంచుకుని తమ బిడ్డను హతమార్చిందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు వివరించారు. అయితే పోలీసుల దర్యాప్తులో వీరిద్దరిమధ్య ఒక బిజినెస్ డీల్ చెడిందని అందువల్లనే కక్షలు పెరిగి హత్యకు దారితీసిందని అనుమానిస్తున్నారు. అశోక్‌పాండే ఇద్దరు షూటర్లు ఇప్పటికే జైలులో ఉన్నట్లు తెలిపారు. షార్ప్‌షూటర్లలో ఆసిఫ్‌పై 24 వేల రివార్డుకూడా ఉంది. పూజాషాకున్ పాండేను అన్నపూర్ణ మాగా కూడా పిలుస్తారు. మహామండలేశ్వర్ టైటిల్ కలిగి ఉన్న ఆమె హత్యజరిగిన రోజు రాత్రినుంచి అదృశ్యం అయ్యారు. ఆమెపైనా 50 వేల రివార్డు ఉన్నట్లు ఎస్ఎస్‌పి తెలిపారు. మహాత్మాగాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సేను ప్రశంసించడం ద్వారా పూజాషాకున్ వెలుగులోకి వచ్చింది. పూజా ఆమె భర్తకు ఈ షార్ప్‌షూటర్లు ఏడేనిమిదేళ్లగా వెల్డింగ్‌పనులుచేయడంతో తెలిసారు.

## ఎపిపిఎస్‌సి ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గా సి.శశిధర్



**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గా సి శశిధర్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఛైర్మన్‌గా ఉన్న మాజీ ఐపిఎస్ అధికారి ఎఆర్ అనురాధ పదవీకాలం ఇటీవల ముగిసింది. ఈ స్థానంలో ఎపిపిఎస్‌సి సభ్యులుగా ఉన్న శశిధర్‌కు ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు.విజయవాడలోని ఎపిపిఎస్‌సి కార్యాలయంలో శశిధర్ లాంఛనంగా జరిగిన కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించారు. అలాగే ఎపిపిఎస్‌సి కార్యదర్శిగా ప్రభుత్వం పటాన్‌శెట్టి రవి సుభాష్‌ను నియమించింది. ఆయన వెంటనే కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.

## బెంగాల్ సిఇఒను బెదరించిన సిఎం మమతా బెనర్జీ

### మమతా విడియో క్లిప్ కావాలని ఆదేశించిన ఇసి

**కోల్‌కతా, అక్టోబరు 11:** పశ్చిమబెంగాల్ చీఫ్ ఎలక్టోరల్ అధికారిని ముఖ్యమంత్రి మమత బెనర్జీ బెదిరిస్తూ వ్యాఖ్యలు చేశారంటూ వార్తలు రావడాన్ని కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో కావాలని ఈసీ అడిగినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. బెంగాల్ సీఈఓ మనోజ్ అగర్వాల్ హద్దులు దాటితే ఆయనపై ఉన్న అవినీతి ఆరోపణలు బయటపెడతామని ఒక సమావేశంలో మమతా బెనర్జీ పేర్కొన్నట్టు సమాచారం. ఈ సమావేశానికి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ మనోజ్‌పంత్, మంత్రి అరూప్ బిశ్వాస్ కూడా హాజరైనట్టు తెలుస్తోంది. రాష్ట్ర అధికారులను కూడా సీఈఓ బెదిరించినట్టు ముఖ్యమంత్రి ఈ సమావేశంలో ఆరోపించారని చెబుతున్నారు.

## ఐడిఎ అవార్డుకు నారా భువనేశ్వరి ఎంపిక

### ప్రజాసేవరంగంలో అంతర్జాతీయ గుర్తింపు

### నవంబరు 4న లండన్‌లో అవార్డు ప్రదానం

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ప్రజాసేవ రంగంలో తన కృషికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. లండన్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడి) సంస్థ ఆమెను డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు 2025 కు ఎంపిక చేసింది. ఈ అవార్డు ప్రతిష్ఠాత్మకమైన గ్లోబల్ రికగ్నిషన్‌గా పరిగణిస్తారు.నవంబర్ 4వ తేదీన లండన్‌లో జరిగే గ్లోబల్ కన్వెన్షన్ 2025 కార్యక్రమంలో నారా భువనేశ్వరి ఈ అవార్డును స్వీకరించనున్నారు. ప్రజా సేవ, సామాజిక ప్రభావం, నాయకత్వం వంటి అంశాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులకు ప్రతి సంవత్సరం ఇది అందజేస్తారు.ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపార, సామాజిక, పరిపాలనా రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటారు. భువనేశ్వరి ఈ అవార్డుతో దేశానికి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. నారా భువనేశ్వరికి అవార్డు లభించడంతో ఎన్టీఆర్ ట్రస్ట్ ఉద్యోగులు, స్వచ్ఛంద సేవకులు, అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. ఆమెను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రస్టీ చేసిన సేవలు మాకు స్ఫూర్తి. ఆమె కృషికి ప్రపంచ గుర్తింపు రావడం మాకు గర్వకారణం" అని వారు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.. ఈ అవార్డు ద్వారా నారా భువనేశ్వరి పేరు కేవలం ఒక సంస్థ నాయకురాలి పేరుగా కాకుండా, ప్రజాసేవకు అంకితమైన మహిళా నాయకురాలిగా ప్రపంచ వేదికపై ప్రతిధ్వనించింది. ఆంధ్రప్రదేశ్‌లోని సేవా విలువలు, మహిళా సాధికారతకు ఇది ఒక ప్రతీకగా నిలుస్తుంది. నారాభువనేశ్వరికి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ అందించిన ఈ అవార్డు, ఆమెనిరంతర కృషి, సామాజిక సేవా దృక్పథానికి అంతర్జాతీయ గుర్తింపు. ఆమె గెలుపు వ్యక్తిగతమైనది కాదు, అది భారత మహిళా నాయకత్వానికి, సేవా భావానికి, సమాజ బాధ్యతకు చిహ్నం.

**అబ్దుల్ కలాం, రాజశ్రీ బిర్లా సరసన భువనేశ్వరి:** ఇంతకు ముందు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ కోఛైర్మన్ గోపీచంద్ హిందూజా, ఆదిత్య బిర్లా గ్రూప్ కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ ఛైర్‌పర్సన్ రాజశ్రీ బిర్లా వంటి ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తులు అందుకున్నారు. ఆ జాబితాలో ఇప్పుడు నారా భువనేశ్వరి పేరు చేరడం రాష్ట్రానికి గౌరవం, దేశానికి గర్వకారణంగా పలు అభివర్ణిస్తున్నారు. నారా భువనేశ్వరి నేతృత్వం వహిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్ విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, విపత్తు సహాయం వంటి రంగాల్లో ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న రక్తదాన శిబిరాలు, ఎన్టీఆర్ విద్యార్థి సహాయ పథకాలు, విపత్తు నిర్వహణ సేవలు, మహిళల ఆర్థిక స్వావలంబన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందాయి. భువనేశ్వరి ఈ కార్యక్రమాల ద్వారా సమాజానికి చేరువైన ప్రజాసేవా నాయకురాలిగా పేరు తెచ్చుకున్నారు.

## వారం - వర్జ్యం

12-10-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
షష్ఠి మ.2.22
మృగశిర మ.1.40
వర్జ్యం : రా.9.40-11.11
దు.సా.4.11-4.58
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్రుల చేస్తారు. బంధువుల కలయిక.

**వృషభం:** నూతన కాంట్రాక్టులకు సంబంధించి, ఒప్పందాలు చేసుకుంటారు.

**మిథునం:** నూతన పెట్టుబడులకు అనుకూలకాలం. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** ఉద్యోగులకు పదోన్నతులు, అప్రయత్నంగా అవకాశాలు లాభిస్తాయి.

**సింహం:** కొన్ని వ్యవహారాలలో ఊహించని విజయం సాధిస్తారు.

**కన్య :** నూతన కార్యక్రమాలు కొంతకాలం వాయిదా వేయడం మంచిది.

**తుల :** సోదరులతో ఏర్పడిన వివాదాలు తీరతాయి. ఆస్తి వివాదులు తీరి లబ్ధి పొందుతారు.

**వృశ్చికం:** సన్నిహితులు నుండి సహాయసహకారాలు అందుతాయి.

**ధనుస్సు:** పదవులలో, హోదాలు లభించటానికి సమయం పడుతుంది.

**మకరం:** మానవ సేవే మాధవసేవని నమ్ముతారు. వివాహయత్నాలు ఫలిస్తాయి.

**కుంభం:** పెద్దలు శ్రేయోభిలాషులు ఇచ్చిన సలహాలు పాటించడానికి కాలం కలిసి రాదు.

**మీనం :** విదేశాలలోని మీ సన్నిహితుల క్షేమ సమాచారం ప్రశాంతతకు కారణం అవుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

12-10Pg3exHMNWJQE 3RD_12-10Pg3exHMNWJQE.qxd 10/11/2025 10:39 PM Page 1



# ఇంటర్ పరీక్షల ఫీజు గడువు పెంపు

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల ఫీజు గడువును ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఇంటర్మీడియట్ బోర్డు ఇన్‌ఛార్జి కార్యదర్శి భరత్ గుప్తా విడుదల చేశారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించే గడువు అక్టోబరు 10తో ముగియగా, దీనిని ఈ నెల 22 వరకు పొడిగించారు. ఈ నెల 22 వరకు రూ.1000 అపరాధ రుసుంతో చెల్లించే గడువును ఈ నెల 30 వరకు పొడిగించారు. మరోసారి ఫీజు చెల్లించే గడువు పొడిగించే అవకాశం ఉండదని వెల్లడించారు.

## వైద్య కళాశాలలపై జగన్ చెప్పేవన్నీ అబద్ధాలే

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి యామినీ శర్మ**

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం అభివృద్ధి చెందినా ప్రజలు సుఖంగా ఉన్నా జగన్ తట్టుకోలేరని, అందుకే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మరునాటి నుంచే విషప్రచారం చేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి : సాదినేని యామినీశర్మ విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైద్య కళాశాలల నిర్మాణం విషయంలో జగన్,వైకాపా నాయకులు చెప్పేవన్నీ అబద్దాలని... అధికారంలో ఉన్నపుడు ఏమీ చేయలేక... ఇప్పుడు దొంగ ఏడుపులు ఎందుకని ప్రశ్నించారు. 'మొండి గోడలు..ఖాళీ స్థలాలు చూడ్డానికా నర్సీపట్నం వెళ్ళారు?రాష్ట్రంలో 17 వైద్య కళాశాలల కోసం కేంద్రం ఇచ్చిన రూ.1950 కోట్లను ఎందుకు ఖర్చు చేయలేక పోయారు. వైకాపా ప్రభుత్వం రూ.8,480 కోట్లు కేటాయించిందని చెబుతున్న జగన్..కళాశాలల భవనాలు ఎందుకు కట్టలేదు? కొన్నింటికి కనీసం భూ సేకరణ కూడా ఎందుకు చేపట్ట లేదు' అని ఆమె ప్రశ్నించారు. జగన్ పాలనలో క్తీ మద్యంతో వేల మంది ప్రాణాలు కోల్పోయారని, రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రభుత్వాధినేతగా 24 ఏళ్ళు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి యామినీశర్మ శుభాకాంక్షలు తెలిపారు. మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందన్నారు.

## ఛాత్ పండుగ సందర్భంగా గుంతకల్లు మీదుగా బీహార్ కు ప్రత్యేక రైళ్లు..

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 11, ప్రభాత వార్త:** బీహార్ రాష్ట్ర ప్రజలు భక్తి శ్రద్ధలతో ఈనెల 25 28 మధ్య నాలుగు రోజులపాటు ఆడంబరంగా జరుపుకునే ఛత్ పూజా పండుగను పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు, సికింద్రాబాద్ డివిజన్ ల మీదుగా దానాపూర్ బెంగళూరు మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. దానాపూర్ నుంచి బెంగళూరుకు వెళ్ళే నెంబర్ 03251 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు ఈనెల 12,13 తేదీల్లో ఆది, సోమవారాల్లో దానాపూర్ నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు నుంచి దానాపూర్ వెళ్ళే నెంబర్ 03252 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ఈనెల 14,15 మంగళ, బుధవారాల్లో బెంగళూరు నుంచి బయలుదేరుతుంది. అలాగే ఈనెల 14 మంగళవారం దానాపూర్ నుంచి బెంగళూరుకు నెంబర్ 03259 ప్రత్యేక ఎక్స్ ప్రెస్, ఈనెల 16న గురువారం బెంగళూరు నుంచి దానాపూర్ కు నెంబర్ 03260 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైళ్లు బయలు దేరుతాయని రైల్వే వర్గాలు తెలిపాయి.



'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తకాన్ని ప్రదర్శిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

# పుస్తక పఠనంతో మానసిక దృఢత్వం

- మహిళల శక్తిని చాటి చెప్పిన పుస్తకం నన్ను కదిలించింది
- నేను లెఫ్టిస్టూ కాదు.. రైటిస్టూ కాదు
- 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తకాన్ని ఆవిష్కరించిన డి సిఎం పవన్

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** స్త్రీ శక్తి అసమాన్యమైనదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు.ఆమె అనుకుంటే సూర్యుడిని సైతం మింగేయగలిగేంత అమోఘమైన శక్తి అని అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయం, ధర్మం మహిళలకు ఇచ్చే స్థానఅత్యున్నతమైనది. నాకు పుస్తకాలు చదవడం చిన్నప్పటి నుంచి అలవాటు అన్నారు. మొదటిగా నాకు మా అమ్మ బుచ్చిబాబు రాసిన "చివరకు మిగిలేది" అనే పుస్తకం ఇచ్చారు. ఆమె సూర్యుడిని కబళించింది అనే పుస్తకం రాసిన లక్ష్మీ ముర్డేశ్వర్ పురి అత్యున్నత పదవులు నిర్వహించి, మరో వైపు పుస్తక రచన చేయడం గొప్ప విషయం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రశంసించారు. లక్ష్మీ ముర్డేశ్వర్ పురి లాంటి ఎందరో ఉన్నతమైన నారీమణుల ఆలోచన మహిళా సాధికారతకు అద్దం పడుతుందన్నారు. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లివారి కళాక్షేత్రంలో జరిగిన 'ఆమె సూర్యుడిని కబళించింద్ది పుస్తక ఆవిష్కరణలో పవన్‌కళ్యాణ్ పాల్గొన్నారు. లక్ష్మీ ముర్డేశ్వర్ పురి రచించిన నవల తెలు గులో సీని యర్ జర్నలిస్ట్ ఎ. కృష్ణా రావు అను వదించారు.ఈ పుస్తకా విష్కరణ అనం తరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "పుస్తక పఠనం మానసిక బలాన్ని పెంచుతుంది. విశాలమైన, విస్తృతమైన ఆలో చనలను పెంపొందిస్తుంది. మానసిక పరిపక్వత మనలో పెరగడానికి సామాజిక అంశాలపై మనదైన అవగాహన పెంచుకోవడానికి పుస్తకాలు చదవడం తప్పనిసరి. నేను తరచూ విభిన్నమైన పుస్తకాలను చదువుతాను. ఒక్కో పుస్తకంలో ఒక్కో రకమైన అంశం జీవితం దాగి ఉంటాయి. లక్ష్మీ మ్రపురి రాసిన పుస్తకం లో స్త్రీని అత్యంత శక్తిమంతమైన మనిషిగా చూపడం ఆమె ఉన్నతికి నిదర్శనం. నన్ను చాలా మంది లెఫ్ట్ భావాలు వదిలేసిన వ్యక్తిగా ప్రస్తావిస్తారు. నేనెప్పుడూ లెఫ్టిస్టు కాదు... రైటిస్టూ కాదు.. నేను ఎప్పుడూ ఒకేలా ఉన్నాను. ఆలోచిస్తాను. ప్రతి పుస్తకం విలువైనదే. దేశభక్తి మనకు పుట్టుకతోనే రావాలని కోరుకుంటాను. ఆధునిక భారత మహిళా శక్తికి ప్రతిరూపం ఈ పుస్తకం లక్ష్మీపురి ఆమె సూర్యుడిని కబళించింది పుస్తకం భారతీయ మహిళల శక్తిని చాటి చెబుతుంది. అందరిలో ఉత్సుకతను రేపేలా పుస్తకానికి పేరు పెట్టడం విశేషం. ఈ కార్యక్రమంలో వైద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ పుస్తక రచయిత్రి లక్ష్మీ ముర్డేశ్వర్‌పురి, మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్దప్రసాద్ పుస్తక అనువాద కర్త శ్రీ ఎ. కృష్ణారావు గారు, రచయిత్రి, జర్నలిస్టు కుప్పిలిపద్మ ఎమ్మెస్కో పబ్లిషర్స్ అధినేత విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# దళితులను అడ్డుపెట్టుకుని రాజకీయాలా?

**- అంబేద్కర్ విగ్రహంతో రాజకీయమా! - విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు : హోంమంత్రి అనిత**



సమావేశంలో మాట్లాడుతున్న హోంమంత్రి అనిత

**వెదురుకుప్పం, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** దళితులను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేసి కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సహించదని, ఎంతటి వారైన కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో శనివారం ఆమె పర్యటించారు. ఇటీవల దేవళంపేట కూడలిలోగల ప్రపంచ మేధవి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహంను నిప్పు పెట్టడంపై సంఘీభావం తెలిపడంకు ఆమె హాజరైన్నారు. ముందుగా నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహంకు గజమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కేవలం రాజకీయ ప్రయోజనం పొందవం కొరకు వైసీపీ నాయకులు అంబేద్కర్ విగ్రహంకు నిప్పు పెట్టి తెలుగు దేశం నాయకుల పై నెట్టే ప్రయత్నం చేశారని స్పష్టమవుతున్నదని చెప్పారు. కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ చలికాచుకోవడంకు ప్రయత్నాలు చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి సహించరని, అలాంటి వారిపై వెంటనే కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. రాజ్యాంగంలో అంబేద్కర్‌గారు కల్పించిన హక్కుతో రాజకీయంగా ఎదిగి డిప్యూటీ సీఎం స్థాయి పదవి చేపట్టిన వ్యక్తి అనుచరులతో ఆయన విగ్రహంకు నిప్పు పెట్టించి రాజకీయాలు చేయాలని చూడటం సిగ్గు చేటని విమర్శించారు. చిత్తశుద్ది ఉంటే అసలు దోషలు ఎవరు అని తెలుసుకునే ప్రయత్నం చేయాలని లేకుంటే ఇంటికి పరిమితం కావలని సూచించారు. దోషలను వెనకేసుకుని రాజకీయ లబ్ధి కొరకు నిరసనలకు దిగడం విచిత్రమని స్వామి తల్లిదండ్రులు కూడా ఆయనను క్షమించరన్నారు. సంఘటనకు సంఘీభావం తెలపడం కొరకు తాను మీ ఆడపడుచుగా మీ వద్దకు వచ్చానని... ప్రజలు వైకాపా విధానాలు గుర్తించి కూటమి ప్రభుత్వం చేపట్టుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అండగా నిలబడి సహకరించాలని కోరారు. సోషియల్ మీడియాను సక్రమైన దారిలో పెట్టడంకు చంద్రబాబు నాయుడు ఒక కమిటీ వేసి చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. చిత్తూరులో జరిగిన గ్యాంగ్ రేప్ కేసులో నింధితులను బహిరంగంగా తీసుకు వెళ్ళడం జరిగిందన్నారు. అంబేద్కర్ విగ్రహంకు నిప్పు పెట్టిన స్థానిక సర్పంచ్, వైకాపా అనుచరుడు గోవిందయ్యను అరెస్టు చేశారన్నారు.

## రాజధాని రైతులకు వార్షిక కౌలు రూ.6.64 కోట్లు ఖాతాల్లో జమ

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణానికి భూమిలిచ్చిన రైతులు,భూ యజమానులకు చెల్లించాల్సి న వార్షిక కౌలును ప్రభుత్వం జమ చేసింది. రైతుల బ్యాంకు ఖాతాల లింకేజీ ప్రక్రియలో తలెత్తిన సాంతకేతిక కారణాలు,కొందరు రైతులు ప్లాట్లను విక్రయించడం,మరణించిన రైతుల వారసుల ఖాతాల వివరాలు సకాలంలో అధికారులకు అందలేదు. దీంతో పలువురు రైతుల ఖాతాల్లో 9వ,10వ,11వ ఏడాదికి సంబంధించి వార్షిక కౌలు సొమ్ము జమ కాలేదు. ఈ తరహా సమస్యలను పరిష్కరించిన ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికారిక సంస్థ (ఏపీ సీఆర్డీఏ) 495 మందికి అందాల్సి న పెండింగ్ వార్షిక కౌలు రూ.66,480,402 సంబంధిత రైతులు,భూ యజమానుల ఖాతాలలో చేసింది.

## రాష్ట్రంలో వైద్య రంగాన్ని, ఆరోగ్యశ్రీ పథకాన్ని దెబ్బతీస్తున్నారు : వైఎస్సార్సీ నేత విడదల రజనీ



**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైద్య రంగాన్ని, ఆరోగ్యశ్రీ పథకాన్ని దెబ్బతీస్తున్నారని వైద్య ఆరోగ్య శాఖ మాజీ మంత్రి విడదల రజనీ అన్నారు. రజనీ మీడియాతో మాట్లాడుతూ జగన్ నేతృత్వంలోని తమ ప్రభుత్వంన వైద్య, ఆరోగ్యరంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకుని వచ్చిందన్నారు. ఫలితంగా ఆధునాత ఆరోగ్యసేవలు ప్రజలకు అందేవన్నారు.ఆరోగ్యశ్రీ పరిధిలో రూ.25లక్షల వరకు వైద్య సేవలకు వీలు కల్పించామన్నారు. చంద్రబాబు ప్రభుత్వం వైద్యసేవలు నిర్వీర్యం చేసిందన్నారు. ఆస్పత్రులను పట్టించుకో పోగా వాటిని ప్రైవేటీకరిస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు ఆస్పత్రులకు ఇవ్వాల్సి న బకాయిలు ఇవ్వడం లేదని తెలిపారు. దీంతో తాము చికిత్సలు చేయలేమంటూ ప్రభుత్వానికిలేఖ రాశారని తెలిపారు. గతంలోనూ ఇలాగే చెబితే డబ్బులు ఇస్తామంటూనే ఇవ్వలేదని విమర్శించారు. దీంతో తాము వైద్యం చేయలేమంటూ చేతులెత్తేశారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడి కక్కడ విషజ్వరాలు పెరుగుతున్నాయని, తీవ్రమైన వ్యాధులు ప్రబలుతున్నాయని, ప్రజల ప్రాణహానీ జరుగుతోందని అన్నారు. అయినా ప్రభుత్వంలో చలనం లేదని పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## 20న దీపావళి ఆస్థానం ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో దీపావళి ఆస్థానం ఈనెల 20వతేదీ సోమవారం నిర్వహిస్తున్నారు. దీపావళిపండుగ సందర్భంగా ఈ వైదిక కార్యక్రమం చేపడతారు. దీపావళిరోజు 20వతేదీ సోమవారం ఉదయం బంగారువాకిలిలో ఘంటామండపంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఆస్థానంలో భాగంగా మలయప్పస్వామి శ్రీదేవిభూదేవులతో కలసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపుచేస్తారు. సేనాధిపతి విశ్వక్సే నులు స్వామివారి ఎడమపక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపుచేస్తారు. ఆ తరువాత స్వామికి ప్రత్యేక పూజ,హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. సాయంత్రం ఉత్స వర్లు సహస్రదీపాలంకారసేవలోపాల్గోని ఆలయ మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. కాగా సోమవారం దీపావళి ఆస్థానం సందర్భంగా ఆలయంలో జరిగే కల్యాణోత్స వం,ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్స వం సేవలు రద్దయ్యాయి. సుప్రభాతం, అర్చన,తోమాల సేవలు ఏకాంతంగా జరుగుతాయి.

## తిరుమలేశుని దర్శన వివరాలు ఇక వాట్సాప్‌లోనే

**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి భక్తులు ఇకపై నాలుగురకాల సేవలను,దర్శనాల వివరాలను సులభంగా తెలుసుకునేందుకు ప్రభుత్వం వాట్సా ప్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. తిరుమలలో సర్వదర్శనం రద్దీ, ఉచిత టైమ్ స్లాట్ టోకెన్లు జారీ ,ఎన్ని టోకెన్లు ఉన్నాయి, దర్శనానికి ఎంత సమయం పడుతోంది అనే సమాచారంతో బాటు ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు వివరాలు ,గదుల డిపాజిట్ రీఫండ్ వివరాలు సులభంగా తెలుసుకునే వాట్సా ప్ సేవలు అందుకోవచ్చు. ఇందుకోసం 9552300009 వాట్సా ప్ నంబర్‌ను చరవాణిలో సేవ్‌చేసుకుని అవసరమైన సేవల వివరాలు పొందేలా టిటిడి సదుపాయం కల్పించింది. అందుబాటులో ఉన్న ఆప్షన్ల నుండి ఆలయ బుకింగ్ సేవలు ఎంచుకుంటే సమాచారం తెలుసుకోవచ్చు.

దర్శన టిక్కెట్లు, సేవా రిజర్వేషన్లు, వసతి, ఇతరసేవలు బుక్ చేసుకునేందుకు చాట్‌బాట్ సూచనలు తెలియజేస్తుంది. వాట్సా ప్‌లో బుకింగ్ వివరాలు తెలుస్తాయి. భక్తులకు సులభంగా సేవ లందించేలా టిటిడి అధికారులు సాంకేతికతను వినియోగించు కుంటున్నారు.

## బాణాసంచా తయారీ, నిల్వల ప్రక్రియలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి

**అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ పివి రమణ**

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** బాణసంచా తయారీ, నిర్వహణ, నిల్వ ప్రక్రియలలో భద్రతా ప్రమాణాలను పాటించి అగ్ని ప్రమాదాలు, పేలుళ్లను నివారించేందుకు నిర్ధేశించిన ప్రామాణిక నిర్వహణ విధానాలను ఖచ్చితంగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన,అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ పీవీ రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పేలుడు పదార్థాల నియమాలు, 2008కి అనుగుణంగా, లైసెన్స్ పొందిన తయారీదారులు విధిగా భద్రతా చర్యలను పాటించాలని వీటిలో ముఖ్యంగా తయారీ భవనాలు బేస్మెంట్లు లేకుండా ఒకే అంతస్తు నిర్మాణాలుగా ఉండాలన్నారు. బాణసంచా తయారీ షెడ్లు ఒకదానికొకటి మరియు జనావాస ప్రాంతాల నుండి కనీసం 45 మీటర్ల సురక్షి త దూరంలో ఉండాలన్నారు. కర్మాగారాల్లో దూళి, దుమ్ము లేకుండా తగిన జాగ్రత్తలతో గృహ నిర్వాహక పద్ధతులను పాటించాలన్నారు. ఫ్యాక్టరీ లోపల ఎటువంటి ఫైర్ సంబంధిత మంటలు, ధూమపానం, అగ్గిపెట్టెలు, లైటర్లు, మొబైల్ ఫోన్లు ఖచ్చితంగా నిషేధించబడ్డాయన్నారు. తయారీ కార్యకలాపాలు ఉదయం 7:30 నుండి సాయంత్రం 5:30 వరకు మాత్రమే కార్యకలాపాలు నిర్వహించుకోవాలన్నారు. రసాయన మిక్సి ంగ్ వంటి ప్రమాదకర ప్రక్రియలను మానవ తప్పిదాలను తగ్గించడానికి ఆటోమేటిగా చేయాలన్నారు. పేలుడు పదార్థాలను నిర్వహించడానికి స్పార్కింగ్ కాని సాధనాలను మాత్రమే ఉపయోగించాలన్నారు. ప్రతి కార్మికుడు వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించాలన్నారు. 18 సంవత్స రాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిని, మద్యం సేవించిన వారిని ఫ్యాక్టరీలోకి అనుమతించకూడదన్నారు. ఉద్యోగులకు భద్రతా విధానాలు, అత్యవసర ప్రతిస్పందనలపై సమగ్ర శిక్షణ ఇవ్వాలన్నారు. కార్మికులకు జీవిత బీమా మరియు వైద్య బీమా పాలసిని చేయాలన్నారు. ఫ్యాక్టరీలలో ఆటోమేటిక్ అగ్ని గుర్తింపు వ్యవస్థలు,తగిన అగ్నిమాపక యంత్రాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు.

# అనూహ్యంగా పెరిగిన పెరటాసి రద్దీ

## - కాలినడకన భారీగా గోవిందమాల భక్తులు కొండకు - సర్వదర్శనానికి 24 గంటలు



**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల దివ్యక్షేత్రం భక్తులతో జనసంద్రంగా మారింది. వారాంతం సెలవులు,రెండవ శనివారం, ఆదివారం రావడంతోబాటు పవిత్రమైన పెరటాసిమాసం నాల్గవశనివారంతో తిరుమలలో లక్షలాదిమంది భక్తులు ఉన్నారు. ఏకంగా వీరంతా ఆ దేవదేవుని దర్శనానికి సర్వదర్శనం క్యూలైన్లలో శిలాతోరణం వద్దనుండి నిరీక్షిస్తున్నారు. సాధారణంగా దసరా సెలవులు తరువాత భక్తుల రద్దీ మోస్తరుగా ఉంటుంది. అయితే పెరటాసి మాసం కూడా కావడంతో గత పదిరోజులుగా భక్తుల రద్దీ తిరుమలలో అలాగే కొనసాగుతోంది. ముఖ్యంగా శనివారం మరింతమంది భక్తులు తమిళ నాడు, కర్నాటక నుండి తరలి వచ్చారు.. కొండపై దర్శనానికి వెళ్ళలేని భక్తులు భక్తితో కాటేజీల వద్ద, ఆలయం ముందు పిండిదీపాలు పెట్టి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఆలయానికి ఎదురుగా అఖీ లాండం వద్ద కొబ్బరికాయకొట్టి ఏడు కొండలస్వామీ గోవిందా గోవింద నామస్మరణతో పునీతులవుతున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుమలకు కాలినడకన 25వేలమంది భక్తులు చేరుకున్నట్లు టిటిడి సమాచారం. దీంతోబాటు తిరుమలలో యాత్రికుల వసతి సముదాయం వెంకటాద్రి నిలయం అందుబాటులోకి రావడంతో నాలుగు వేలమంది సామాన్యభక్తులకు వసతి కల్పించేందుకు సులభమైంది. పెరటాసిమాసం నాల్గవశనివారం కావడంతో తిరుమలకొండపై భక్తుల రద్దీ భారీగా పెరిగింది. సామాన్యభక్తులు తిరుమలలో స్వామివారి దర్శనానికి 24గంటలుపాటు నిరీక్షించాల్సి న అవసరం కనిపిస్తోంది.భక్తులకు క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తున్నాడని గోవింద నామంతో ఉన్నారు. ఉదయం నుండి వైకుంఠం క్యూకాంప్లెక్స్-2లోకి ప్రవేశించే భక్తుల సంఖ్య అంతకంతకూ పెరిగింది. తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన మాసం కావడంతో అనూహ్యంగా రద్దీ పెరిగింది. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ శ్రీవారి సేవకులతో నిరంతరాయంగా అన్నప్రసాదాలు,తాగునీరు,కాఫీ, పాలు అందించేలా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ మురళీకృష్ణ,, విఎస్ఒలు ఎన్టీవిరామ్ కుమార్, సురేంద్ర, డిప్యూటీ ఇఒలు రాజేంద్ర, సెల్వం, పోమాన్నా రాయణ పర్య వేక్షిస్తున్నారు. సాయంత్రంవరకు 43వేలమంది భక్తులు మహాలఘులో గోవిందుని దర్శనం చేసుకున్నారు. ఈ రద్దీ వారంరోజులు కూడా ఇలాగే వుండవచ్చని టిటిడి అధికారులు భావిస్తున్నారు. దర్శనం సమయం వివరాలను, వసతిసౌకర్యంపై టిటిడి అధికారులు ఎప్పటికప్పుడు ప్రసార సాధనాల ద్వారా భక్తులకు తెలియజేస్తున్నారు.

# ప్రతి కుటుంబానికీ ఆదాయం.. మెరుగైన జీవనోపాధి లక్ష్యం

**ప్రతి ఇంటా చిన్న పరిశ్రమ స్థాపించేలా ప్రణాళిక - నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను విజయవాడ నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం చంద్రబాబు**



నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను అమరావతి నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతీ కుటుంబానికి మెరుగైన ఆదాయం, జీవనోపాధి కల్పించే లక్ష ్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ విధానంలో భాగంగా ప్రతీ ఇంటా చిరు వ్యాపారమో చిరు పరిశ్రమనో స్థాపించేలా పని చేస్తున్నామని సీఎం వెల్లడించారు. శనివారం నెల్లూరులోని మైపాడు గేట్ వద్ద ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను సీఎం అమరావతి నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.7 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా ఈ దుకాణాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 30 మాడ్యులర్ కంటైనర్లతో 120 దుకాణాలను ఏర్పాటు చేసి వీధి వ్యాపారులకు స్థిర వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించింది. వీటిని వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు నేరుగా లబ్దిదారులైన దుకాణదారులతో మాట్లాడారు. అనంతరం సీఎం మాట్లాడుతూ..."నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్‌లో దుకాణాలు పొందిన 120 మంది ఇప్పుడు ఎంట్రప్రెన్యూర్‌లు అయ్యారు. 18 ఏళ్లకు పైగా వీధి వ్యాపారాలు చేసి ఇప్పుడు అత్యాధునిక దుకాణాలు పొంది వ్యాపారాలు చేస్తున్న మీ అందరికీ అభినందనలు తెలియ చేస్తున్నాను. మహిళలు, దివ్యాంగులు, వెనకబడిన వర్గాలకు ఈ దుకాణాలను అత్యంత పారదర్శకంగా కేటాయించాం. గతంలో అపరిశుభ్రమైన పరిస్థితుల్లో వ్యాపారాలు చేసుకునే స్థితి నుంచి ఇప్పుడు అత్యాధునిక దుకాణాల ద్వారా వ్యాపారం చేసుకునే సౌలభ్యం మీకు కలిగింది. కొనుగోలుదారులకు అన్ని వస్తువులూ ఒకే చోట లభించేలా ఈ స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ ప్రాంతం ఏర్పాటు అయ్యింది. ఎవరైనా ఒక వస్తువు కొనుగోలు చేయాలంటే ఎక్కడికీ వెళ్లకుండా ఒకే చోట ఉండేలా ఏర్పాటు చేయటం అభినందనీయం. రూఫ్ టాప్ సీటింగ్, వైఫై లాంటి ఏర్పాట్లు చేయటం సంతోషంగా ఉంది. ఈ వినూత్న ప్రయత్నం చేసిన మంత్రి నారాయణ, పురపాలక శాఖ, మెప్మా అధికారులను అభినందిస్తున్నాను. ఈ తరహా వినూత్న ఆలోచనలు, ప్రయత్నాలు మరిన్ని జరగాలి. అని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం పేదలు, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా కార్యక్రమాలను అమలు చేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ద్వారా నెల్లూరుకు ముందుగానే దీపావళి వచ్చిందని.. ఈ వెలుగులు శాశ్వతం చేస్తామని సీఎం అన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇదే తరహాలో ఆధునిక దుకాణాలను ఏర్పాటు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. నెల్లూరు మైపాడు గేట్ వద్ద స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ఏర్పాటు చేసి తొలిసారి ఓ మంచి ప్రయోగం చేశామని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. 120 మంది చిన్నపారిశ్రామిక వేత్తలుగా మొదటి అడుగు వేశారని.. మీరు మరింతగా ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి అభిలాషించారు. రాష్ట్రంలో డ్వాక్రా, మెప్మా సంఘాలకు చెందిన 1 లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తామని అన్నారు. నెల్లూరు మైపాడు గేట్‌లో ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌లో దుకాణాలు దక్కించుకున్న మహిళలు అమితానందాన్ని వ్యక్తం చేశారు. మహిళా వ్యాపారులతో ముఖ్యమంత్రి అమరావతి నుంచి వర్చువల్‌గా మాట్లాడి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ స్మార్ట్ దుకాణాలు వారి జీవితాల్లో ఎలాంటి మార్పులు తెస్తాయన్న అంశాలను వారి నుంచే అడిగి తెలుసుకున్నారు.

దుకాణాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. వీధి వ్యాపారాలకు సైతం కిరాయి చెల్లించుకోలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తమకు ఈ దుకాణాలు ఇచ్చి ఆదుకుని తమ జీవితాల్లో వెలుగులు నింపిందని లబ్ధిదారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన సీఎం పేదలు, మధ్యతరగతి వారి జీవన ప్రమాణాలు పెంచేందుకే ప్రభుత్వం కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.

## ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో 'మన అమరావతి రంగుల చిత్ర కళా ప్రదర్శన'

**- పరిషత్ అధ్యక్షుడు డా.గజల్ శ్రీనివాస్ - చిత్ర కళా కృతులకు ఆహ్వానం**

**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో 2026 జనవరి 3, 4, 5 తేదీలలో గుంటూరులో శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణం, జరుగుతున్నాయి.ఈ సందర్భంగా "మన అమరావతి" అనే పేరుతో ఒక అద్భుతమైన చిత్ర కళా ప్రదర్శన నిర్వహిస్తున్నారు.ఈ ప్రదర్శనలో తెలుగు సంస్కృతి, తెలుగు భాషా వైభవం, ఆంధ్ర ప్రదేశ్ కీర్తి, పర్యావరణం మరియు ప్రకృతి సౌందర్యం వంటి అంశాలను ప్రతిబింబించే "చిత్రకళా కృతులను" ప్రదర్శించేందుకు వర్ధమాన, ప్రముఖ చిత్రకారులను ఆహ్వానిస్తున్నట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.కృతిమ మేధ (ఏఐ)తో రూపొందించిన చిత్రాలు అంగీకరింపబడవు. ఈ ప్రదర్శనలో పాల్గొనే ప్రతీ కళాకారునికి ప్రశంసా పత్రము, మరియు మహాసభల అభినందన పతకం అందజేయబడుతుంది. చిత్రకారులు తమ చిత్రాలను క్రింది చిరునామాకు 15 డిసెంబర్ 2025 కల్లా పంపాలని డా.గజల్ శ్రీనివాస్ కోరారు. చిత్ర ప్రవేశికలను ఎస్. విజయ్ కుమార్ సమన్వయకర్త - చిత్ర కళా ప్రదర్శన మన అమరావతి" 202, సత్యవతి హోమ్స్, కనకమేడల కన్వెన్షన్ ఎదురుగా, ముఖ్య రోడ్, ఎస్‌విఎన్ కాలనీ, గుంటూరు - 522006 చిరునామాకు పంపాలి.

## రైల్వే పదోన్నతుల కోటాలో స్టేషన్ మాష్టర్, గూడ్స్ ట్రైన్ మేనేజర్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 11, ప్రభాత వార్త:** దక్షి ణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న స్టేషన్ మాష్టర్, గూడ్స్ ట్రైన్ మేనేజర్ ఖాళీల భర్తీకి రైల్వే శాఖ చర్యలు చేపట్టింది. స్టేషన్ మాష్టర్ పోస్టుల భర్తీకి 25 శాతం జనరల్ సెలక్షన్ పదోన్నతుల కోటాలో భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 21 స్టేషన్ మాష్టర్ పోస్టులను దరఖాస్తు చేసుకునేందుకు అర్హులైన అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తులను తమ తమ దృవీకరణ పత్రాలతో ఈనెల 15 లోగా తాము పనిచేసే కార్యాలయాలలో అందజేయాల్సి ఉంటుంది.

గతంలో ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వంలో కూడా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ లను కఠినంగా అమలు చేయాలని లేకపోవడంతో జనాలు కోర్టులు చుట్టూ తిరుగుతూ అప్పుల పాలవుతుంటే కబ్జాదారుడు మాత్రం కోట్లు సందిస్తున్నారు. ల్యాండ్ గ్రాబింగ్ చేసే అవకాశం అధికంగా ప్రభుత్వ పెద్దల సహాకారంతో జరగుతుండటంతో దీని జోలికి రెండు ప్రభుత్వాలు వెళ్లడం లేదని ఆరోపణలుకూడా వినిపిస్తున్నాయి. సాధారణంగా ఏ కేసులో అయినా దొంగ అనే ముద్రపడితే ముద్రపడ్డ వారు తమ నిజాయితీని రుజువుచేసుకోవాల్సి ఉంటుంది. కాని భూకబ్జాలో మాత్రం యజమానే తన భూమి తనదేఅని రుజువు చేసుకోవాల్సి వస్తోంది. అన్ని వ్యాధులను తగ్గించే సంజీవిని మందు మాదిరిగా భూభారతి అన్ని రెవెన్యూ సమస్యలకు పరిష్కారంకాదని నిపుణులు అభిప్రాయం. డబ్బు, నగలు, విలువలైన పత్రాలను లాకర్లలో దాచుకోవచ్చుకాని భూమిని మాత్రం దాచుకోలేమంటున్నారు. ఉదాహారణకు ఒకవ్యక్తి 10ఎకరాలు ల్యాండ్ కోనుగోలు చేశారు. కొన్ని సమస్యల కారణంగా తాను ఇతర దేశానికి వెళ్ళాల్సి వచ్చింది. తీరా అక్కడ నుంచి వచ్చిన తర్వాత తన భూమినికొందరు కబ్జా చేయగా ఏమీ చేయాలో తోచక సదరు వ్యక్తి పోలీసులను ఆశ్రయించారు. ఇది సివిల్ వివాదం కనుక సివిల్ కోర్టుకు వెళ్ళండనిఉచిత సలహా ఇచ్చారంటున్నారు. ఇలాంటి సమయంలో కోర్టులకు వెళ్ళాల్సినఅవసరం లేకుండా భూ సమస్యలను ఒక్క భూ భారతిచట్టం ఏవిధంగా పరిష్కరిస్తుంది అనే దానిపైస్పష్టత లేదనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులకు కూడా హక్కులు కల్పిస్తామని చెప్పే ప్రభుత్వం దానిపై ఇప్పటివరకు స్పష్టత ఇవ్వ లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కౌలు రైతులను ఎలా గుర్తిస్తారు. రోజురోజు భూమి విలువ పెరుగుతున్న నేపథ్యంలో ఎటువంటి పత్రాలు లేకుండానే కబ్జాల పెరుగుతున్నాయి. ఇటువంటి సమయంలో భూయజమానికి భూమిని రైతులకు ఏ విధంగా కౌలుకు ఇస్తారు.

# భూభారతిలోనూ 'ధరణి' సమస్యలే!

**అమరవాది సంపత్‌కుమార్**

కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ధరణిని మార్చి కొత్తగా భూభారతి తీసుకువచ్చినా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి మార్గదర్శకాలే దిక్కు అయిందనే విమర్శలువస్తున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఉన్న అధికారులు, సలహాదారులను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించడంతో ఇటువంటి సమస్య ఉత్పన్నమవుతోందన్న ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. నాడు ధరణిలో పొందుపరిచిన అంశాలనే భూభారతిలో యధాతథంగా ఎత్తిపోసింది. 33 మాడ్యూల్స్‌ను 6కు తగ్గించామంటూ గొప్పగా ప్రకటించింది. ఇందులోనూ మాయ చేసింది. ప్రస్తుతం ఉన్న 33మాడ్యూల్స్‌లోని వివిధ అంశాలన్నింటిని కలిపేసి ఆరు మాడ్యూల్స్‌లో పొందుపరిచింది. అన్నీ కలిపేసి మాడ్యూల్స్ తగ్గించామంటూ ప్రకటించేసింది. ఇందులో ఒకటి రెండు మినహా కాంగ్రెస్‌సర్కారు కొత్తగా చేసిందేమీ లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భూభారతి అమలుకు సంబంధించి మాజీ రెవెన్యూ అధికారులు ధరణికి, భూభారతికి పెద్ద తేడాలేదని కేవలం పేరు మాత్రమే మారిందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం భూముల వ్యవహారాల కోసం ధరణి స్థానంలో భూ భారతి పేరుతో కొత్తపోర్టల్ అందుబాటులోకి వచ్చింది. అయితే ఈ పోర్టల్ మీద చాలా మందికి చాలా సందేహాలు వస్తున్నాయి. అవి ఎవరిని అడగాలో తెలియక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం టోల్ ఫ్రీనెంబర్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈటోల్ ఫ్రీ నెంబర్ ద్వారా భూమి సమస్యల పరిష్కారంతోపాటు, చాలా సందేహాలను సులభంగా నివృత్తి చేసుకోవచ్చు. అయితే ఇదే అంశంపై దేవాదాయశాఖకు చెందిన భూములు ప్రస్తుత భూ భారతిలోకి చేరాయాని ఒక అధికారిని ప్రశ్నిం చగా గత ధరణిలో ఉన్న భూములను కాపి పేస్టులా భూ భారతిలో కూడాఎక్కించినట్లు సదరు ఉన్నతాధికారి సమాధానం ఇచ్చారు. ధరణి పోర్టల్‌లో భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవడానికి 33 మాడ్యూళ్లు ఉండేవి. ఒక్కో సమస్యకు ఒక్కో మాడ్యూల్‌ను ఏర్పాటుచేశారు. అయితే అవగాహన లేకపోవటం వల్ల చాలా మంది రైతులు ఒకదానికి బదులు మరో మాడ్యూల్లో అప్లికేషన్ పెట్టుకునేవారు. అధికా రులు వాటిని రిజెక్ట్ చేసేవారు. దీంతో ప్రతిసారీ రూ.1,200 వెచ్చించి పదేపదే దరఖాస్తు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ మాడ్యూళ్ల సంఖ్యను 6కు తగ్గించారు. భూ భారతి పోర్టల్లో దరఖాస్తు చేస్తే ఇకపై భూయజమాని ఫోన్ నంబరుకు ఎస్ ఎంఎస్‌లు వస్తాయి. రైతుల అప్లికేషన్ స్టేటస్ చూసుకునేలా ట్రాకింగ్ వ్యవస్థ ఉంటుంది.




ధరణి పోర్టల్లో భూదస్త్రాలు కని పించేవి కావు. భూ భారతిలో ఎవరివైనా, ఎక్కడి నుంచైనా భూముల వివరాలు చూసేలా ఏర్పాట్లుఉంటాయి. 2020కి ముందు 32కాలమ్‌లతో పహాణీ ఉండేది. అందులో భూయజమాని పేరు, భూ ఖాతా, సర్వే నంబరు ఇలా 32 కాలమ్‌లు ఉండేవి. ధరణి పోర్టల్ ద్వారా రైతు పేరు మాత్ర మే ఉండేలా పహాణీని అమలు చేసింది. ఈక్రమంలో భూముల వివరాల లభ్యతలేక రైతులు ఇబ్బందులు పడేవారు. ప్రస్తుత అవసరాలకు తగినట్లుగా భూభారతిలో 11 కాలమ్‌లతో కొత్త పహాణీని ఏర్పాటు చేశారు. ఎమ్మార్వో స్థాయిలో భూ సమస్య పరిష్కారం కాకపోతే ఆపైన ఆర్డీవోకు, అక్కణ్నుంచి కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. కలెక్టర్ ఇచ్చే ఉత్తర్వులతో విభేదిస్తే 30 రోజుల్లో భూపరిపాలనా ట్రిబ్యునల్‌లో సవాల్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. లీగల్‌ఇష్యూస్ పరిష్కా రానికి ల్యాండ్ ట్రిబ్యునళ్లు సైతం ఏర్పాటు చేస్తారు. భూ పరిపాలన ట్రిబ్యునల్ కమిషన్‌ను ప్రభుత్వం నియమిస్తుంది. భూ సమ స్యల విషయాల్లో రైతులకు న్యాయ సలహాలు, సూచనలు ఇచ్చేందుకు సర్కార్ మండల స్థాయిలో వాలంటీర్లను ఏర్పాటు చేయనుంది. పేదలకు పైసాఖర్చు లేకుండా ఉచితంగా న్యాయసలహాలు అందిస్తారు. 2017 -18 లో నాటి ప్రభుత్వం చేపట్టిన భూదస్త్రాల ప్రక్షాళన సందర్భంగా చిన్నచిన్న సమస్యలతో పక్కనపెట్టిన 18లక్షల ఎకరాల భూములకు స్పష్టత తీసుకురానున్నారు. భూభారతి చట్టంలోని 4(1) సెక్షన్‌ను అనుసరించి రాష్ట్రంలోని గ్రామాల్లో ఉన్న అన్ని రకాల భూములహక్కుల రికార్డులను రూపొందిస్తారు. కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి పోర్టల్‌లో వివిధ రకాల భూ సంబంధిత సేవలను రెండు ప్రధానవిభాగాలుగా వర్గీకరించారు. ఇందులో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ (ఖాతా మార్పిడి), రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్) కరెక్షన్, నాలా (వ్యవసాయేతర భూమి మార్పిడి), అప్పీల్ (సమీక్ష), భూములకు సంబంధించిన సమగ్ర వివరాలు, భూ ముల మార్కెట్ విలువ, నిషేధిత భూముల జాబితా, ఈచలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వంటి ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకునేందుకు ప్రత్యేక మాడ్యూల్స్‌ను రూ పొందించారు. ఈ సేవలు భూవివరాలను మరింత సులభంగా పొందేందుకు ఉపకరిస్తాయి. అంతేకాకుండా భవిష్యత్తుల భూమిత్ర అనే ఒకప్రత్యేకమైన ఆప్షన్‌కూడా వెబ్‌సైట్‌లో అం దుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రస్తుతం భూ భారతి పోర్టల్ పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా కొనసాగుతోంది. ఇందుకోసం ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలం, కామారెడ్డి జిల్లాలోని లింగంపేట మండలం, ములుగుజిల్లాలోని వెంకటాపురం మండలం, నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలాలను ప్రభుత్వం ఎంపికచేసింది. ఈనాలుగు మండలాల్లో ప్రస్తుతం భూముల క్రయవిక్రయాలు పూర్తిగా భూభారతి పోర్టల్ ద్వారానే నిర్వహిస్తున్నారు. భూ భారతి చట్టం పేరుతో ప్రభుత్వం రైతులపై భారం మోపు తుందనే విమర్శలు వస్తున్నాయి. మ్యుటేషన్ కోసం ఎకరాకు రూ.2,500 వసూలు చేయనున్నది. కొత్త పాస్‌పుస్తకం కోసం రూ.300 చెల్లించాల్సిందే. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా తెచ్చిన రికార్డు మార్పులు, ఇతర అప్పీళ్ల కోసం రూ.1,000 ఫీజు సమర్పించుకోవాల్సిందే. జూన్ 2వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో అమలు చేస్తామని సర్కారు ప్రకటించింది. అయితే అప్పటి నుంచైనా పూర్తిస్థాయిలో అమలు చేస్తారా, లేదా? అనే సందేహాలు రెవెన్యూ వర్గాల్లో వ్యక్తమ వుతున్నాయి. తాజాగా పోర్టల్‌ను ప్రారంభించడంతోపాటు మార్గదర్శకాలు విడుదల చేసింది. భూభారతి అంతా సవ్యంగా ఉంటే పూర్తిస్థాయిలో అమలు చేయకుండా, ఎందుకు ఆసల్యం చేస్తున్నారని రైతులు ప్రశ్నిస్తున్నారు. తొలుత నాలుగుమండలాల్లో మాత్రమే అమలు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. జూన్2వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో అమలు చేస్తామని సర్కారు ప్రకటించింది. గత ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానాన్ని భూభారతిలోనూ అమలు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే మ్యుటేషన్ కూడా పూర్తవుతుంది. ధరణిలోనూ ఇదేవిధానం అమల్లో ఉండేది. ఫౌతీ (వారసత్వ) భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి మ్యుటేషన్‌కు 30 రోజుల విచారణ గడువు విధించారు. అయితే ధరణిలో గడువుకు బదులుగా రిజిస్ట్రేషన్ సమయంలోనే కుటుంబ సభ్యుల ఆమోద పత్రం తీసుకునేవారు. భూభారతి చట్టం వ్యవసాయ, వ్యవసాయేతర, ఆబాదీ భూములకు వర్తిస్తుంది. ధరణిలో కూడా ఇదే విధంగా ఉండేది. కానీ, హైకోర్టు ఆదే శాలతో వ్యవసాయేతర భూముల సేవల్ని నిలిపేశారు. ఇప్పుడు భూభారతిలోనూ వ్యవసాయ భూముల సేవలే అందుతున్నా యి. వ్యవసాయేతర భూములపై స్పష్టత లేదు. భూములకు భూధార్ పేరుతో నెంబర్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ, ఇది ఎప్పటి నుంచి అమలు చేస్తారనే విషయాన్ని వెల్లడించలేదు. భూభారతి ప్రకారం యాజమాన్య హక్కుల నిర్ధారణ కోసం సివిల్ కోర్టును ఆశ్రయించాలి. భూ సమస్యలపై అప్పిలేట్ అథారిటీని ఏర్పాటు చేశారు. ఎంఆర్వో, ఆర్డీవో, కలెక్టర్లకు పరిష్కార బాధ్యతలను అప్పగించారు. గతంలో ధరణిలో కలెక్టర్‌కు మాత్రమే ఈ అధికారం ఉండేది. ఇక పాత భూసమస్యల పరిష్కారానికి ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తామని సర్కారు ప్రకటించింది. కానీ, ఎప్పటి నుంచి వీటిని ప్రారంభిస్తారనేది వెల్లడించలేదు. ప్రతి రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి చేశారు. అయితే నెల రోజుల క్రితం సర్వేయర్లను నియమించి సర్వే మ్యాప్‌కు సంబంధించి శిక్షణ ఇవ్వడం కొసమెరుపు. ●

---

బీహార్

# ఆఖరి పోరాటం!

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికలకు ఇసి తాంబూలాలు ఇచ్చేసింది కానీ.. పార్టీలు మాత్రం ఇంకా తన్నుకుంటూనే ఉన్నాయి. కులాల కుంపట్లు రగులుతున్న బీహార్‌లో అభ్యర్థుల ఎంపిక పార్టీలకు కత్తిమీద సాము వంటిదే అయినా, ఈసారి ఏవిధంగానైనా అధికారంలోకి రావాలనే కాంక్షతో 'మహాఘటబంధన్' గెలుపు గుర్రాలను బరిలోకి దింపుతోంది. అధికార ఎన్డీయే కూటమి కూడా తిరిగి తామే అధికార పగ్గాలు చేపట్టగలమనే ధీమాతో పాత నాయకులకే ఎక్కువ శాతం టిక్కెట్లు ఇస్తూ కొత్తవ్యూహాలతో సాగుతోంది. ఇప్పుడు రాజకీయాల్లో నడుస్తున్న 'ట్రెండ్'కు తగ్గట్టుగా అసాధారణమైన హామీలు సైతం అలవోకగా ఇచ్చేస్తూ మహాఘటబంధన్ (ఎంజిబి) నాయకులు ముందుకు దూసుకువెళ్తుంటే, ప్రధాని మోడీ ప్రకటిస్తున్న వరాలు, డబులింజన్ సర్కార్‌నినాదాలతో ఎన్డీయే పరుగులు తీస్తోంది. ఎంజిబి శిబిరాలవైపు చూస్తే ఎక్కువ కనిపించేది తేజస్వియాదవే. ఆ కూటమిలోని ప్రధాన పక్షమైన ఆర్జేడీ అధినేత లాలూ యాదవ్ 'పుత్రరత్నం'గా తేజస్వి ఇప్పటికే ముందంజలో ఉండగా, ఎన్డీయే కూటమి నుంచి సాక్షాత్తు ప్రధానే ఎన్నికల ప్రచారానికి సారథ్యం వహిస్తూ పార్టీ నేతలకు స్ఫూర్తినిస్తున్నారు. ఈ రెండిటి మధ్యలో 'జన్ సురాజ్' పార్టీ కూడా ఈసారి చక్రం తిప్పగలదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధికారంలోకి రావాలనే కాంక్ష ఆ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్‌కు కూడా ఉన్నా, కనీసం 'కింగ్ మేకర్' అయినా కాకపోతానా! అనే ధీమాతో కనిపిస్తున్నారు. ఎన్నికల వ్యూహకర్తగా యాత్ర మొదలుపెట్టి, గత సంవత్సరం పార్టీని స్థాపించిన కిశోర్ ఈఎన్నికల ఫలితాలను ఎంతో కొంత ప్రభావితం చేయగలరనే అనుకుంటున్నారు. అయితే అధికార కూటమిలోని జెడియు అధినేత, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ భవిష్యత్తే ప్రస్తుతం ప్రశ్నార్థకమవుతోంది. ఎన్డీయే కూటమికి ముఖ్యమంత్రి అభ్యర్థి ఆయనే అని బిజెపి అంటున్నా, నితీశ్‌కే నమ్మకం కలిగినట్లు కనిపించడం లేదు. దానికి కారణం. ఇటీవల పలుమార్లు వృద్ధాప్య సమస్యలతో ఆయన నవ్వులపాలు కావడమే. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగుతున్న నేతగా ఉన్న పేరుకు ఇక ఫుల్‌స్టాప్ పడే సూచనలు కనిపిస్తున్నాయి. బీహార్‌కు తొమ్మిది సార్లు ముఖ్యమంత్రి అయిన నితీశ్ రికార్డు నిజానికి అసాధారణమే కానీ ఈ ఎన్నికల తర్వాత ఆయన మళ్లీ సిఎంకాగలరా! అనే అనుమానాలు అందరిలో కలుగుతున్నాయి. కొన్నిసార్లు ఆర్జేడీతో, మరికొన్ని సార్లు బిజెపితో చేతులుకలిపి నిలకడ లేని నేతగా ఆయన పేరుతెచ్చుకున్నారు. అయినా రాజకీయాల్లో ఆయన గట్టిగానే నిలబడ్డారు. 1998లో ఎన్డీయే కూటమి ఏర్పడిన తర్వాత


సిఎం నితీశ్ కుమార్

బీహార్‌లో నాలుగు సార్లు ఎన్నికలు జరిగాయి. ఆయన ఏ కూటమిలో ఉన్నా, ముఖ్యమంత్రి అభ్యర్థి ఆయనే అనే ప్రచారంతో కూటములు ముందుకు వెళ్లాయి. కానీ ఈసారి అటువంటి పరిస్థితి లేదనే అంటున్నారు. సభలు, సమావేశాలలో తొందరగా అలసటకుగురి కావడం, పరాకుగా మాట్లాడడం, అనుచరులపై చీకాకు పడడం ఆయన అనారోగ్య లక్షణాలుగా చెబుతున్నారు. మాట్లాడుతున్నప్పుడు గందరగోళానికి గురవుతూ బహిరంగ కార్యక్రమాల్లో అభాసుపాలవుతున్నారు. ఆయన ఈ విచిత్ర ధోరణిని తేజస్వి, ప్రశాంత్ కిశోర్‌లు తరచుగా ప్రస్తావిస్తూ తమకు అనుకూలంగా వాడుకొంటున్నారు. ముఖ్యమంత్రి సామర్థ్యాన్ని వారిద్దరూ పదేపదే ప్రశ్నిస్తున్నారు. తరచుగా కూటములు మారడంవల్ల నితీశ్ ప్రజల విశ్వసనీయతను కోల్పోయారని తేజస్వి ఘాటుగానే విమర్శిస్తున్నారు. 2020 ఎన్నికల తర్వాత నితీశ్ సిఎం కావడం వెనుక బిజెపి చూపిన ఔదార్యమే కనిపిస్తుంది. ఆ ఎన్నికల్లో ఎంజిబి కంటే ఓ పదిహేను సీట్లు మాత్రమే అదనంగా సాధించి ఎన్డీయే అధికారంలోకి వచ్చింది. 68 శాతం స్ట్రైక్ రేట్ తో 74 సీట్లలో గెలిచిన బిజెపి 37 శాతం స్ట్రైక్ రేట్ తో 43 సీట్లు మాత్రమే సాధించిన నితీశ్‌ను ముఖ్యమంత్రి పీఠంపైకూర్చోబెట్టింది. అంటే అప్పటికే జెడియు ప్రభావంబాగా తగ్గిందనే విషయం అర్థమవుతుంది. 2005లో జరిగిన ఎన్నికల్లో 88 సీట్లతో 20.46 శాతం ఓట్లు సాధించగా, తర్వాత సీట్లు, ఓట్లు కూడా గణనీయంగా పడిపోయాయి. నితీశ్ సిఎంఅయితే కావొచ్చు కానీ జెడియు పరిధిమాత్రం రాష్ట్రంలో కుదించుకుపోతూనే ఉంది. 2015 నాటికి జెడియు సీట్లు 71కి, ఓట్లశాతం 16.8కి పడిపోయింది. ఆ ఎన్నికల్లోనే జెడియు, ఆర్జేడీ, కాంగ్రెస్ కలిసి మహాఘట్ బంధన్‌గా ఏర్పడి బిజెపికి గట్టి పోటీనిచ్చాయి. 2020లో పరిస్థితి మరింత దిగజారినా 'కూటమి ధర్మం'లోభాగంగా బిజెపితిరిగి నితీశ్‌నే సిఎంను చేసింది. అంతవరకు కథబాగానే నడిచినా, గతరెండేళ్లుగా పరిస్థితిలో చాలామార్పు వచ్చినట్లుగా కనిపిస్తోంది. పలు వురు జెడియు నేతలు గత నాలుగైదు రోజుల్లో పార్టీని వదిలి వెళ్లిపోవడం ఓ పెద్ద కుదుపు అనేచెప్పాలి. సన్నిహితులే నితీశ్ కాలికింద గొయ్యి తవ్వుతున్నారనే అభిప్రాయం వినిపిస్తోంది. దీనిని బట్టి చూస్తే జెడియుకు గత ఎన్నికల కంటే సీట్లు ఇంకా తగ్గవచ్చు. అప్పుడు కూడా బిజెపి ఔదార్యం చూపగలదా! అన్నది సందేహమే. నితీశ్‌నుటార్గెట్‌చేస్తూ తేజస్వి చేసే 'వ్యతిరేక' ప్రచారం కూడా గణనీయమైన ప్రభావమే చూపవచ్చు. మరోవంక కాంగ్రెస్ అగ్రనేతరాహుల్ కూడా నితీశ్‌నే టార్గెట్ చేసి విమర్శిస్తున్నారు. ఇలా అనేకానేక కారణాల వల్ల నితీశ్ కుమార్‌కు ఇవే ఆఖరి ఎన్నికలు అవుతాయనీ మరోమారు ఆయన సిఎం కాలేకపోవచ్చనీ పరిశీలకులు భావిస్తున్నారు. 74 యేళ్లు దాటుతున్న నితీశ్ ఇటీవల తరచుగా అనారోగ్యానికి గురవుతూ రాజకీయాలపై తక్కువ ఆసక్తి చూపుతున్నారనే చెప్పాలి. ఏదిఏమైనా ఎన్నికల తర్వాతబీహార్ రాజకీయదృశ్యంలో చాలామార్పు లొచ్చే సూచనలే కనిపిస్తున్నాయి. ఇప్పటికే వెలువడుతున్న సర్వేల్లో ఎన్డీయే ముందంజలో కనిపించినా, ఆ కూటమిలో నితీశ్ గ్రాఫ్ బాగా పడిపోయినట్లు చెబుతున్నారు. ఎన్నికల ఫలితాలు ఏం చెబుతాయో చూడాలి. ●

---

అఫ్ఘానిస్తాన్

# 'ముత్తాకీ' పర్యటనపైనే నజర్!

**గన్ని మోహన్**

భారత్‌లో ఈవారం పర్యటించిన విదేశీ ప్రముఖుల్లో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఒకరు కాగా రెండో వ్యక్తి అఫ్ఘానిస్థాన్ తాలిబన్ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా భారత్ పర్యటనకు వచ్చిన ఆదేశ విదేశాంగమంత్రి అమీర్‌ఖాన్ ముత్తాకీ. ఆయన పర్యటనపైనే ఇప్పుడు అటు అఫ్ఘానిస్థాన్‌తోపాటు పొరుగుననే ఉన్న పాక్, అమెరికా వంటి దేశాలు కూడా ఆసక్తి చూపించాయి. ఎందుకంటే ముత్తాకీ ఐక్యరాజ్య సమితి నిషేధిత ఉగ్రవాదుల జాబితాలో ఉన్న వ్యక్తి కావడమే. అఫ్ఘాన్ తాలిబన్లను ఉగ్రవాదులుగా ముందునుంచీ పేర్కొంటున్న భద్రతా మండలి ఇతర నేతలతోపాటు ముత్తాకీని కూడా ఆ జాబితాలో చేర్చింది. అందువల్లనే ఇప్పుడు ఆయన భారత్‌లో పర్యటించేందుకు ప్రత్యేక అనుమతులు తీసుకున్నారు. నాలుగేళ్ల క్రితం అధికారం చేపట్టిన తర్వాత ఒక అఫ్ఘాన్ మంత్రి భారత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. భారత్ అందించిన మానవతాసాయం, కరోనా కాలంలో అందించిన ఉదారహస్తం తాలిబన్లు గుర్తుంచుకునే ఉన్నారు. మోడీతో కలుస్తారా లేదా అన్నది పక్కనపెడితే విదేశాంగ మంత్రితో ఆయన సమగ్ర చర్చలు జరిపారు. విదేశీ ఉగ్రవాదులను అఫ్ఘాన్ గడ్డపైకి అనుమతించవద్దని భారత్ కోరుతున్నట్లుగానే అఫ్ఘాన్ మంత్రి తమ గడ్డపై విదేశీ ఉగ్రవాదాన్ని ఎంతమాత్రం ఉపేక్షించమని, అటువంటి సంస్థలకు నూకలు చెల్లు అని ప్రకటించారు. పైగా ఆయన పర్యటనలో ఉన్న సమయంలోనే పాకిస్థాన్ సైనిక దళాలు అఫ్ఘాన్ రాజధాని కాబూల్‌పై దాడిచేసి తెహ్రీక్ తాలిబన్ పాకిస్థాన్ ఉగ్రవాదులను మట్టుబెట్టారు. అందులో సంస్థ చీఫ్ కూడా ఉన్నట్లు దాయాది ప్రకటించుకుంది. అయితే అఫ్ఘాన్‌లోని తాలిబన్ ప్రభుత్వాన్ని ఇంకా ప్రపంచదేశాలు గుర్తించలేదు. ఈ జాబితాలో భారత్ కూడా ఉంది. భారత్, రష్యా పర్యటనలకు ఉందే ముత్తాకి తమ అధినేత హైబతుల్లా అఖుంద్‌జాదాతో కాందహార్‌లో చర్చలు జరిపినట్లు తేలింది. అసలు పాకిస్థాన్ వైపు ముందు పర్యటన ఉన్నప్పటికీ ముందు భారత్‌తో సంబంధాలు పెంచుకునే లక్ష్యంతో రష్యా పర్యటనను సైతం పక్కనపెట్టి భారత్ పర్యటకు వచ్చారు. నిజానికి భారత్ రిపబ్లిక్ ఆఫ్ అఫ్ఘానిస్థాన్‌కు మద్దతుదారే. అయితే తాలిబన్ల పాలన వచ్చినప్పటినుంచి ఆచితూచి అడుగులువేస్తోంది. పొరుగుననే ఉన్న పాక్‌తో సమస్యలు, భద్రతా చిక్కులు, పాక్, తాలిబన్ల మధ్య ఉన్నశత్రుత్వం వంటి వాటివల్ల భారత్ కొంత వరకూ తాలిబన్లవైపు ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. అయితే మద్దతు ఇవ్వడంపై మన దేశ పరంగా స్పష్టతలేదు. భారత విదేశాంగ


అమీర్‌ఖాన్ ముత్తాకి

కార్యదర్శి విక్రమ్ మిస్రీ కూడా అఫ్ఘాన్‌లో పర్యటించారు. విదేశాంగ మంత్రికూడా ముత్తాకీతో చర్చలు జరిపారు. ఆదేశ ఆహారవైద్య మంత్రి గత నెలలో నిర్వహించినహెల్త్ ఎగ్జిబిషన్ సందర్శనకు కూడా వచ్చారు. అఫ్ఘాన్ భూకంప సమయంలో భారత్ ఉదారంగాసాయం అందించింది. ఇరాన్ చాబహార్‌పోర్టు ద్వారా మరింతగా సాయం అందించింది. ముత్తాకి పర్యటనలో కీలక అంశం తమ ప్రభుత్వాన్ని భారత్ గుర్తించే విధంగా చర్చలు జరుపుకోవడమేనన్నది తెలిసిందే. అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు క్షీణించడాన్ని భారత్ తనకు అనుకూలంగా మార్చుకుంటుందనే చెప్పాలి. తాలిబన్ల ప్రభుత్వాన్ని కేవలం రష్యా మాత్రమే గుర్తించిం ది. పాక్ సహా మరే ఇతర దేశం కూడా అఫ్ఘాన్ తాలిబన్ ప్రభుత్వాన్ని గుర్తించలేదు. చర్చల్లో ప్రధానంగా కాబూల్‌లో భారత రాయబార కార్యాలయం ప్రారంభిస్తామని కూడా ప్రకటించారు. దీనితో రెండు దేశాల మధ్య ప్రత్యక్ష సంబంధాలు, దౌత్యపరమైన సంబంధాలు పెరుగుతాయని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. భారత్ కనుక తాలిబన్ సర్కారును గుర్తిస్తే అదే దారిలో మరి కొన్ని దేశాలు ముందుకు రాగలవని అందుకే ముత్తాకి భారత్‌లోపర్యటనకు వచ్చినట్లు పరిశీలకులు చేస్తున్న విశ్లేషణల్లో కూడా నిజం లేకపోలేదు. దీనికితోడు అఫ్ఘాన్‌లోని బగ్రామ్ ఎయిర్‌బేస్ తిరిగి ఇచ్చేయాలని లేదంటే స్వాధీనం చేసుకుంటామన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలను కూడా తాలిబన్ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. అందుకే మాస్కోఫార్మా ట్ చర్చలకు కూడా అఫ్ఘాన్ విదేశాంగ మంత్రి వెళ్లారు. ఈ కూటమి సదస్సు బగ్రామ్ ఎయిర్ బేస్ స్వాధీనాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. అఫ్ఘాన్ పొరుగు దేశాల్లో సైనికదళాల మొహరింపు ఆమోదనీయం కాదని రష్యా ఫార్మాట్ సదస్సు లో తీర్మానం చేసారు. దీనికితోడు అఫ్ఘాన్‌పై అమెరికాకు ముందు నుంచీ చిన్నచూపే ఉంది. ఇప్పుడున్న సుంకాల బెడద మరోటి వచ్చిపడింది. ముందు తమ విదేశాంగ విధానం ద్వారా ప్రపంచ దేశాలకు చేరువ కావడం ద్వారా అమెరికా, పాక్ వంటి దేశాల హెచ్చరికలను సునాయాసంగా ఎదుర్కొనవచ్చని అఫ్ఘాన్ ప్రభుత్వం భావిస్తోంది. అందుకే ముత్తాకి మొట్టమొదటిసారి భారత్ పర్యటనకు వచ్చారు. చర్చల సారాంశం తెలియకపోయినా అఫ్ఘాన్‌తాలిబన్ ప్రభుత్వానికి భారత్ మద్దతు అనేదికీలక అజెండా అని స్పష్టం అవుతోంది. అయితే భారత్ వైఖరి ఇక్కడ కీలకం అవుతోంది. అఫ్ఘాన్‌కు మద్దతివ్వడం ద్వారా మిత్ర దేశాలతో పాటు ప్రపంచ వాణిజ్య, దౌత్యబంధం ఎక్కడా దెబ్బతినకుండా చూసుకోవాలన్నది భారత్ లక్ష్యం ఆదిశగా చూస్తే మరికొంత కాలం వేచిచూసేధోరణి భారత్ అవలంబించక తప్పదు. భారత్ గడ్డపైనుంచే తమదేశంలో విదేశీ ఉగ్రవాదుల స్థావరాలు ఎంతమాత్రం అంగీకరించబోమని, అటువంటి సంస్థలు, నిషేధిత వ్యక్తులకు ఇక నూకలు చెల్లినట్లేనని చెప్పడం ద్వారా ముత్తాకి భారత్‌కు మరింత దగ్గరయ్యే ప్రయత్నం చేసారని భావించాల్సివస్తోంది. ఏది ఎలా ఉన్నా ఇపుడు అఫ్ఘాన్‌తో భారత్ వైఖరి అనేది ఇపుడు ఆదేశంతోపాటు భారత్‌తో ధృఢమైన బంధాలున్న దేశాలకు కూడా కీలకంకాగలదని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. ●

---

# నిర్వీర్యం అవుతున్న సమాచార హక్కు చట్టం

**బండారు రామ్మోహనరావు**

రెండువేల ఇరవైనాలుగు సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీలతో సహా మిగతా పార్టీలన్నీ కూటమి కట్టి కలిపిన యుపిఏ కూటమి కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత 2005లోనే వరసగా కొన్ని అభ్యుదయకరమైన చట్టాలు రూపొందాయి. అందులో మొదట సమాచార హక్కు చట్టంతో పాటు గృహహింస వ్యతిరేకచట్టం, మహాత్మా గాంధీ ఉపాధిహామీ గ్యారెంటీ చట్టం వచ్చాయి. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 2025 అక్టోబర్ 12నాటికి సరిగ్గా 20 సంవత్సరాలు పూర్తవుతుంది. ఆ చట్టం ఉద్దేశం, పరిధి పరిమితులు ఎంతో ఉన్నతంగా ఉన్నా అమలులో 20ఏళ్ల ప్రస్థానంలో ఏం జరిగింది ఏం జరగాలి అనే విషయాలను మనం చర్చించుకుందాం. సమాచార హక్కు చట్టం దేశంలో మిగతా చట్టాల కమిటీ చాలా ప్రత్యేకమైన చట్టంగా చెప్పుకోవచ్చు. ఈ చట్టం మిగతా చట్టాల కంటే విస్తృతమైనది విలువైనది. స్వాతంత్ర్యాంతరం ఇప్పటివరకు పార్లమెంట్ ద్వారా ఏ చట్టం చేసినా నిబంధనలు, విధివిధానాలు రూపొందించినప్పటి నుండే అది అమలవుతుందనే ఒక క్లాజు తప్పనిసరి ఉండేది. ఏదైనా బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి మెజార్టీ సభ్యులు ఆమోదిస్తే అది చట్టంగా మారడానికి దేశంలో రాష్ట్రపతి, రాష్ట్రాలలో గవర్నర్లు సంతకం చేయాలి. ఆ చట్టానికి సంబంధించి విధివిధానాలు తయారైనతర్వాత ఆచట్టం వాస్తవంగా అమలులోకి వచ్చేది. ఇలా చాలాచట్టాలు రాష్ట్రపతి గవర్నర్ల సంతకమైన తర్వాత కూడా విధివిధానాలు రూపొందించకుండా శిశుమరణాల లాగానే పురుట్లోనే సంధి కొట్టి మరణించేవి. ఒక మాటలో చెప్పాలంటే ఆ చట్టాలు అమలు కాకపోయేవి. అలా 2002లో సమాచార స్వేచ్ఛ హక్కు చట్టం కూడా వచ్చింది. దాని విధివిధానాలు ఖరారు కాకపోవడం వల్ల అది అక్కరకు రాని చుట్టంగా మారిపోయింది. ఆ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని 2005 జూన్ 15న భారత పార్లమెంటులో సమాచార హక్కు చట్టం బిల్లు పాసై చట్టంగా మారింది. ఆ చట్టంలోనే రాష్ట్రపతి సంతకం అయిన రోజు నుండి 120 రోజుల తర్వాత వెంటనే చట్టం అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ ఒక్క చట్టంలో మాత్రమే ఇలాంటి ఏర్పాటుచేశారు. ఆ చట్టంలో ఉన్న విధంగానే సరిగ్గా జూన్ 15 2005రోజు నుండి అక్టోబర్ 12, 2005 వరకు 120రోజులు నిండి ఆరోజు నుండి దేశవ్యాప్తంగా ఈ చట్టం అమల్లోకి వచ్చింది. సమాచార హక్కు చట్టానికిఉన్న ప్రాధాన్యత అది. ఆ తర్వాత ఏం జరిగిందంటే ఈ చట్టం ప్రకారం దేశంలో జాతీయ సమాచార హక్కుచట్టం కమిషన్ ఏర్పడింది. అదేవిధంగా రాష్ట్రాలలో ప్రతిరాష్ట్రానికి ఒక సమాచార హక్కుచట్టం కమిషన్ ఏర్పాటు చేశారు. ఈ సమాచార హక్కు చట్టంలో మొత్తం ఆరు అధ్యాయాలు 31 సెక్షన్లు ఉన్నాయి. ఏ చట్టమైన ప్రజలకు అవగాహన లేకపోతే ఆ చట్టం నిరుపయోగంగా మారిపోతుంది. కనుక సమాచార హక్కు వివిధవర్గాలకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వం అప్పట్లో మంచి ప్రయత్నంచేసింది. చట్టం పట్ల ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాకు, ప్రభుత్వ అధికారులకు, పౌర సమాజానికి వేరువేరుగా అవగాహన కల్పించడానికి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఒక మంచి ప్రయత్నం జరిగింది. హైదరాబాదులోని సెంటర్‌ఫర్ గుడ్ గవర్నెన్స్ వారితోకలసి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పౌర సమాజానికి శిక్షణ ఇవ్వడానికి లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఒక ఒప్పందం కుదురుచుకుంది. ఆ ప్రకారం పౌర సమాజానికి లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 200కు పైగా నియోజకవర్గాలలో ఒక సంవత్సరానికి పైగా సమాచార హక్కు చట్టం గురించి అవగాహన శిబిరాలను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత ప్రెస్ మీడియా మిత్రులకు అవగాహన కల్పించడానికి ప్రెస్ అకాడమితో పాటు ఆంధ్రప్రదేశ్‌వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ కూడా ఒక ఒప్పందం కుదుర్చుకుని వారు మీడియా మిత్రులకు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. ప్రభుత్వ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులకు, అసిస్టెంట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చింది. మాజీ ఐఎస్ మాజీ ఆర్డీవోలు వాళ్లందరి ద్వారా




ప్రభుత్వ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వ అధికారులకు ఇచ్చిన శిక్షణ తూతూమంత్రంగా ముగిసింది. కొంతమంది బాధ్యత కలిగిన కమిట్మెంట్ ఉన్న అధికారులు ఈ శిక్షణ బాగా ఇచ్చినా కూడా ఆ శిక్షణను స్వీకరించే అధికారులలో కొందరిలో నిర్లిప్తత ఎక్కువమందిలో ఈ సమాచార హక్కు చట్టం పట్ల వ్యతిరేకత ఉండడం వల్ల సమాచార హక్కు ప్రజలకు అందకూడదు. అందితే తమకే నష్టం అని భావించిన అధికారులు ఈశిక్షణను సీరియస్‌గా తీసుకోలేదు. తీసుకున్నా చట్టంలోని లొసుగులను ఉపయోగించుకొని ప్రజలకు సమాచారం ఇవ్వకుండా ఎలా తప్పించుకోవచ్చో ఆ చట్టంలోని క్లాజులను బాగా ఆకలింపు చేసుకున్నారు. అందుకే ఇప్పుడు మీరు ఏదైనా సమాచారం కోరితే ముక్తసరిగా ఇది సమాచార హక్కు పరిధిలోకి రాదని మా వద్ద మీరడిగిన సమాచారం లేదని సమాధానం ఇచ్చి ఊరుకుంటున్నారు. అందుకే అధికారుల సహకారం లేనిదే ఈ సమాచారహక్కు చట్టం అమలు సాధ్యం కాదని తేలిపోయింది. ఇక సమాచార హక్కు చట్టం కమిషన్ల నియామకంలో కూడా మొదట కొంచెం చిత్తశుద్ధితో పనిచేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమాచార హక్కుచట్టం వల్లతమ అవినీతిపరులు బయటపడుతున్నాయని తమ చాపకిందికి నీళ్లు వస్తున్నాయని తెలుసుకొని ఉద్దేశపూర్వకంగానే మెల్లమెల్లగా సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించే విషయంలోనిర్లక్ష్యం చేయడం మొదలుపెట్టాయి. చాలా రాష్ట్రాలలో సమాచార హక్కు కమిషన్లు ఉనికిలో లేకుండా పోయాయి. ఆఫీసుస్టాఫ్ ఉంటారు కానీ సమాచారహక్కు కమిషనర్లు ప్రధాన ఎన్నికప్రధాన కమిషనర్‌ల నియామకం లేకపోవడంవల్ల ఏళ్లతరబడి సమాచార హక్కు కమీషన్లు పనిచేయడం లేదు. ఒకవేళ సమాచార హక్కు కమిషనర్లను నియమించినాకూడా వారి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు నాయకులకు అడుగులకు మడుగులొత్తే అధికారులను మాత్రమే కమిషనర్లుగా నియమిస్తున్నారు. పౌర సమాజంలో సమాచార హక్కుచట్టం గురించి పోరాడిన అనేకమంది ఉద్యమకారులను కాదని తమ తాబేదారులుగా ఉన్న తమపార్టీ సానుభూతిపరులను అనధికారులను కూడా సమాచార హక్కు కమిషనర్లుగా నియమించుకుంటున్నారు. దాని ద్వారా సమాచార కమిషన్ కమిషన్లు చాలా పెద్ద తప్పులు చేసిన అధికారులను కూడా కేవలం మందలించి ఊరుకుంటున్నారే తప్పఎవరికైతే న్యాయం చేయాలో వారికి సరైన న్యాయం చేయడంలేదు. కిందిస్థాయి అధికారులు సమాచారం ఇవ్వని సందర్భంగా పై సమాచార హక్కు కమిషనర్లను ఆశ్రయిస్తే ఫిర్యాదుదారులను అప్పీలుదారులనేమో విచారణ సందర్భంగా దోషిగా నిలబెట్టిన విధంగా నిలుచుండబెట్టే మాట్లాడిస్తున్నారు. అదే సమాచార ఇవ్వకుండా అలసత్వం చేసి తప్పిదాలకు పాల్పడ్డ అధికారులను కూర్చుండబెట్టి విచారణ జరుపుతున్నారు. సమాచార హక్కు కోసం తపించే ఫిర్యాదుదారులకు కమిషన్లు ఇచ్చే మర్యాద ఈ విధంగా ఉంది. అలాగే సమాచార హక్కు కమిషన్లకు విచారణ నిమిత్తం వచ్చిన అధికారులు తాము ఆ కమిషన్ల ముందు హాజరైనందుకు టీఏ, డీఏలు కూడా క్లైమ్ చేసుకుం టున్నారు. కానీ ఫిర్యాదుదారు తన సొంత ఖర్చుతో ఈ కమిషన్ల ముందు హాజరు కావలసి వస్తుంది. సమాచారం ఇవ్వని అధికారులు నేరస్తులుగా ఉండికూడా వారు అధికార దర్పంతో విచారణ ఎదుర్కొంటే సమాచారం పొందని దర ఖాస్తుదారులు బేలగా కమిషన్ ముందు నిలబడే పరిస్థితి తయారయింది. ఇప్పటికి కూడా పౌర సమాజం ఈ సమాచార హక్కును ఉపయోగించుకోవడానికి ఎంతో ఉత్సాహం చూపుతుంది. కానీ అధికారుల సహాయ నిరాకరణ పెద్ద అవరోధంగా మారింది. అలాగే సమాచార హక్కు అమలు చేసే అధికారులు కమిషన్లు ప్రవర్తిస్తున్న తీరువల్ల సమా చారహక్కు చట్టం రెండు దశాబ్దాల తర్వాత తుప్పు పట్టిన చట్టంగా మిగిలిపోయింది. తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు సమాచార హక్కు నిర్వీర్యం కావడానికి మొదట ప్రభుత్వం తర్వాత ప్రభుత్వంలో పని చేసే అధికారులు కమీషనర్ల పనితీరు చివరికి ప్రజలలో సమాచార హక్కు పేరు మీద బ్లాక్ మెయిల్ చేసే కార్యకర్తలు వెరసి సమా చార హక్కు చట్టం ప్రజలకు అందని ద్రాక్షగా మిగిలిపోతుం ది. ఇది మారాలంటే ప్రభుత్వం చిత్తశుద్ధితో స్వచ్ఛందంగా వెల్లడించే క్లాజు 4.1బి ప్రకారం 17 అంశాలతో కూడుకున్న సమాచారాన్ని ఆయా ఆఫీసులలో మొదట వెల్లడించాలి. అప్పుడు సమాచారం అడిగే అవసరం చాలావరకు ప్రజలకు తప్పుతుంది. ●

# విజయవాడ వార్త



## వాగ్గేయకార సంగీత,నృత్య ఉత్సవాలు

గుంటూరు కల్చరల్,అక్టోబర్ 11,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్ గుంటూరు తిరుమల గా ప్రసిద్ధి గాంచిన శ్రీపద్మావతి,గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో గాయత్రీ మహిళా సంగీత సమ్మండలి అధ్యక్షులు,డాక్టర్ వి . వి జ య ం, ప్ర ధా న కా ర్య ద ర్శి ఎం.వై.శేషురాణిల ఆధ్వర్యంలో వాగ్గేయకార సంగీత మరియు నృత్య ఉత్సవాలు అక్టోబర్ 11,12వ తేదీల్లో ఉదయం,సాయంత్రం నిర్వహిస్తున్న క్రమంలో శనివారం ఉదయం కార్యక్రమాలను డాక్టర్ వి.రాధిక జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంబించారు. అనంతరం స్థానిక కళాకారులచే వాగ్గేయకార కీర్తనల గానం జరిగింది.తొలుతగా డాక్టర్ కె.మృణాళిని,ఎం.మాధవి కృష్ణ కళ్యాణరాగ వర్ణం,క్షేత్రయ్య పదం,జావళి అనంతరం, ఎం.వై.శేషురాణి సావేరి వర్ణం,సీతారామా రావు రాగమాలిక శ్రావ్యంగా గానం చేశారు.అనేక మంది కళాకారులు పలు వాగ్గేయకార కీర్తనలను ఆలాపించి సంగీతాబి మానులను అలరించారు.సాయంత్రం నృత్య కార్యక్రమాలను ముఖ్యఅతిధి అడిషనల్ సొలిసిటర్ జనరల్,గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫర్ హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చల్లా ధనుంజయ,రేడియాలజిస్టు,డాక్టర్ జి.జాహ్నవి,ఆలయ పాలకమండలి జ్యోతి వెలిగించి వాగ్గేయకార వైభవం నృత్య కార్యక్రమాన్ని ప్రారంభించారు.నాట్యమయూరి డాక్టర్ బిందు అభినయ్ వారి శిష్యబృందం చక్కటి హావా భావ నైపుణ్యంతో నృత్యాభినయం చేసి అభిమానులను అలరించారు.సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ రాజరాజేశ్వరీ,లలితా దేవి,మీనాక్షి,కార్యదర్శి ఏ.వి.మంగాదేవి,విజయలక్ష్మీ తదితరులు కళాకారులను అతిధులను ఘనంగా సత్కరించారు.







## సాంఘీక సంక్షేమ శాఖ వసతిగృహాల్లో పరిశుభ్రమైన పరిస్థితులు మౌలిక వనరులు,వసతులు కల్పించాలి

గుంటూరు విద్య,అక్టోబర్ 11,ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో గురుకులాల్లో పూర్తిస్థాయి వసతులు సమకూర్చాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని,పరిశుభ్రమైన తాగునీరు ఆహారం అందించడంలో అధికారులు ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాలని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ ప్రభుత్వాన్ని కోరారు.పెదనందిపాడు బిసి హాస్టల్లో కలుషిత నీరు తాగి అస్వస్థతకు గురైన సంఘటనను దృష్టిలో పెట్టుకొని ఏసుబాబు మాదిగ సాంఘీక సంక్షేమశాఖ అధికారులకు పత్రికా పరంగా విజ్ఞప్తి చేశారు.బిసి హాస్టల్ సంఘటనలో జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించడం తక్షణ వైద్య సదుపాయాలు విద్యార్థులకు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథార్టి ఆఫీసర్ ఇటీవల ర్యాండంగా రాష్ట్రంలోని కొన్ని వసతి గృహాలను పరిశీలించినప్పుడు విస్తుపోయే నిజాలు బయటకు వచ్చాయని ముఖ్యంగా బాలికల వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య అత్యధికంగా ఉన్నప్పటికీ అరకొర మరుగుదొడ్లు ఉండడం వారి విచారణంలో తేటతెల్లమైన విషయాన్ని ఈ సందర్భంగా ఏసుబాబు మాదిగ ప్రస్తావించారు.విద్యార్థులకు ప్రతినెలా అందాల్సిన కాస్మోటిక్‌లు సరైన సమయానికి అందడం లేదని ఆరోపణలు ఉన్నాయన్నారు.వసతి గృహాల్లో సౌకర్యాల లేమిపై ఒకసబ్ కమిటీని వేసి విచారణ జరిపి,ఉన్న లోపాలను సరిదిద్ది విద్యార్థులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించి వారి విద్యాభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం బాటలు వేయాలని ఏసుబాబు మాదిగ కోరారు.



## స్త్రీసాధికారతే నిజమైన సమాజాభివృద్ధి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు క్రైమ్,అక్టోబర్ 11,ప్రభాతవార్త : స్త్రీసాధికారతే నిజమైన సమాజాభివృద్ధి అని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు.శనివారం బ్రాడీపేట 2/14లోని శారదా నికేతన్ స్కూల్లో నూతన తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్యఅతిధిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు బాలికా దినోత్సవం సందర్భంగా 6కొత్త గదుల శంకుస్థాపన జరగడం చాలా ప్రాముఖ్యత కలిగిన విషయం ఇది యాదృచ్ఛికం కాదు, ఇది ఒక సంకేతం,నేను అనేక పాఠశాలల్లో జరిగిన కా ర్య క్ర మా ల్లో పాలొన్నాను కానీ శారదా నికేతన్ మాత్రం నా హృదయంలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించింది.ఈ విద్యాసంస్థలోనికి అడుగు పెట్టినప్పుడల్లా ఒక దేవాలయంలోకి అడుగుపెట్టినట్లు పవిత్రత అనిపిస్తుంది.దీనికి కారణం ఉన్నవ లక్ష్మీనారాయణ,ఉన్నవ లక్ష్మీబాయమ్మ అనే దంపతులు గుంటూరు కేంద్రంగా జాతీయోద్యమం,స్త్రీ జనోద్ధరణ సంస్కరణోద్యమాలకు తమ జీవితాలను అంకితం చేశారు.స్త్రీల కోసం ఒక విద్యాలయం నడపాలని భావించి 1922నవంబర్ 22న శారదా నికేతనం స్థాపించి స్త్రీల్లో జాతీయ భవాన్ని రేకెత్తించే పద్ధతులను అనుసరించి విద్యనేర్పడానికి ఏర్పాటైన శారదా నికేతనం లో సాధారణ విద్యతోపాలు,వృత్తివిద్యలు ప్రవేశపెట్టారు.500మందికి పైగా విద్యార్థినులు ఉన్న ఈ విద్యాసంస్థలో కొన్నిమౌలిక సదుపాయాలు అవసరమని తెలియజేశారు.వాటిపై దృష్టిసారించాను.రాబోయే రోజుల్లో అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చేందుకు కృషి చేస్తాను అని ఎమ్మెల్యే మాధవి హామీ ఇచ్చారు.



## 'విద్యార్థుల అస్వస్థతపై కారకులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి'

గుంటూరు క్రైమ్,అక్టోబర్ 11,ప్రభాతవార్త : గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం అన్నపర్రు బిసి బాయ్స్ హాస్టల్లో 47మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారనే సంఘటన ఎంతో బాదించిందని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహారావు ఆవేదన చెందారు.అస్వస్థతకు గురైన విద్యార్థులకు డాక్టర్ మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.హాస్టల్లో మొత్తం 106మంది విద్యార్థులుండగా 47మంది అస్వస్థతకు గురయ్యారని ఫుడ్ పాయిజన్ వల్లే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు వైద్యులు ప్రాథమికంగా నిర్ధారించారని ఆయన రాష్ట్ర కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం త్వరగా మెరుగు పడాలని కోరుకుంటున్నాని తెలియజేశారు.హాస్టల్ వార్డెన్‌ను మరియు హాస్టల్‌కి సరఫరా చేస్తున్న సరుకులు నాణ్యత కూడా పరిశీలించి గుత్తేదారునిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరానన్నారు.



## ఎమ్మెల్యే నసీర్‌ను కలిసిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు



గుంటూరు విద్య,అక్టోబర్ 11,ప్రభా తవార్త : తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్‌ను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజుని తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర,జిల్లా,నగర నాయకులు,జిల్లా మరియు నగర నూతన కమిటీలను ఏర్పాటుచేసిన నేపధ్యంలో వారిని ఎమ్మెల్యే అభినందించారు.జిల్లా అధ్యక్షులు పి.సాయి విశ్వనాథ్‌ని ప్రత్యేకంగా దుశ్శాలువాతో రాష్ట్ర విద్యశాఖ మంత్రి లోకేష్ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ మనతెలుగు దేశం పార్టీకి అనుబంధ సంఘయని ఇటీవల జరిగిన ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ తెలియజేశారన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.హైమారావు,అనంతపురం జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు శివశంకర్,అధ్యక్షులు పి.సాయి విశ్వనాథ్,అసోసియేట్ అధ్యక్షులు పి.లలితబాబు,నగర అధ్యక్షులు కె.వి.రాఘవులు,నగర ఆర్థిక కార్యదర్శి షేక్ రషీద్,నగర ఉపాధ్యక్షుడు టి.రవి తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటి నిల్వలను తీసే గల్పర్లు,సక్కర్ మెషిన్లు సిద్దంగా ఉంచుకోవాలి : కమీషనర్ ధ్యానచంద్ర



విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 11,ప్రభాతవార్త: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీటి నిల్వలను తీసే గల్పర్లు,సక్కర్ మెషిన్లు,వాహనాలను సిద్దంగా ఉంచుకోవాలని వెహికల్ డిపో ఇంజనీరింగ్ సిబ్బంది,పారిశుధ్య సిబ్బందితో సమన్వయంతో ఎటువంటి అవసరాలున్న వెంటనే తీర్చుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన శాఖాధిపతులతో టెలికాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డీసిల్టింగ్ పనులను పూర్థి స్థాయిలో నిర్వహించాలన్నారు. పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు,ఫైవ్ రూట్,బెంజిసర్కిల్ నుండి రామవరప్పాడు వెళ్ళే సర్వీసు రోడ్డు ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో డీ సిల్టింగ్ పననులను నిర్వహించి రోడ్డు మీద వర్షపు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, అధికారులు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వర్షం పడిన వెంటనే మాన్సూన్ రెస్పాన్స్ టీం వారు తీసుకోవాల్సిన చర్యలు,తొలగించాల్సిన వర్షపు నీటి నిల్వలను పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు పడితేనే కాకుండా నగరంలో నిరంతరాయంగా డీ సిల్టింగ్ పనులను ఎప్పటికప్పుడు నిర్వహించాలని ముఖ్యమైన ప్రదేశాల్లో అవసరమైన వాహనాలన్నింటిని వినియోగించి డీసిల్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## నూతనంగా నిర్మించిన డాగ్ కెనాల్స్‌ను ప్రారంభించిన సిపి

విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 11,ప్రభాతవార్త: నూతనంగా డాగ్స్ కోసం నిర్మించిన డాగ్ కెనాల్‌లను సిపి రాజశేఖరబాబు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రముఖులు,విఐపిలు,ముఖ్య వ్యక్తులు విచ్చేసే సమయంలో వారి భద్రత విషయంలో వివిధ బందోబస్థుల్లో,నార్కోటిక్ నేర పరిశోధనల్లో,ప్రముఖ వ్యక్తుల పర్యటనల్లో



ఎటువంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరిగేందుకు ముందస్థు చర్యలో భాగంగా ఎక్స్‌ప్లోజివ్స్‌లను గుర్తించేందుకు తనిఖీలను నిర్వహించేందుకు శిక్షణనిచ్చిన డాగ్‌లను ఉపయోగించడం జరుగుతోంది. వాటి కోసం ఆగస్టు నెలలో సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్ సమీపం లోని డాగ్స్ కెనాల్ వద్ద డాగ్ కెనాల్స్‌లను నిర్మించడానికి భూమి పూజను గతంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో శనివారం నూతనంగా నిర్మించిన డాగ్ కెనాల్‌లను సిపి ప్రారంభించిన అనంతరం శిక్షణ తీసుకున్న డాగ్‌ను ఆయనకు స్వాగతం పలికి గౌరవ వందనం సమర్పించాయి. అనంతరం శిక్షణ తీసుకున్న డాగ్స్ వాటి మెళుకువలను పోలీసు అధికారుల ముందు ప్రదర్శించాయి. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి కెజివి సరిత,డిసిపి కె.తిరుమలేశ్వరరెడ్డి,డిసిపి ఎబిటిఎస్ ఉదయరాణి, సిఎస్‌డబ్ల్యూ ఎస్‌విడి ప్రసాద్,చేఆర్ ఏడిసిపి కె.కోటేశ్వరరావు,ఎసిపిలు,ఆర్ఐలు,ఆర్ఎస్ఐలు,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## టిటిడి దేవస్థానంలో అన్నప్రసాద వితరణ


### పూజాదికాలను నిర్వహించిన టెంపుల్ ఇనస్పెక్టర్ లలితారమాదేవి

విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 11,ప్రభాతవార్త: శనివారం సందర్భంగా పున్నమితోట లోని టిటిడి దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వరస్వామి వారి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆలయ ఇనస్పెక్టర్ లలితారమాదేవి నిర్వహించారు. తొలుత ఆమె శ్రీ వేంకటేశ్వర స్వామి వార్కి పూజాదికాలను నిర్వహించారు. ఈ అన్నప్రసాద వితరణను సోమిశెట్టి చిన్న న ం బ్బా రా వు, వె ం క ట ల క్ష్మి వి జ య ం, కొ త్త వ ా న ం హరిగోపాల్,భారతిల అథ్వర్యంలో సుమారు 250 మంది భక్తులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఇనస్పెక్టర్ లలితా రమాదేవి మాట్లాడుతూ వారంలో మూడు రోజుల పాటు దాతల ప్రోత్సాహంతో ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొనా న్నరు. కార్యక్రమంలో పలువురు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఎపి ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సర్వ సభ్య సమావేశం

విజయవాడ, అక్టోబర్ 11, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ శనివారం గాంధీనగర్ లోని ప్రముఖ హోటల్లో నిర్వహించిన రాష్ట్ర సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సంఘం ఏపిజిఇఎ అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ రాష్ట్ర అసోసియేషన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కె శ్యామ్ కుమార్, జనరల్ సెక్రటరీగా జె రాంబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె సుధాకర్, ఉపాధ్యక్షులుగా ఎం హనుమంతరావు, జాయింట్ సెక్రటరీగా కె శ్రీధర్, కోశాధికారిగా బి శ్రీరామ్, మహిళా సెక్రటరీగా కె ఝాన్సీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా దుసి రామారావు ఎన్నికయ్యారు. సమావేశానికి విశిష్ఠ అతిథులుగా విచ్చేసిన వంటేరు శ్రీనివాసులరెడ్డి,యం.యల్.సి రామకృష్ణలు ఇంటర్మీడియట్ విద్యకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని ఇంటర్మీడియట్ విద్య బలోపేతం చేయాలని కోరారు.




## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



విజయవాడ, అక్టోబర్ 11, ప్రభాతవార్త : సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో భవానీపురం, సత్యనారాయణపురం బ్రాంచ్‌లకు చెందిన 11 మంది ప్రతిభ వంతులైన విద్యార్థులకు ఒక్కొక్కరికి 10,000/ నగదు బహుమతి మరియు ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు. హోటల్ ఇంద్రప్రస్త వేదికగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండి ఎమ్.నరేంద్ర కుమార్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు.

## గాయకుడు కార్తీక్ విస్తృత పర్యటన

అమరావతి, అక్టోబర్ 11, ప్రభాతవార్త : లైవ్ మ్యూజిక్ మాయాజాలాన్ని అందించడానికి ట్రైబ్‌వైబ్ ఎంటర్‌టైన్‌మెంట్ పది నగరాల మహోత్సవం ప్రశంసలు పొందిన గాయకుడు, స్వరకర్త కార్తీక్ వేదికపైకి తెచ్చి అబిమానులకు తన చార్టటాపింగ్ హిట్‌లను, మనస్సును కదిలించే ప్రదర్శనలను నేరుగా అందిస్తుంది.



## విద్యారంగ మార్గదర్శకుడు మేకల రవీంద్రబాబు

### --జనసేన గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు

గుంటూరు విద్య,అక్టోబర్ 11,ప్రభాతవార్త : జిల్లా ప్రజలకు,ముఖ్యంగా విద్యారంగంలో మార్గదర్శకుడిగా నిలిచిన ప్రముఖ విద్యావేత్త,పేద విద్యార్థులకు విద్యాదానం చేస్తూ జ్ఞానజ్యోతిగా గుర్తింపు పొందిన మేకల రవీంద్రబాబు అభినందనీయులని,గత నాలుగు దశాబ్దాలుగా చిరంజీవి ఆలోచనలకు,ఆశయాలకు అంకితభావంతో పనిచేస్తూ,ఆయన మార్గదర్శకత్వంలో అనేక సేవా కార్యక్రమాలు,సామాజిక ఉద్యమాలు నిర్వహిస్తూ గుంటూరు మెగాస్టార్ గా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించారని జనసేన గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ప్ర శ ం స ల ు కురిపించారు.జిల్లా కార్యాలయంలో శ నివారం రవీంద్ర బాబు జన్మదిన సందర్భంగా అభినందనలు తెలిపారు.రాముడికి ఆంజనేయుడు ఎంత విశ్వాసపాత్రుడో,మన మెగాస్టార్ చిరంజీవికి గుంటూరు జిల్లాలో అదే విధంగా భక్తిశ్రద్ధలతో అంకితమై ఉన్న వ్యక్తి మేకల రవీంద్రబాబు అని అన్నారు.చిరంజీవి ఆశయాలు,ఆదేశాలు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సిద్ధాంతాలు ప్రజాహిత దృక్పథాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో ఎల్లప్పుడూ ముందుండే రవీంద్రబాబు నిజమైన జనసైనికుడని పేర్కొన్నారు.కార్యక్రమంలో జనసేన యువత,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని ఘనంగా సత్కరించారు.చిరంజీవి ఆశయాలకు ఆత్మీయ అనుచరుడు పవన్ కళ్యాణ్ ఆలోచనలకు పాదసేవకుడు మన గుంటూరు మెగాస్టార్ మేకల రవీంద్ర బాబు అంటూ మెగా అభిమానులు హర్షధ్వానాలు చేశారు.గిడుతూరి సత్యం,శిఖ బాలు,చుండూరు రామకృష్ణ,నాగరాజు,మొహమాటం రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఐక్యతకు ప్రతీక గ్యార్మీ పండుగ : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు క్రైమ్,అక్టోబర్ 11,ప్రభాతవార్త : నగరంలో ఐక్యత,సోదర భావానికి ప్రతీకగా నిలిచే మహబూబ్ సుభాని జెండా పండుగ అని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.శనివారం గాజులవారి వీధి కంకరగుంటలో జరిగిన వేడులకు ఎమ్మెల్యే మాధవి ముఖ్యఅతిధిగా హాజరై,ముస్లీం సోదర,సోదరీమణులతో కలసి ప్రత్యేక ప్రార్ధనలు చేసి భక్తులకు స్వయంగా అన్నదానం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పండుగ మన దేశంలోని మతసామరస్యానికి,ఐక్యతకు ప్రతీక,ముస్లీం సోదరులు ప్రతిఏటా ఎంతో భక్తి,ఉత్సాహంతో పండుగ నిర్వహించడం అభినందనీయం. మహబూబ్ సుభాని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం నిండాలని కోరకుంటున్నాను అని అన్నారు.కుల,మత బేధాలు లేకుండా ప్రేమ,మానవత అనే విలువలతో ముందుకు సాగితేనే సమాజాభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ముస్లీం పెద్దలు,యువకులు,మహిళలు భారీగా పాల్గొన్నారు.



## ఫిర్యాదులు రాయడానికి ప్రత్యేక పోలీస్ సిబ్బంది కేటాయింపు : ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు క్రైమ్,అక్టోబర్ 11,ప్రభాత వార్త : ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కారాల వ్యవస్థ కార్యక్రమంలో తమ సమస్యలు విన్నవించుకోవడానికి వస్తున్న ప్రజలు తమ ఫిర్యాదులు రాసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదేవిధంగా ఫిర్యాదులు రాయించుకో వడానికి డబ్బులు కూడా వెచ్చిస్తున్నారని పేద ప్రజలు నగదు చెల్లించలేక అవస్థలు పడుతున్నారని జిల్లా ఎస్పీ దృష్టికి వచ్చింది.ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎస్పీ ప్రజల ఫిర్యాదులు రాసిపెట్టడానికి సుశిక్షితులైన పోలీసు సిబ్బందిని కేటాయిస్తూ ఆదేశాలు జారీచేశారు.అక్టోబర్ 13 సోమవారం నుంచి జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కారాల వ్యవస్థ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు వారి ఫిర్యాదులు రాసి పెట్టడంలో పోలీసు సిబ్బంది సహాయపడతారని ఎ స్పీ వకుల్ జిందాల్ తెలిపారు.



## టిఎన్ఎస్ఎఫ్ తూర్పు నియోజకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం

గుంటూరు క్రైమ్,అక్టోబర్ 11,ప్రభాతవార్త : తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు విద్యార్థుల పక్షాన నిలవాలని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు.ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో టిఎన్ఎస్ఎఫ్ తూర్పు నియోజకవర్గ కమిటికీ నియామక పత్రాలు అందించారు.టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షునిగా ఐలా నాగ వెంకట శివసాయి పవన్ ఎన్నికయ్యారు.అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యకు అగ్రతాంబూలమిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా నూతన కమిటీ సభ్యులు వంశీ జోషి,బత్తుల సుందర్,మీరా షరీఫ్,బండ్లమూడి రోహన్ సాయి,అన్విష్‌చరణ్,మణిబాబు కావూరి ఏమినేని అంకబాబు,కొండమూరి పవన్ వెంకట్ చరణ్,వీర్లసాయి మణికంఠ,అర్చకోల మణికంఠ,ఏడూరూరి మహేష్‌బాబు,కొండమూరు లోకేష్,జాషువా డానియేల్,లక్ష్మీ వసంత కుమార్ వీరణాల,మండవ చైతన్య,తాడిబోయిన గణేష్,ముత్తంశెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు శక్తివంతానికి ఎస్‌బిఐ అవగాహన ప్రచారం

అమరావతి, అక్టోబర్ 11, ప్రభాతవార్త : రైతులను శక్తివంతం చేయడానికి ఉద్దేశించిన "మేరీ పాలసీ మేరే హాత్ మరియు విక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్" ప్రచారానికి ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖతో కలసి దేశవ్యాప్తంగా రెండు ప్రచార కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన క్రింద మేరి పాలసీ మేరే హాత్ మరియు విక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్ మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్ ఆంధ్రప్రదేశ్ అస్సాం ఒడిశా తమిళనాడు కర్ణాటకతో సహా కీలక రాష్ట్రాల్లో కీలకమైన ఖరీఫ్ సీజన్‌లో భారతీయ రైతు సంఘాలకు సాధికారత మరియు మద్దతులపై దృష్టి సారిస్తూ అక్టోబర్ 1 నుండి 31 వరకు పిఎమ్ఎఫ్‌బివై కింద నమోదు చేసుకున్న ప్రతి రైతుకు ఈ అవగాహన ప్రచారం ద్వారా పంట భీమా పాలసీలు నేరుగా ఇంటివద్దనే రైతులు అందచేయడం జరుగుతుందని ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండి అండ్ సిఈవో నవీన్ చంద్రఘా తెలిపారు.

## కోటక్ బిజ్‌ల్యాబ్స్ సీజన్2

అమరావతి, అక్టోబర్ 11, ప్రభాతవార్త : కోటక్ బిజ్ ల్యాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ సీజన్2 ప్రారంభిస్తున్నట్లు కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ నవంబర్ వరకు జరిగే ఈ సీజన్2 భారతదేశం అంతటా 75 పైగా స్టార్టప్‌లకు మద్దతుతో ప్రధానంగా డీప్‌టెక్, సస్టైనబిలిటీ, క్లీన్ ఎనర్జీ, ఫిన్‌టెక్, డిజిటల్ టెక్నాలజీ, ఎడ్‌టెక్, అగ్రి టెక్, హెల్త్‌టెక్‌పై దృష్టి సారిస్తూ ఉత్తర, దక్షిణ, పశ్చిమ, మధ్య భారతదేశంలో తన దేశవ్యాప్త ఉనికిని విస్తరిస్తుంది. ఇప్పటికే భాగస్వాములైన ఐఐఎంఏ వెంచర్స్, ఎన్ఎస్ఆర్సీఈఎల్ఐఐఎం బెంగళూరు, టీహబ్‌లతో పాటు ఐఐటీ ఢిల్లీకి చెందిన ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌ను కొత్త ఇంక్యుబేషన్ భాగస్వామిగా స్వాగతిస్తూ దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయి.

## ఎస్‌యూడీ లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్

అమరావతి, అక్టోబర్ 11, ప్రభాతవార్త : స్టార్ యూనియన్ డాయి ఇచీ లైఫ్ ఇన్సూరెన్స్ (ఎస్‌యూడీ లైఫ్) సంస్థ, ఎస్‌యూడీ లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్" అనే కొత్త ఫండ్‌ను ప్రారంభిస్తున్నట్లు ఎస్‌యూడీ లైఫ్ చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్‌ప్రాశాంత్ శర్మ ప్రకటన చేస్తూ ఈ ఫండ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్‌ను అనుసరిస్తుందని, ఇది భారతదేశంలోని స్థిరమైన, మార్కెట్‌ను మించిన పనితీరు చూపే కంపెనీలను గుర్తించడానికి రూపొందించిన స్మార్ట్ బీటా బెంచ్‌మార్క్ గా నిలుస్తుందని, ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) అక్టోబర్ 6 నుండి 24 వరకు అందుబాటులో ఉండే ఈ ఫండ్, భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో భాగస్వామ్యం కావాలనుకునే పాలసీదారులకు అనువైనది అని చెప్పారు.

## డైమెన్సిటీ 9500 చిప్‌సెట్‌తో అధునాతన ఏఐ అనుభవాలు



విజయవాడ, అక్టోబర్ 11, ప్రభాతవార్త : అధునాతన కృత్రిమ మేధ అనుభవాలే డైమెన్సిటీ 9500 చిప్‌సెట్ లక్ష్యమని మీడియాటెక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అంకు జైన్ ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం రెండు బిలియన్లకు పైగా కనెక్టెడ్ పరికరాలకు శక్తిని ఇచ్చే ప్రముఖ ఫాబ్‌లెస్ సెమీకండక్టర్ కంపెనీ మీడియాటెక్, కృత్రిమ మేధ (ఏఐ) భవిష్యత్తును మలిచేందుకు తన సాంకేతిక దిశను బలపరుస్తుందన్నారు. కంపెనీ టీఎస్ఎంసీతో కలిసి తదుపరి తరం ఫ్లాగ్‌షిప్ సిస్టమ్ ఆన్ చిప్‌ను ఎన్2పీ ప్రాసెస్ టెక్నాలజీపై అభివృద్ధి చేస్తామని, ఈ చిప్ ఉత్పత్తి వచ్చే సంవత్సరం చివర్లో ప్రారంభం కానుందన్నారు.

## జీఎస్టీ సంస్కరణలతో అన్నివర్గాలకు ఎనలేని మేలు : ప్రత్తిపాటి

### గడియార స్తంభం కూడలిలో జీఎస్టీ ఉత్సవ్‌లో వ్యాపారులు, వినియోగదారులకు అవగాహన

చిలకలూరిపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త: జీఎస్టీ 2.0 ఫలితాల వల్ల అన్నివర్గాలకు మేలు జరిగిందని, ఛార్జులు తగ్గింపు తాలూకా సంతోషం ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం ఆయన పట్టణంలోని గడియార స్తంభం కూడలిలో





నిర్వహించిన జీఎస్టీ ఉత్సవ్ లో పాల్గొని, వ్యాపారులు.. వినియోగదారులకు జీఎస్టీ సంస్కరణలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గింపుతో రైతాంగానికి ఎనలేని మేలు జరిగిందని, ట్రాక్టర్లు సహా అనేక సాగు పరికరాల ధరలు బాగా తగ్గాయని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలకు అందించిన సంస్కరణల ఫలితాలపై వారిలో చైతన్యం కలిగించేందుకే ప్రధాని మోదీ ఈ నెల 16న రాష్ట్ర ప్రభుత్వం కర్నూలులో నిర్వహించే జీఎస్టీ సంస్కరణల రోడ్ షో లో పాల్గొంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు. మారుమూల గ్రామాల ప్రజలకు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్కరణల ఫలాలు అందాలన్న సదుద్దేశంతోనే ప్రధాని స్వయంగా జీఎస్టీ ఉత్సవ్ లో పాల్గొంటున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాల లబ్ధి నేరుగా ప్రజలకే అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక నిర్ణయాలు తీసుకున్నారన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చిలకలూరిపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త: ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు అంది పుచ్చుకుని బాలికలు ఉన్నత చదువులు చదివి, సమాజంలో గొప్ప పేరు సంపాదించుకోవాలని జనవిజ్ఞాన వేదిక చిలకలూరిపేట డివిజన్ అధ్యక్షులు ధూళిపాళ వెంకట్రావు అన్నారు. శనివారం ఉదయం చిలకలూరిపేట మండలం పోతవరంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక మరియు



జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ బాలికల అభివృద్ధికి ప్రభుత్వం అనేక చట్టాలు చేసిందన్నారు. ప్రస్తుతం అన్నిరంగాలలో పురుషులకు ధీటుగా మహిళలు ఉన్నప్పటికీ వివక్ష ఎదుర్కొంటున్నారన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులందరికీ జేవీవీ ప్రచురించిన ఎదిగే ఆడపిల్లలు ఏమి తెలుసుకోవాలి పుస్తకాలు ఉచితంగా అందజేశారు. అలాగే ఈ నెల 18వ తేదీన నిర్వహించే స్కూల్ స్థాయి చెకుముకి సంబరాలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులకు ఇచ్చే కరపత్రాలను జెవివి నాయకులతో కలిసి విద్యార్థినులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి.అజయ్ బాబు, ఉపాధ్యక్షులు బి.ప్రతాపరెడ్డి, డా.దార్ల బుజ్జిబాబు, డా.మక్కె విన్సెంట్ పాల్, గార్డ్స్ ప్రధాన కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు, సభ్యులు వి. సతీష్ చంద్ర పాఠశాల ప్రత్యేక అధికారిణి ఆస్ఫియా, ఉపాధ్యాయులు శైలజ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని బాణసంచా తయారీపై కేసు నమోదు

చిలకలూరిపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త: చిలకలూరిపేట రూరల్ పరిధిలో దీపావళి పండుగ సందర్భంగా అనుమతులు లేకుండా అవాయ్ సుల (బాణసంచా) తయారు చేస్తున్న ఒక దుకాణంపై





చిలకలూరిపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీపావళికి సంబంధించిన మందుగుండు సామాగ్రిని తయారు చేయాలంటే తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలి. అయితే, దీనికి విరుద్ధంగా, రూరల్ పరిధిలోని ఒక దుకాణంలో ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండానే బాణసంచా తయారీ జరుగుతోందని పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ సమాచారం మేరకు రూరల్ పోలీసులు సదరు దుకాణంపై దాడి చేసి, అవాయ్ సుల తయారు చేస్తున్న వారిని పట్టుకున్నారు. అనుమతులు లేకుండా మందుగుండు సామాగ్రిని తయారు చేయడం చట్టరీత్యా నేరం కావడంతో, పోలీసులు సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేశారు

## జగన్ పాలనలో మెడికల్ కాలేజీలు పునాదులకే పరిమితం

### వాస్తవాలు వక్రీకరించి వైసీపీ దుష్ప్రచారం: జనసేన సెంట్రల్ ఆంధ్రా కోకన్వీనర్ పెంటేల బాలాజీ


చిలకలూరిపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త: వైద్య కళాశాలల నిర్మాణం విషయంలో జగన్, వైసీపీ నేతలు చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలని, అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేక.. కొత్త నాటకాలకు తెరతీస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కోకన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం



హయాంలో వైద్య కళాశాలలో నిర్మించకుండా ఇప్పుడు కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలను విమర్శించటం అవివేకమన్నారు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. గతంలో తాము చేయలేని పనిని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. పీపీపీ విధానంపై వైసీపీ దుష్ప్రచారం,..రాష్ట్రం అభివృద్ధి చెందినా, ప్రజలు సుఖంగా ఉన్నా జగన్ తట్టుకోలేరని, అందుకే కూటమి ప్రభుత్వం ఏర్పడిన మరునాటి నుంచే విషప్రచారం చేస్తున్నారని బాలాజి చెప్పారు. జగన్ పాలనలో ప్రారంభించిన ఐదు మెడికల్ కాలేజీల నిర్మాణాల పూర్తికి రూ.2475 కోట్లు ఖర్చుచేయల్సి ఉండగా ఖర్చు చేసింది కేవలం రూ.609 కోట్లు అని, ఇది 24 శాతం మాత్రమేనని గుర్తు చేశారు. ఇంకా 76 శాతం పనులు మిగిలేవున్నాయని, ఇలా అరకొర పనులు చేసి ఎన్నికల కోసం ఐదు కాలేజీలు ప్రారంబించారని గుర్తు చేశారు. కాని 17 కాలేజీలు ప్రారంభించినట్లు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని చెప్పారు. జగన్ పాలనలో మెడికల్ కాలేజీ నిర్మాణాలకు ఏడాదికి ఖర్చు చేసింది రూ.387 కోట్లునని, అవి కూడా కేంద్ర నిధులని వెల్లడించారు. ఈ తీరులో మిగిలి ఉన్న కాలేజీల నిర్మాణాలు పూర్తికావాలంటే 15 ఏళ్ళ పడుతుందని, మిగిలిఉన్న 1750 మెడికల్ సీట్లు మన రాష్ట్ర విద్యార్థులు పొందాలంటే ఇంకా 15 ఏళ్ళ వేచి వుండాలా? అని ప్రశ్నించారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలపై ప్రభుత్వ నియంత్రణ ఉంటుందని, ఆ ఆసుపత్రులలో ఉచిత వైద్యం, పరీక్షలు మెరుగ్గా ఉంటాయని వివరించారు. రాజకీయ ప్రయోజనం కోసమే జగన్ పీపీపీ విధానంపై దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో వైద్యరంగానికి రికార్డు స్థాయిలో రూ.19 వేల కోట్లు కేటాయించారని, ఇది పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత అని వెల్లడించారు. వైసీపీ నేతలు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

చిలకలూరిపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త: పట్టణంలోని, పాటిమీద 17వ వార్డుకు చెందిన పమిడి రాజ్



కుమార్ (బుజ్జి) తల్లి పమిడి ఆదిలక్ష్మి గారు మరణించడం జరిగింది, వారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలుగుదేశం పార్టీ నాయకులు, షేక్ కరీముల్లా గారు, నెల్లూరి సదాశివరావు గారు, షేక్ రఫ్ఫాని గారు, పఠాన్ సమద్ ఖాన్ గారు, జవ్వాజి మదన్ గారు, మద్దుమాల రవి గారు, పిల్లి కోటేశ్వరరావు గారు, ముల్లా కరీముల్లా గారు, తదితరులు పాల్గొన్నారు...

# దాతలు ముందుకు రావటం అభినందనీయం

### -కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

కొల్లిపర, అక్టోబరు 11 ప్రభాతవార్త: గ్రామస్తులకు అందుబాటులో...శుభకార్యాలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా చక్రాయపాలెంలో కమ్యునిటీ హాలును నిర్మాణం చేయాలనే ఆలోచన రావటం..అందులో దాతలు కూడా ముందుకు వచ్చి సహకరించటం అభినందనీయమని కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చక్రాయపాలెంలో డాక్టర్







పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి కమ్యూనిటీహాలును కేంద్రం పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. జనసేన రాష్ట్ర నాయకుడు అంతరిక్ష శాస్త్రవేత్త చందు సాంబశివరావు అద్యక్షతన జరిగిన సభలో డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ దశాబ్దం నాటి కల అని చెబుతూ..ఈ కమ్మునిటీహాలు నిర్మాణం చాలా అద్భుతంగా ఉందన్నారు. ఈ కమ్మునిటీ హాలు నిర్మాణానికి కాంపౌండ్‌హాలుతోపాటు కిచెన్ నిర్మాణాలకు రూ.13 లక్షల నిధులను సమకూర్చనున్నట్లు తెలియజేసారు. దాతలు..గ్రామస్తుల సహకారంతో కమ్మునిటీ హాలు నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. చక్రాయపాలెం గ్రామం జనసైనికుల కంచుకోట అన్నారు. ఎన్నికల సమయంలో తనను నమ్మి తనకు 97 శాతం ఓట్లు వేసిన చక్రాయపాలెం ప్రజల అభిమానాన్ని ఎప్పటికీ మరిచి పోలేనన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఈ కమ్మునిటీహాలు నిర్మాణానికి మాజీ సర్పంచ్ చందు నాగేశ్వరరావు విశేష కృషి చేసారన్నారు. చక్రాయపాలెం నుండి జంపని వరకు..చక్రాయపాలెం నుండి దావులూరు వరకు రోడ్లు..డ్రైనేజి నిర్మాణాలు పరిశీలనలో ఉన్నాయన్నారు. అనంతరం అత్తోటలో జరిగిన నూతన కమ్యునిటీ హాలు నిర్మాణానికి మంత్రి మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజాతో కలసి కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శంఖుస్థాపన చేసారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అద్యక్షతన జరిగిన



సభలో చంద్రశేఖర్ మాట్లాడుతూ అమెరికాలో తన మిత్రుడు సూదనగుంట్ల రాఘవేంద్రప్రసాద్-కళ్యాణి ప్రసాద్ లు మంచి మనస్సుతో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధికి కొంత నిధులు ఇస్తానని చెప్పటంతో తాను కొంత ఆ నిధులతో రూ.45 లక్షలు అత్తోట గ్రామంలోని కమ్మునిటీహాలు నిర్మాణానికి ఇవ్వటం జరిగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ నాడు ఎన్నికలలో సూపర్‌సిక్స్‌తో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చామన్నారు. గ్రామస్తులందరం కలసి కట్టుగా పనిచేసి అభివృద్ధిని సాధించుకుందామన్నారు. అనంతరం కమ్మునిటీ హాలు స్థలదాత అద్దంకి నాగరత్నమ్మను కేంద్రమంత్రి పెమ్మసాని, మంత్రి మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్ లక్ష్మీకుమారి, ఇన్‌చార్జి తహాశీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీఓ విజయలక్ష్మీ, సర్పంచ్ నరాలశెట్టి పుట్లమ్మ, ఎంపీటీసీ అమ్మిశెట్టి హరికృష్ణ, డీసీఎంఎస్ చైర్మన్ హరిబాబునాయుడు, కార్పోరేషన్ డైరెక్టర్ దివ్వెల మధుబాబు, మాజీ మండల ఉపాధ్యక్షులు అడపాల నాగేశ్వరరావు, డీసీ వైస్ చైర్మన్ తోటా ఏడుకొండలు, మండల టీడీపీ అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి, దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి, అత్తోట ఉప సర్పంచ్ దివ్వెల ఏడుకొండలు, ఎంపీటీసీ బి.వెంటేశ్వరరావు, గ్రామపార్టీ అద్యక్షుడు దాసరి నర్సయ్య, టీడీపీ నాయకులు కొఠారు ఆంజనేయులు, వరికూటి నాగరాజు, కుమ్మరి సాల్మన్‌రాజు, అల్లా బక్షూ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎంలో ఎన్‌సిసి యూనిట్ ప్రారంభం

మంగళగిరి, అక్టోబరు11, ప్రభాతవార్త : ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నూతనంగా ఎన్ సీ సీ యూనిట్ ప్రారంభించారు. తెనాలి కేంద్రంగా ఉన్న 22వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఏ ఉదయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై వర్సిటీ ప్రాంగణంలో యూనిట్ ను ప్రారంభించారు. ముందుగా యూనివర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సతీష్ కుమార్ తో కలిసి జాతీయ జెండా, ఎన్సీసీ జెండాలను ఆవిష్కరించిన ఉదయకుమార్ యూనివర్సిటీలో ఎన్సీసీ



యూనిట్ను ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన యూనిట్ ప్రారంభ సభలో కల్నల్ ఉదయకుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి, సంఘటిత శక్తిని పెంచేందుకు ఎన్సీసీ శిక్షణ దోహదపడుతుందన్నారు. విద్యార్థులు పట్టుదలతో శిక్షణ పొందితే వారి భావి జీవితం ఉజ్వలంగా ఉంటుందన్నారు. ఏడాదికి 56 మంది విద్యార్థులకు ఎన్సీసీ శిక్షణ అందేలా అనుమతి మంజూరైనట్లు వివరించారు. ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ,



విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సేవాభావం, పెద్దల పట్ల గౌరవ భావం పెరిగేందుకు ఎన్సీసీ శిక్షణ మార్గం చూపుతుందన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు ఎన్సీసీ శిక్షణను అందిపుచ్చుకుని దేశ సమైక్యతకు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్సీసీ బెటాలియన్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. యూనిట్ ప్రారంభ పత్రాలను కల్నల్. ఉదయ్ కుమార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సతీష్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువుడు ఎన్సీసీ అధికారులు, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్కుమార్, డైరెక్టర్ అనూప్ సింగ్, రేవతి, గురుప్రత్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అతావుల్లా బాబా సూఫీ ఆధ్యాత్మిక సేవాభావం చారిత్రాత్మక ఘట్టం: ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

ఎ కొండూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త :భారతదేశంలో సూఫీ సామ్రాట్‌గా వెలుగొందిన అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా అతావుల్లా బాబా దర్బార్ మత సామరస్యానికి ప్రతీకగా గత 70 సంవత్సరాల నుండి వెలుగొందడం చారిత్రాత్మక సందేశమని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇరాక్‌లోని బాగ్దాద్ షరీఫ్‌లో వేంచేసివున్న బడేపీర్ మహాత్ముల



గ్యార్వీ నెల ఉత్సవాల సందర్భంగా అతావుల్లా బాబా దర్బార్‌కు విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీనివాస్ బారతదేశ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బాబా వారి భక్తులు కులమతాల కతీతంగా ఉండడం చాలా గొప్పవిషయమని అతావుల్లా బాబా సూఫీ సిద్ధాంతం మతం కన్నా మానవత్వం మిన్న అనే బోధన పట్ల భక్తులు ఆకర్షితులై బాబా వారిని సేవించి పరితపించేవారని అతావుల్లా బాబా శాంతి ప్రేమతత్వం ఆకలిగొన్న వారికి అన్నం పెట్టడం క్షుద్బాధ తీర్చడం ద్వారా ఆత్మ సంతృప్తి ఉంటుందని బాబా వారి సంకల్పంతో పుణ్యప్రదమైందని ఎమ్మెల్యే తెలిపారు. బాబా వారి మార్గాన్ని వారి ఆధ్యాత్మిక వారసుడు పీఠాధిపతి ఎండి ఖాజా బాబా వారి తనయులు తనయ ప్రోత్సాహాలతో బాబా వారి మిషన్‌ను ముందుకు సాగించడం పట్ల వారు సమిదలై నిరతాన్నం నిర్వహిస్తూ బాబా వారి కుటుంబం సమిధలై సేవా తత్పరతతో పనిచేయడం పట్ల ఎమ్మెల్యే శ్రీనివాసరావు వారి సేవా భావాన్ని ఉదార స్వభావాన్ని ప్రేమ తత్వాన్ని కొనియడారు. జాఫర్ సాధిఖ్, ఖలీల్ బాబు, బొగ్గాది, ఖాదర్‌బాబు పాల్గొన్నారు.

## పనిచేయని ఇండెన్ ఆయిల్ ఆర్వో ప్లాంట్



ఎ కొండూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో 2018లో ఇండెన్ ఆయిల్ కార్పోరేషన్ సంస్థ ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ గత నెలరోజులుగా పనిచేయ మూతబడటంతో గ్రామ ప్రజలు శుద్ధి జలాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ సర్పంచ్‌ను వివరణ కోరగా ఆర్వో ప్లాంట్‌లో విద్యుత్ పరికరాలన్ని చెడిపోయాయని వాటి రిపేర్ల కోసం సుమారు రెండు నుండి మూడు లక్షలు ఖర్చవుతుందని అయినా ఆర్వో ప్లాంట్ నిర్వాహణ గ్రామ పంచాయతీకి సంబంధం లేదని ఆయిల్ ఇండియా కార్పోరేషన్ సంస్థదేనని పేర్కొన్నారు. వెంటనే బాగుచేసి మినరల్ వాటర్ సరఫరా చేసి ప్రజారోగ్యాన్ని కాపాడాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## రోడ్లు ప్రమాదాల నివారణ కోసం ముళ్ళ చెట్లు తొలగింపు: ఎస్ఐ కోటేశ్వరరావు

కొల్లిపర, అక్టోబరు 11 ప్రభాతవార్త: రోడ్లు ప్రమాదాల నివారణ కోసం ముళ్ళ చెట్లను తొలగిస్తున్నట్లు ఎస్ఐ కోటేశ్వరరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని వల్లభాపురం, మున్నంగి, విడవర్తిపాలెం, కొల్లివర సమీపంలో రేపల్లె కరకట్టపై ముళ్ళ పొదలు గుబురుగా మారటంతో పాటు తరచుగా వాహనాలు ప్రమాదాలకు గురికావటంతో ఎస్ఐ కోటేశ్వరరావు స్పందించారు. శనివారం జేసీబీతో తొలగింపు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామకోటేశ్వరరావు, కాస్టేబుల్ రామకృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.





## 'మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి'


తాడేపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త : వైసీపీ కోటి సంతకాల పోస్టర్ను స్థానిక పార్టీ నాయకులతో కలసి ఆవిష్కరించిన తాడేపల్లి పట్టణ అధ్యక్షులు, పొనూ ్నరు నియోజకవర్గ పరిశీలకులు బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డి, రూరల్ అధ్యక్షులు అమరా నాగయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



శనివారం నుండి 45రోజులకు పైగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై వైసీపీ ప్రజా ఉద్యమం చేపట్టి గవర్నర్ దృష్టికి తీసుకెళ్తుందన్నారు. మాజీ సీఎం జగన్మోహనరెడ్డి హాయాంలో 17మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారని అందులో 5 మెడికల్ కాలేజీలు పూర్తి చేశారని, మరో మూడు తుదిదశకు చేరుకున్నాయని చంద్రబాబు ఈ మెడికల్ కాలేజీలను పూర్తి చేయడానికి మనసు రావడం లేదన్నారు. ప్రభుత్వానికి మెడికల్ కాలేజీలు పూర్తి చేయడం పెద్ద కష్టమేమి కాదని, పిపిపి వల్ల తన మనుషులకు లాభం చేకూర్చాలన్నదే చంద్రబాబు ఆలోచన అని ప్రజలు మళ్ళీ ప్రైవేట్ ఆస్పత్రులకు పోవాల్సిన పరిస్థితిని తెస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైన రాష్ట్రప్రభుత్వం పునరాలోచన చేసి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్ళి ప్రతి ఒక్కరి చేత సంతకాలు చేయించి ఇవ్వాలని కోరారు.

## నిర్మల ఫార్మసీలో ప్రాంగణ ఎంపికలు

తాడేపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త : నిర్మల ఫార్మసీ కళాశాల్లో ప్రాంగణ ఎంపికలు జరిగాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాములరెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మాటా ్లడుతూ దేశీయ ఫార్మా సంస్థ అయినటువంటి దివిస్ కంపెనీ తమ కళాశాల్లో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఫార్మసీ కళాశాలల నుండి మొత ్తం 30మంది విద్యార్థిని విద్యార్థులు



పాల్గొన్నారని, ఎంపికలకు హాజరైన వారికి మొదట రాత పరీక్ష నిర్వహించారని వివిధ వడపోత పరీక్షల అనంతరం ముఖాముఖి ఇంటర్వ్యూలకు డిఫార్మసీ, ఎంఎస్ ్సి, డిటికే, పదవ తరగతి, ఐటిఐ విద్యార్థులు ఉన్నారన్నారు. ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు వారం రోజుల్లో నియామక పత్రాలు అందుతాయని దివిస్ కంపెనీ ప్రతినిది డి.శ్రీహరి తెలిపారు. ఎంపికైన ప్రతిబావంతులను కళాశాల సెక్రటరీ సిస్టర్ బి.నిర్మలజ్యోతి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధి కల్పనాధికారి ఎం.ప్రశాంతి, సమన ్వయకర్తలు వి.జోజిబాయి, సిహెచ్ భార్గవ్ గోపి, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ అభివృద్ధి నియోజకవర్గంగా ఎ కొండూరు ఎంపిక

ఎ కొండూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ కేశినేని ఫౌండేషన్ మధ్య శనివారం హైదరాబాద్‌లో జరిగిన సుస్థిర వ్యవసాయం ఉపాధికల్పన నైపుణ్యాభివృద్ధి ప్రధాన లక్ష్యాలు కార్యక్రమాలపై ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం వల్ల ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పార్లమెంట నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక మోడల అభివృద్ధి



నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు పడటం పట్ల నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు తొలి విడతలో తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం నందిగామ నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండలాలను ఎంపిక చేశాయి. తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు గిరిజన వెనుకబడిన మెట్ట మండలాన్ని ఎంపిక చేయడం పట్ల మండల ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందంపై ఎన్ఐఆర్‌డిపిఆర్ తరపున సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ ఎండి ఖాన్ కేశినేని ఫౌండేషన్ తరపున విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సంతకాలు చేశారని ఎంపి కార్యాలయ వర్గాలు తెలిపారు.

## కలెక్టరేట్‌లో మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక సిద్ధం



బాపట్ల,అక్టోబర్11,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం, ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లో యథావిధిగా నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ సూచనల మేరకు, అర్జీదారులు తమ సమస్యలను నమోదు చేసుకోవడానికి మీకోసం వెబ్‌సైట్‌ను వినియోగించుకోవచ్చునన్నారు. అదేవిధంగా అర్జీల నమోదు, వాటి స్థితి గురించి సమాచారం తెలుసుకోవడానికి 1100 (డబల్ వన్ డబల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు నేరుగా కాల్ చేయవచ్చునన్నారు. రేపటి అర్జీ స్వీకరణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు, రాత సహాయకులు, రిసెప్షన్, జిల్లా స్థాయి అధికారుల హాజరు, మండల స్థాయి అధికారుల హాజరు (వీడియో కాన్ఫరెన్స్) ఏర్పాట్లతో పాటు, వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు, తాగునీరు మరియు సిఎంవో రిపోర్ట్స్ తదితర వసతులు పూర్తి చేసినట్లు జిల్లా అధికారులు వెల్లడించారు. ఈ ఏర్పాట్లపై జిల్లా మీకోసం నోడల్ అధికారి మరియు డి.ఆర్.ఓ. గారు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు, కావున జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కల్తీకల్లు అమ్మకం, రవాణా నేరం

నిజాంపట్నం, అక్టోబరు 11, ప్రభాతవార్త : కల్తీ కల్లు అమ్మటం, రవాణా చేయటం నేరమని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నగరం సిఐ మార్టూరి శ్రీరాంప్రసాద్ అన్నారు. శనివారం నిజాంపట్నం, నగరం, చెరుకుపల్లి మండలాలలోని టిసిఎస్, టిఎఫ్‌టి ప్రెసిడెంట్లు, సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క టిసిఎస్, టిఎఫ్‌టి ప్రెసిడెంట్లు రికార్డులు తప్పక వ్రాయాలనా న్నరు. మీకు కేటాయించిన



ప్రదేశంలోని చెట్లనుంచి మాత్రమే కల్లు గీయాలని ఆదేశించారు. మీరు అమ్ముతున్న కల్లునుంచి శాంపిల్స్, నమూనాలు సేకరిస్తామన్నారు. మేము సేకరించిన కల్లులో ఏదైనా కల్తీ జరిగినట్లు తెలిస్తే కల్తీ చేసినవారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. కల్లు గీసే, విక్రయదారులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ , సిబ్బంది, టిసిఎస్, టిఎఫ్‌టి ప్రెసిడెంట్లు, సభ్యులు పాల్గొన్నారు.

## మురుగునీటిశుద్ధి ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి నాదెండ్ల



తెనాలి టౌన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త: పురపాలకసంఘం ఆధ్వర్యంలో,పట్టణంలోని పూలే కాలనీలో సూపరింటెండెంట్ అఫ్ ఇంజనీర్(పబ్లిక్ హెల్త్) ద్వారా నూతనంగా నిర్మించబడిన సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్(ఎస్టిపి)ను,శనివారం స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,ముఖ్య అతిధులుగా విచ్చేసిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ లు కలిసి ప్రారంభించారు.ఈసందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ,ప్రజారోగ్య శాఖ ఆధ్వర్యంలో 30.60 కోట్లతో 10మిలియన్ లీటర్ల మురుగునీటిని ఇక్కడ శుద్ధి చేయవచ్చన్నారు.అంతేకాకుండా దీని ద్వారా వచ్చే మురుగునీటికి శాశ్వత పరిష్కారం లభించినట్లేనని, రైతులకు సాగు మంచినీటి అవసరాలకు ఈ ప్లాంట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.అనంతరం ఎంఎల్సి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందని,ముఖ్యంగా ఈ ప్లాంట్ పర్యావరణ పరిరక్షణకు తోర్పడటమే కాకుండా రైతులకు నీటి అవసరాలు తీరుస్తుందని పేర్కొన్నారు.అనంతరం ప్లాంట్ ఆవరణ అంతా పరిశీలించి మురుగునీటి శుద్ధి విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తాడిబోయిన రాధిక, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఎం. యేసుబాబు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు,పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామసచివాలయ ఉద్యోగుల ఆత్మగౌరవ సభ

తెనాలి టౌన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డుసచివాలయ ఉద్యోగసంఘాల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు,సచివాలయ ఉద్యోగులు ఆత్మగౌరవ మహాసభ నిర్వహించారు. శనివారం పట్టణంలోని హోటల్ స్వామాట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈసమావేశంలో ప్రధానంగా, సచివాలయ ఉద్యోగులను ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని,జాబ్ చార్ట్ అమలు చేయకుండా ఉద్యోగులను ఇబ్బందులు పెడుతుందని విమర్శించారు. నెలరోజుల్లో తమసమస్యలు పరిష్కరించకపోతే ఛలో విజయవాడ కార్యక్రమం చేపడతామని వారు స్పష్టం చేశారు.ప్రధానంగా ఉద్యోగులను సీనియర్ అసిస్టెంట్ స్థాయిగా




గుర్తించాలని,హేతుబద్ధికరణ కి ముందు ప్రమోషన్లు కల్పించాలి,సర్వీస్ రూల్స్ అమలుచేయటం ,జాబ్ చార్ట్ అమలులోకి తేవటం,సర్వేలు ఇతర క్షేత్రస్థాయి పనులనుండి మినహాయింపు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటి ఛైర్మన్ జి.జోసెఫ్ కిషోర్,సమన్వయకర్త బి. సతీష్,ప్రధాన కార్యదర్శి జి. కిరణ్ కుమార్,వర్కింగ్ సెక్రటరీ ఏ. కిషోర్,కోశాధికారి డ్. దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగరక్షణ కాంగ్రెస్ పార్టీకే సాధ్యం: డాక్టర్ సాంబశివుడు

తెనాలి మునిసిపాలిటీ, అక్టోబర్ 11, ప్రభాతవార్త: దేశంలో రాజ్యాంగరక్షణ కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని, తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు.ఆల్ఇండియా కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర కాంగ్రెస్ పిలుపుమేరకు, తెనాలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,శనివారం "ఓట్ చోర్ గద్దె చోడ్" పేరుతో మున్సిపల్ కార్యాలయం ఎదుట సంతకాల సేకరణ కార్యక్రమం మూడోరోజుకి చేరింది.డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడు తూ , రా జ్యాం గా న్ని రక్షి ంచాలన్న అదిఒక్క కాంగ్రెస్ పార్టికే సాధ్యమన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఓట్ల చోరీకి పాల్పడిందని, బిజెపి కేంద్ర



ప్రభుత్వంలో కొనసాగే అర్హత కూలిపోయిందని,డాక్టర్ సాంబశివుడు ఘాటుగా విమర్శించారు. ఓట్ల చోరీ అంశంపై తమ పార్టీ అధినేత రాహుల్ గాంధీ మాట్లాడితే కేంద్ర ప్రభుత్వ పెద్దలు తట్టుకోలేకపోతున్నారని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలను అణగదొక్కాలని చూడటం బిజెపి ప్రభుత్వ విధానమన్నారు.గతంలో ఎన్నికలు జరిగిన మహారాష్ట్ర లో గాని, కర్ణాటకలో గాని అలాగే త్వరలో ఎన్నికలు జరగబోయే బీహార్ లోగాని పెద్ద ఎత్తున ఓట్ల అక్రమాలు పాల్పడింది బిజెపి అని, ఆయన దుయ్యబట్టారు. లక్షల మంది కొత్త ఓటర్లుగా నమోదు చేసుకుంటే అందులో కొన్ని వేలమంది ఓట్లు అక్రమంగా నమోదు చేసి,ఈ రకమైన ఓట్ల చోరీతో గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే గద్దె దిగాలని కాంగ్రెస్,వామపక్ష పార్టీల తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.అనంతరం మార్కెట్ కూడలి వద్ద వివిధ వ్యాపారస్తులతో ప్రజలకు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏవిధంగా ఓట్లుచోరీ చేసి అధికారంలోకి వచ్చిందో వివరించారు.ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నూరు నాగ సూర్య శశిధర్ రావు,పార్టీ నాయకులు పెనుగొండ శివకుమార్, మాదాల పూర్ణచంద్రరావు, భీమా రమేష్,చందు అయ్యప్ప,కోటేశ్వరరావు,పులే రామ్,శ్రీను,మల్లికార్జున రావు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల సంక్షేమం టిడిపి తోనే సాధ్యం: ఎమ్మెల్సీ 'ఆలపాటి'

తెనాలి టౌన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త: బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించి సమాజానికి దిక్సూచి కావాలని రాష్ట్ర బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ బుచ్చిరామ్ ప్రసాద్ ఆకాంక్షి ంచారు. శనివారం వేదిక్ బ్రాహ్మణ సేవ సమాఖ్య ఆధ్వర్యంలో బుచ్చి రాంప్రసాద్ కు అభినందన కార్యక్రమం జరిగింది.శాసన మండలి సభ్యులు , తెనాలి టిడిపి ఇంచార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్



అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిధిగా వేమూరి శాసనసభ్యులు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు నక్క ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నక్క ఆనందబాబు మాట్లాడుతూ సమాజంలో బ్రాహ్మణుల పాత్ర చాలా ప్రాముఖ్యమైనదని తొలి నుండి కూటమి ప్రభుత్వం బ్రాహ్మణులకు అన్నదండలుగా ఉన్నదని చెప్పారు శాసన మండల సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణులకు టిట్కో ఇళ్ళను నిర్మించి ఇచ్చామని పెన్షన్లను అందజేశామని పేర్కొన్నారు. తాడేపల్లి సూర్యనారాయణ (సూరిబాబు) పర్యవేక్షణలో జరిగిన ఈకార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఆనంద సూర్య, వేదిక బ్రాహ్మణ సేవా సమాఖ్య అధ్యక్షులు అమ్ముని సుబ్రహ్మణ్యం,వెలగలేటి గంగాధర్,నారాయణం వేణుగోపాల్,తాడేపల్లి శివ కుమార్,కుందేటి సుబ్రహ్మణ్యం,ప్రసాద్, యజ్ఞ రామకృష్ణ,కుమార్, సీతారామ శాస్త్రి,లక్షీ శ్రీ కాంత్,శ్రీనివాస్,అనిల్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# బాపట్ల జిల్లా వార్త



## రామాపురం బీచ్ అభివృద్ధి పనులు డిసెంబర్‌నాటికి పూర్తి చేయాలి

### -రూ.2.35 కోట్లతో రామాపురం బీచ్ వద్ద అభివృద్ధి పనులు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

బాపట్ల,అక్టోబర్11,ప్రభాతవార్త: వివిధ ప్రాంతాల నుంచి చీరాల బీచ్ (రామాపురం బీచ్)కు వచ్చే పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్.ఈ. అనంతరాజు, చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడుతో కలిసి శనివారం సాయంత్రం చీరాల మండలం, రామాపురం బీచ్ వద్ద చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా చీరాల బీచ్ కు అధికంగా పర్యాటకులు వ స్తు న్నా ర న్నా రు . పర్యాటకులకు బీచ్ వద్ద రూ.2.35 కోట్లతో త్రాగునీరు, బట్టలు మార్చుకునే గదులు, బహిరంగ స్నానపు పాయింట్లు,



జీవమరుగుదొడ్లు, ఒడరేవు అభివృద్ధి వంటి కార్యక్రమాలు పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రూ. 40 లక్షల తో 20 వేల లీటర్ల త్రాగునీటి ట్యాంకులు (ఓహెచ్ఎస్ఆర్) మరియు పైప్ లైన్స్ ఏర్పాటు, రూ.30 లక్షల తో బట్టలు మార్చుకొనుటకు 20 గదులు ఏర్పాటు, రూ.10 లక్షలతో పర్యాటకలకు 20 బహిరంగ స్నానపు పాయింట్లు ఏర్పాటు, రూ.30 లక్షలతో 10 సామాజిక శానిటరీ సముదాయాల ఏర్పాటు, రూ.95 లక్షల తో 20 జీవమరుగుదొడ్లు ఏర్పాటు మరియు రూ.30 లక్షల తో ఒడరేవు అభివృద్ధి పనులను వచ్చే డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట చీరాల మండల తహశీల్దార్, ఎంపిడిఓ, పంచాయతీ సెక్రెటరీ, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు తదితరులు ఉన్నారు

## క్రీడల్లో మాదిరిగా జీవితంలోనూ పోటీతత్వం అవసరం: కలెక్టర్


బాపట్ల,అక్టోబర్11,ప్రభాతవార్త : క్రీడల్లో క్రీడల్లో మాదిరిగానే మన దైనందిన జీవితంలోను గెలుపు లక్ష్యంగా పోటీతత్వంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ రెవిన్యూ ఉద్యోగులకు సూచించారు. ఏడవ రాష్ట్రస్థాయి రెవిన్యూ క్రీడలు, సాంస్క ృతిక ఉత్స వాల్లో భాగంగా జిల్లాస్థాయి



ఎంపిక పోటీలు శనివారం స్థానిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జ్యోతి వెలిగించి ఎంపిక ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించారు. క్రీడా పోటీల ప్రారంభ సూచికగా జాతీయ జెండాను కలెక్టర్ ఎగరవేయగా, రెవెన్యూ అసోసియేషన్ జెండాను సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్ బాబు ఎగరవేశారు. అనంతరం వాలీబాల్‌కు సర్వీస్ చేసి, కబడ్డీ, కుర్చీలాట, చదరంగం, క్యారం బోర్డ్ క్రీడలను ప్రారంభిస్తూ క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అనంతపురంలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడల్లో బాపట్ల జిల్లా విజయం సాధించాలని ఆకాంక్షించారు. అన్ని క్రీడల్లో బాపట్ల జిల్లాకు అధికంగా పతకాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఇందుకోసం మంచి క్రీడాకారులను ఎంపిక చేసి, బాగా తర్ఫీదు ఇవ్వాలని, శిక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గెలుపు సాధించడమే లక్ష్యంగా క్రీడల్లో పాల్గొనాలని సిబ్బందిలో ఉత్సాహాన్నినింపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించినట్లుగా దీర్ఘకాలిక రోగాల బారిన పడకుండా ఉండాలంటే, ప్రతిరోజు శరీరం శ్రమ పడేలా వ్యాయామం చేయడం తప్పనిసరన్నారు. ప్రతిరోజు విధి నిర్వహణలో ఒత్తిడికి గురయ్యే ఉద్యోగులకు ఇలాంటి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. స్నేహ పూర్వక వాతావరణంలో క్రీడలు నిర్వహించాలన్నారు. జిల్లా పరిపాలన విభాగానికి రెవిన్యూ శాఖ వెన్నుముక లాంటిదని ఆయన తెలిపారు. క్రీడలు శరీర ధారుఢ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. విజయం సాధించాలనే ఉన్నతమైన లక్ష్యంతో క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనాలన్నారు. రాష్ట్రంలో బాపట్లను ప్రథమ స్థానంలో నిలపడానికి ఉద్యోగులంతా కృషి చేయాలన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు బాపట్లలో గొప్ప అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల పురోగతిలో రెవెన్యూ ఉద్యోగుల బాధ్యత చాలా కీలకమని బాపట్ల ఆర్డిఓ పి. గ్లోరియా చెప్పారు. క్రీడల్లో పాల్గొనే వారంతా జిల్లా ఖ్యాతిని మరింత పెంచాలన్నారు. బాపట్ల జిల్లా నుంచి రాష్ట్రస్థాయికి వెళ్లే క్రీడాకారులు అధికంగా పతకాలు సాధించాలని చీరాల ఆర్డీవో టి. చంద్రశేఖర్ ఆకాంక్షించారు. గెలుపు, ఓటమిలను సమానంగా భావించి ఐక్యతతో బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని రెపల్లె ఆర్డిఓ రామలక్ష్మీ అన్నారు.. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రెవిన్యూ ఉద్యోగులు అందించే సేవలు మరువలేనివని జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్. సురేష్ బాబు అన్నారు. ప్రభుత్వ పథకాలన్ని ప్రజలకు చేరవేసేలా 24 గంటలు పనిచేసేది రెవెన్యూ ఉద్యోగులేనన్నారు. ఉద్యోగులు మానసిక ఒత్తిడి నుంచి బయటికి రావాలని ప్రభుత్వం గుర్తించి ఈ పోటీలకు అనుమతించిందని తెలిపారు. ఆటవిడుపుగా నిర్వహించే ఈ పోటీలలో జిల్లాలోని వారంతా రాష్ట్రస్థాయి పథకాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు, కార్యదర్శి ఎం. నాగేశ్వరరావు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి కె. పాల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 'యువత మత్తుపానీయాలకు దూరంగా ఉండాలి'


వేమూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త : సమాజంలో మత్తు పానీయాలు మనిషి ఆరోగ్యానికి హానికరంగా మారుతాయని అటువంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సిఐ ఏ.రవి తెలియజేశారు. కేర్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని జంపని పోతుమర్రు గ్రామాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పానీయాలు సేవించడం వల్ల అనారోగ్య పాలవడమే కాకుండా వ్యక్తి నాడీ వ్యవస్థను దెబ్బతీస్తాయని, మానసిక ఉద్రేకాలకు లోనై అనారోగ్యం పాలవుతారు అన్నారు. అటువంటి దురాలవాట్లకు దూరంగా ఉండటం వల్ల ఆరోగ్య వంతులుగా ఉండగలు గుతారని తెలియజేశారు. ప్రభుత్వం యువతను మత్తు పానీయాలకు




దూరంగా ఉంచేందుకు తీరని కార్యక్రమం ద్వారా అవగాహన సదస్సు నిర్వహిస్తుందని, వీటిపై అవగాహన పెంపొందించుకుని మత్తు పానీయాలకు దూరంగా ఉండి జీవితాలను బాగు చేసుకోవాలని ఆయన వివరించారు. ఈ సందర్భంగా మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. కార ్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'బాలికా సంరక్షణకు దోహదపడాలి'

వేమూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త : సమాజంలో నివశిస్తున్న ప్రతి ఒక్కరూ ఆడపిల్లలను కాపాడాలని వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలని వారు చదువుకోవడానికి తోడ్పాటు ఇవ్వాలని చెప్పారు. చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు తెలియజేశారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకుని చైల్డ్ అడ్వకేసి ఫోరం ఆధ్వర్యంలో చావలి గ్రామాల్లో బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ర్యాలీ నిర్వహించారు. ఆడపిల్లలను చదివిస్తే సమాజం బాగుంటుందని




చదివే అన్ని సమస్యలకు పరిష్కారం అవుతుందని తెలియజేశారు. నేటి సమాజంలో ఆడ పిల్లలు అన్ని రంగాలలో ముందుంటారన్నారు. ఈ సందర్భంగా బాలికా సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ ఫీల్డ్ కో ఆర్డినేటర్స్ కె.కీర్తన, సుధారాణి, గ్రామా బాలల రక్షణ కమిటీ సభ్యులు అంగన్‌వాడీ వర్కర్స్, డ్వాక్రా మహిళలు, యువతులు పాల్గొన్నారు.

## సేవకు ప్రతిరూపంగా ప్రభుత్వాసుపత్రి నిలవాలి: ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

పొన్నూరు, అక్టోబరు 11,ప్రభాతవార్త: సేవకు ప్రతిరూపంగా నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రి నిలవాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. ఇటీవల జిల్లాలో ఉత్తమ స్వచ్ఛ సమాజిక ఆరోగ్య కేంద్రంగా అవార్డు అందుకొన్న నేపథ్యంలో ప్రభుత్వాసుపత్రి వైద్యులు శనివారం ఎమ్మెల్యే ధూళిపాళ్ళ



నరేంద్రకుమార్‌ను వైద్యులు కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల ప్రజలకు మెరుగైన సేవలు అందించేవిధంగా నిలవాలన్నారు. ఎక్కువ మంది రోగులకు వైద్య సేవలు అందించి ప్రజల మెప్పును పొందాలన్నారు. ఉత్తమ వైద్యశాలగా అవార్డు పొందడమంటే సిబ్బంది, వైద్యుల బాధ్యత మరింత పెరిగిందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. రానున న్న కాలంలో మరిన్ని అవార్డులు అందుకొనే విధంగా రోగులకు సేవలను వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ పిరోజ్‌ఖాన్, వైద్యులు, అభివృద్ధి కమిటి సభ్యులు లతాశ్రీ, చెన్నుపాటి భాస్కర్, ముజీర్ తదితరులున్నారు.

## పలువురికి వైకాపా సమన్వయకర్త 'అంబటి' పరామర్శ



పొన్నూరు, అక్టోబరు 11,ప్రభాతవార్త: చేబ్రోలు మండలంలో ఇటీవల అనారోగ్యం పాలైన పలువురిని వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పరామర్శించారు. చేబ్రోలు మండలం, చీలుపాలెంలో ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాకుకు గురై గాయాలు పాలైన పెనుమోల్ రితీష్‌ని పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన కాకుమాను డేవిడ్, యేసుపోగు సృజన్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. అంబటి వెంట షేక్ నాజర్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలూరులో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠా

పొన్నూరు, అక్టోబరు 11,ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీతలాంబ(గ్రామ బొడ్రాయి)గవిడరాల్ల ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. యాజ్ఞీకస్వా ములు, ఋత్విక్కుల వేద మంత్రోచ్ఛా రణల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది.ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోమ పూర్ణాహుతి కార్యక్రమంలో నరేంద్రకుమార్ అగ్నిదేవునికి హోమద్రవ్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



శ్రీతలాంబ అమ్మవారు గ్రామస్తులందరికీ సుఖశాంతులను కలుగజేయాలని వేడుకొన్నారు. తొలుత అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకస్వాములు ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు ఆలయ మర్యాదలతో గౌరవించారు. ఈ కార్యక్రమంలో మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, చలమశెట్టి సీతారామయ్య, గ్రామ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి: 'అంబటి'

పొన్నూరు, అక్టోబరు 11,ప్రభాతవార్త: ప్రభుత్వ వైద్య కళాశాలల పట్ల ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం అవుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో శనివారం వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని అంబటి మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య క ళా శా ల ల ప్రైవేటీకరణను త క్ష ణ వె ం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రజా వ్య తి రేం క



విధానాలకు నిరసనగా మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం అంటే పేద విద్యార్థులకు వైద్య విద్యను, వైద్యాన్ని దూరం చేయడమేనన్నారు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాకో వైద్య కళాశాల చొప్పున 17కళాశాలలు తీసుకొస్తే, కూటమి ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు అందజేయడం సరైన విధానం కాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలను దగా, మోసం చేస్తుందన్నారు. ఇచ్చిన, ఇవ్వని వాగ్దానాలను నెరవేర్చిన ఘనత జగన్మోహనరెడ్డిదైతే, ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా చేతులెత్తిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు.ప్రజలు ప్రభుత్వ వ్యతిరేక విధానానికి నిదర్శనంగా కోటి సంతకాల కార్యక్రమంలో విరివిగా పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, లంకపోతు పిచ్చిరెడ్డి, చింతలపూడి మురళీకృష్ణ, ఎందేటి వెంకటసుబ్బయ్య, షేక్ నాజర్, ఆకుల వెంకటేశ్వరరావు, అమిరినేని సాంబశివరావు, పల్లిక శ్యామ్, అంబటి వెంకటేశ్వరరావు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్‌లో 5జీ ల్యాబ్ ప్రారంభం

పొన్నూరు, అక్టోబరు 11,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో భారత ప్రభుత్వ డిపార్టుమెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్(టీవోటీ) ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన 5జీ ల్యాబ్-గ్లోబల్ డిజిటల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ ల్యాబ్‌ను బీఎస్ఎన్ఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఏ,రాబర్ట్ జే రవి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5జీ ల్యాబ్ ద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు 5జీ సాంకేతికతలలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడమే కాకుండా, విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుత్, స్మార్ట్ సిటీస్, లాజిస్టిక్స్, ఈ-గవర్నెన్స్ వంటి కీలక రంగాలలో నవీన ఆవిష్కరణలు, అనువర్తనాలను అభివృద్ధి



చేసే దిశగా ప్రోత్సహించడమే లక్ష్యమన్నారు. ల్యాబ్‌లో పూర్తిస్థాయి 5జీ స్టాండలోన్ సెటప్ ఏర్పాటు చేయబడిందని, ఇందులో 5జీ సిమ్‌లు, డాంగిల్స్, ఐవోటీ గేట్‌వేలు, రౌటర్లు, అప్లికేషన్ సర్వర్లు మొదలైన పరికరాలు ఉంటాయన్నారు. ఇవి విద్యార్థులు, పరిశోధకులు ప్రయోగాలు చేయడానికి, పరిశోధన నిర్వహించడానికి లైవ్ 5జీ వాతావరణం అందిస్తాయన్నారు. అంతేకాకుండా అకాడెమియా-ఇండస్ట్రీ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు, స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలకి మద్దతు అందించబడుతుందన్నారు. అలాగే దేశం 6జీ సాంకేతికతకు సిద్ధమయ్యే దిశలో పునాది వేస్తుందని వెల్లడించారు. అదేవిధంగా, వర్చువల్ ల్యాబ్స్, ఆగ్మెంటెడ్ లెర్నింగ్, ఆన్‌లైన్ ప్రాక్టికల్స్ ద్వారా విద్యార్థులు ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుభవించగలరని చెప్పారు. మరో గౌరవ అతిథిగా హాజరైన బీఎస్ఎన్ఎల్ ఏపి సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.శేషాచలం మాట్లాడుతూ 5జీ ల్యాబ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశోధకులు, విద్యార్థులు రియల్‌టైమ్‌లో కలిసి పనిచేసే అవకాశం లభిస్తుందన్నారు. ప్రాజెక్ట్ ఆధారిత లెర్నింగ్, లైవ్ డేటా అనలిటిక్స్ ద్వారా పరిశోధన మరింత బలోపేతం అవుతుందన్నారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు నూతన సాంకేతికతలలో ముందంజలో ఉండేందుకు 5జీ ల్యాబ్ ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఇది పరిశోధన, ఆవిష్కరణ, పరిశ్రమ-విద్యా భాగస్వామ్యానికి కొత్త మార్గాలను తెరుస్తుందన్నారు. విద్యార్థులు పరిశోధకులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ వీసి పి.నాగభూషణ్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు,రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మాసం మానసోల్లాసం కార్యక్రమం

పొన్నూరు, అక్టోబరు 11,ప్రభాతవార్త: మాసం మాసం మానసోల్లాసం సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో రేపల్లెలోని శ్రీ శృంగేరి శంకరమఠంలో ఈ నెల 12వ తేదీన అభిజ్ఞానశాకుంతలం-ధర్మదృష్టి అనే అంశంపై ఉపన్యాసం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. సాహిత్య శిరోమణి డాక్టర్ సూరం శ్రీనివాసులు అభిజ్ఞానశాకుంతలంపై ఉపన్యసిస్తారని నిర్వాహకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో సూరం శ్రీనివాసులు శిష్యగణం, సాహితీ ప్రియులు, సాహిత్యాభిమానులు, తెలుగు భాషాభిమానులు, విద్యావంతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# తెర




## కథ చాలా యూనిక్‌గా ఉంటుంది ఆడియన్స్‌కి ఖచ్చితంగా నచ్చుతుంది

**'మిరాయ్'** లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్‌ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తెలుసు కదా అక్టోబర్ 17న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ రాశి ఖన్నా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**'తెలుసుకదా' లో మిమ్మల్ని ఎక్సయిట్ చేసిన ఎలిమెంట్స్?**

చాలా ట్రయాంగిల్ లవ్ స్టోరీస్ చూసుకుంటాం. కానీ ఇందులో ఒక యూనిక్ పాయింట్ వుంది. ఆ పాయింట్ మీరు థియేటర్స్‌లో చూడాలి. అది ఆడియన్స్‌ని ఎక్సయిట్ చేస్తుంది. ఈ సినిమా షూటింగ్‌లో చాలాసర్‌ప్రైజ్ అయ్యాను. అలాంటి సర్ ప్రైజ్ ఆడియన్స్ ఎక్స్‌పీరియన్స్ చేస్తారు. చాలా కొత్తఎక్స్ పీరియన్స్ ఇస్తుంది.

**కథ విన్నప్పుడు ఏం అనిపించింది?**

కథ చాలా ఎంజాయ్ చేశాను. నీరజ ప్రతి క్యారెక్టర్‌ని అద్భుతంగా రాసింది. చాలా లేయర్స్ వున్నాయి. ఇందులో మూడు పాత్రలు చాలా డిఫరెంట్ గా వుంటాయి. ఆ మూడు పాత్రలు బ్యాలెన్స్ చేయడం చాలా టఫ్. నేను చాలా లవ్ స్టోరీస్ చేశాను. కానీ ఇది చాలా డిఫరెంట్. వెరీ న్యూ ఎక్స్ పీరియన్స్. ఈ సినిమా చేస్తున్నపుడు చాలా ట్రిగ్గర్ అయ్యాను.

**సిద్దుతో వర్క్ ఎక్స్ పీరియన్స్ గురించి ?**

సిద్దు ఆన్ సెట్ లో క్రాఫ్ట్ మీద చాలా సీరియస్‌గా వుంటారు. ఆయనకి ప్రతి క్రాఫ్ట్ మీద చాలా గ్రిప్ వుంటుంది.

**డైరెక్టర్ నీరజ గురించి?** నీరజకథ చెప్పినప్పుడు షాక్ అయ్యాను. అంతయూనిక్ స్క్రిప్ట్ ఎలా రాయగలిగారనిపించింది. తనకు ప్రతి విషయంపై నాలెడ్జ్ వుంది. ఒక ఎక్స్ పీరియన్స్ డైరెక్టర్ తో వర్క్ చేసినట్లుగానే అనిపించింది.

**మీకు ఎలాంటి కథలు చేయాలనీ వుంది?** నాకు మైథలాజిక్ సినిమాలు ఇష్టం, అలాగే హారర్ బ్యాక్ డ్రాప్ వున్న కథలు కూడా ఇష్టం.

**తమన్ మ్యూజిక్ గురించి?** తమన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. చాలా పాషన్ తో వర్క్ చేస్తారు. మల్లిక గంధ పెద్ద హిట్ అయ్యింది. పాటలన్నీ చాలా అద్భుతంగా వచ్చాయి.

**శ్రీనిధి గురించి ?** మా కాంబినేషన్‌లో చాలా మంచి సీన్స్ వున్నాయి. తను చాలా ఫన్ పర్సన్. మేము మంచి ఫ్రెండ్స్ అయ్యాం.

**అప్ కమింగ్ ప్రాజెక్ట్స్ గురించి? పవన్ కళ్యాణ్ గాతో ఉస్తాద్ భగత్ సింగ్** చేస్తున్నాను. పవన్ కళ్యాణ్ తో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్. ఆయన ఫాలోయింగ్, ఒరా నెక్స్ట్ లెవల్. హిందీలో నాలుగు ప్రాజెక్ట్స్ చేస్తున్నాను. ఆల్ ది బెస్ట్ థాంక్ యూ .

## ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సంతాన ప్రాప్తిరస్తు

**టీజర్,** లిరికల్ సాంగ్స్ వంటి ప్రమోషనల్ కంటెంట్ తో ప్రేక్షకుల్లో కావాల్సినంత బజ్ క్రియేట్ చేస్తున్న యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ మూవీ సంతాన ప్రాప్తిరస్తు రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకుంది. ఈ సినిమాను నవంబర్ 14న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ఈ రోజు మేకర్స్ ప్రకటించారు. నేటి సమాజంలో యూత్ కపుల్స్ ఎదుర్కొంటున్న ఓ సమస్య నేపథ్యంగా కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్, ఛాట్ బస్టర్ మ్యూజిక్‌తో రూపొందిన 'సంతాన ప్రాప్తిరస్తు' సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. 'సంతాన ప్రాప్తిరస్తు' చిత్రంలో విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. వెన్నెల కిషోర్ డాక్టర్ భ్రమరం క్యారెక్టర్‌లో నవ్వించబోతున్నారు. మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్న 'సంతానప్రాప్తిరస్తు'. చిత్రాన్ని దర్శకుడు సంజీవ్ రెడ్డి రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. నటీనటులు విక్రాంత్, చాందినీ చౌదరి, వెన్నెల కిషోర్, తరుణ్ భాస్కర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, హర్షవర్ధన్, బిందు చంద్రమోళి, జీవన్ కుమార్, సత్య కృష్ణ, తాగుబోతు రమేష్, అభయ్ బేతిగంటి, కిరీటి, అనీల్ గీల, సద్దాం తదితరులు. టెక్నికల్‌టీమ్:డైరెక్టర్ : సంజీవ్‌రెడ్డి, ప్రొడ్యూసర్:మధుర శ్రీధర్‌రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి, స్టోరీ, స్క్రీన్ ప్లే సంజీవ్ రెడ్డి, షేక్ దావూద్ జి. మ్యూజిక్ డైరెక్టర్ సునీల్ కశ్యప్: బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్: అజయ్ అరసాడ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎ మధుసూదన్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మహి రెడ్డి: పండుగుల



## దిల్‌రాజు, విజయ్ దేవరకొండ.. కొత్త సినిమా ప్రారంభం



**పూజా కార్యక్రమాలతో** ఘనంగా ప్రారంభమైన స్టార్ హీరో విజయ్ దేవరకొండ, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్, టాలెంటెడ్ డైరెక్టర్ రవికిరణ్ కోలా కాంబినేషన్ క్రేజీ మూవీస్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో నటిస్తున్న కొత్త సినిమా ఈ రోజు హైదరాబాద్ లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. రాజా వారు రాణి గారు సినిమాతో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్వీసీ సంస్థలో వస్తున్న 59వ సినిమా ఇది. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన కీర్తి సురేష్ నాయికగా నటిస్తోంది. ఈ చిత్ర ముహూర్తపు సన్నివేశానికి ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ క్లాప్ ఇవ్వగా, ప్రొడ్యూసర్ నిరంజన్ రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు హను రాఘవపూడి ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో తెరకెక్కనున్న ఈ సినిమా ఈ నెల 16వ తేదీ నుంచి రెగ్యులర్ షూటింగ్ కు వెళ్లనుంది. ఈ ప్రెస్టీజియస్ మూవీని వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. నటీనటులు విజయ్ దేవరకొండ, కీర్తి సురేష్, తదితరులు.

## కె - ర్యాంప్‌లో కంప్లీట్ ఎనర్జిటిక్ క్యారెక్టర్ చేశా ఈవెంట్ లో సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం

**సక్సెస్‌ఫుల్ హీరో** కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "కె -ర్యాంప్. ఈసినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేశ్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'కె ర్యాంప్' సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహి స్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈరోజుఈ సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో డైలాగ్ రైటర్ రవి మాట్లాడుతూ 'కె ర్యాంప్' సినిమా కథ విన్నప్పుడు చాలా ఎంటర్ టైనింగ్ గా అనిపించింది. ఈ కథను ఎంతో మెచ్యూర్డ్ గా తెరకెక్కించారు మా డైరెక్టర్ నాని. ప్రొడ్యూసర్ రాజేశ్‌కి ప్రతి డైలాగ్ గుర్తుంటుంది. హీరో కిరణ్ అబ్బవరం ఎనర్జిటిక్ గా పర్ ఫార్మ్ చేశారు. మీరు ట్రైలర్ లో చూసింది కొంతే. సినిమా కంప్లీట్‌గా ఎంటర్ టైన్ చేస్తుంది. ఈ సినిమా చేస్తున్న టైమ్ లోనే తప్పకుండా సక్సెస్ అవుతుందనే నమ్మకం కలిగింది. అన్నారు..డైరెక్టర్ జైన్స్ నాని మాట్లాడుతూ, ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని నమ్ముతున్నా. ట్రైలర్ లోని ఎనర్జీకి సినిమా ఏమాత్రం తగ్గదు., ఈ దీపావళికివస్తున్న నాలుగు సినిమాలు హిట్ కావాలి. అందులో మన తెలుగు హీరో కిరణ్ చేసిన 'కె ర్యాంప్'ఒక మెట్టు పైనే ఉండాలి. మా సినిమా రిలీజ్ డేట్ ను చాలా రోజుల కిందటే ఫిక్స్ చేశాం. మిగతా చిత్రాలతో పాటు మా మూవీ కూడా సక్సెస్ అయ్యివారి బ్యానర్స్ లాగే మా సంస్థకూ పేరు తెస్తుందని ఆశిస్తున్నాం. యాక్టర్ వీకేనరేష్ మాట్లాడుతూ దీపావళి పండక్కి మీరు కొనే టపాసు రెండు నిమిషాలే ఉంటుంది. కానీ మీరు కొనే టిక్కెట్టుతో మా సినిమా రెండు గంటలు ఎంటర్ టైన్ మెంట్ఇస్తుంది. ఈదీపావళి నైట్‌కెర్యాంప్ థియేటర్స్‌లో సెలబ్రేట్ చేసుకుందాం సామజవరగమన సినిమాతో ఈసంస్థ నన్ను కొత్తగా చూపించింది. ఈ చిత్రంతో మరింత వైవిధ్యమైన పాత్రతో మీ ముందుకు వచ్చే అవకాశం కల్పించింది. కిరణ్‌తో కలిసి నటించడాన్ని ఎంజాయ్ చేశాను. ఈ తరంలో టాలెంటెడ్ యంగ్ డైరెక్టర్ జైన్స్ నానితో కె ర్యాంప్ మూవీ చేయడం హ్యాపీగా ఉంది. ఈ కాంబో నుంచి మరిన్ని కె ర్యాంప్ వంటి ఎనర్జిటిక్ మూవీస్ రావాలని కోరుకుంటున్నానని అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ. కె ర్యాంప్ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఇంతభారీగా వస్తారని మేమూ ఊహించలేదు. లేకుంటే మరో ప్లేస్‌లో చేసేవాళ్లం. ఈవెంట్ లోపలికి రాలేక బయటే ఉండిపోయిన వారికి సారీ చెబుతున్నా. కొత్త స్క్రిప్ట్ చేద్దామనే ఉద్దేశంతో క అనే సినిమాను చేశాను. అయితే కె ర్యాంప్' ర్యాంప్ మాత్రం మీకోసం నా ఫ్యాన్స్ కోసం చేశాను. అప్పటికి నేను ఒక్క సినిమానే చేసినా నా రెండో చిత్రం ఎస్ఆర్ కల్యాణమండపంను థియేటర్స్ లో చూసి మీరంతా ఆదరించారు. నాపర్ ఫార్మెన్స్ ను ఎంజాయ్ చేశారు. అప్పటి నుంచి నాని నాతో మూవీ చేయాలని అడుగుతూ వచ్చారు. "కె ర్యాంప్"మూవీకి కర్త కర్మ క్రియ అన్నీ నానీనే. ఈ సినిమా చేస్తున్నంతసేపూ నా నవ్వు ఇలాగే ఉంది. దీపావళి కంటే ఈ దీపావళికి ఇంకా బాగుంటుంది నన్ను చూసి నమ్మండి. మీరు థియేటర్స్‌లో గట్టిగా నవ్వుకుంటారు.



## మాస్టర్ మహేంద్రన్ నటించిన 'వసుదేవసుతం' టీజర్ విడుదల..

బేబీ చైత్ర శ్రీ బాదర్ల, మాస్టర్ యువ్వాంశ్ కృష్ణ బాదర్ల సమర్పణలో ధనలక్ష్మి బాదర్ల నిర్మిస్తున్న చిత్రం 'వసుదేవసుతం'. మాస్టర్ మహేంద్రన్ హీరోగా వైకుంఠ్ బోను దర్శకత్వం వహించిన ఈ మూవీకి సంబంధించిన టైటిల్ గ్లింప్స్ ఇప్పటికే అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. రెయిన్‌బో సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ మూవీకి సంబంధించిన టీజర్‌ను తాజాగా ప్రముఖ హీరో సత్య దేవ్ రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్..ఈ కథ ధర్మానికి అడ్డొస్తే.. మేనమామ అయినా, లక్షల బంధుగణమైనా, ఎదురుగా కోట్ల సాయుధులే ఉన్నా.. ధర్మ హింస తథైవచ అన్న శ్రీ కృష్ణుడిదే కాదు. ధర్మాన్ని కాపాడేందుకు ఎంతటి మారణహోమానికైనా ఎదురెళ్లే ఓ యువకుడిది అంటూ ఎంతో పవర్ ఫుల్‌గా సాగిన డైలాగ్‌తో టీజర్‌ను అద్భుతంగా ప్రారంభించారు. హీరో ఎంట్రీ.. గుడి, గుప్త నిధిని చూపించినట్టుగా వేసిన షాట్స్, హీరో హీరోయిన్ల ట్రాక్.. హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లతో టీజర్‌ను గూస్ బంప్స్ వచ్చేలా కట్ చేశారు. మరీ ముఖ్యంగా టీజర్ చివర్లో కత్తితో నరికే సీన్ మాత్రం రోమాలు నిక్కబొడుచుకునేలా ఉంది. ఇక ఈ టీజర్ మణిశర్మ ఇచ్చిన ఆర్ఆర్ మాత్రం నెక్స్ట్ లెవెల్లో ఉంది. ఇక పార్కింగ్ మూవీ ఫేమస్ జిజ్జు సన్నీ సినిమాటోగ్రఫీ మాత్రం అద్భుతంగా అనిపిస్తోంది. ఈటీజర్‌లోనే ఇంత గ్రాండ్‌నెస్ కనిపిస్తుందంటే.. సినిమా వేరే లెవెల్లో ఉంటుందని అర్థం అవుతోంది. రిలీజ్ డేట్‌కు సంబంధించిన వివరాల్ని త్వరలోనే చిత్రయూనిట్ ప్రకటించనుంది. తారాగణం: మాస్టర్ మహేంద్రన్, అంబికావాణి, జాన్ విజయ్, మిమ్‌గోపి, సురేష్‌చంద్ర మీనన్, ఈశ్వర్య లక్ష్మీ, తులసి, రాజీవ్ కనకాల, టార్జన్, రామరాజు, బ్రమ్, జబర్దస్త్ రాంప్రసాద్, శివన్నారాయణ, దువ్వాసి మోహన్, సుమేత బజాజ్ తదితరులు.



## "ఫెయిల్యూర్ బాయ్స్ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్

**క్రాంతి,** అవితేజ్, ప్రదీప్, సుపర్ణ, పవని ప్రధానపాత్రల్లో నటించినసినిమా ఫెయిల్యూర్ బాయ్స్. ఇతర కీలక పాత్రల్లో సుమన్, నాజర్, తనికెళ్లభరణి నటించారు . ఈ చిత్రాన్నిశ్రీ గురుదక్షిణ మూర్తి ఫిలింస్ బ్యానర్ పై వీవీఎస్ కుమార్, ధన శ్రీనివాస్ జామి, లక్ష్మీ వెంకట్ రెడ్డి నిర్మించారు. వెంకట్ రెడ్డి ఉసిరిక దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న"ఫెయిల్యూర్ బాయ్స్" సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనిర్మాత ధన శ్రీనివాస్ జామి మాట్లాడుతూ ఈ రోజు మా "ఫెయిల్యూర్ బాయ్స్" చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా వినోదంతో పాటు మంచి సందేశాన్ని ఇచ్చేలా ఈ చిత్రాన్ని నిర్మించాం. చిత్ర నిర్మాణంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. అన్నీ కుదిరితే ఈ నెలలోనే మా చిత్రాన్ని విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నాం. చిత్ర నిర్మాణంలో నాకు సపోర్ట్ గా నిలిచినా నా స్నేహితుడు వెంకట్ రెడ్డికి థ్యాంక్స్. త్వరలోనే ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ కూడా నిర్వహించబోతున్నాం. ఆ రోజు మూవీ గురించి మరింత డీటెయిల్డ్ గా మాట్లాడుతాను. అన్నాంట్రెస్టింగ్ గా ఉంది. ఈ చిత్రంలో సుమన్, నాజర్, తనికెళ్ల భరణి లాంటి మంచి నటులు ఉన్నారు. యంగ్ టీమ్ అంతా ఈ సినిమాకు వర్క్ చేసింది. "ఫెయిల్యూర్ బాయ్స్" సినిమా పెద్ద సక్సెస్ అందుకుని దర్శక నిర్మాతలకు, మూవీ టీమ్ అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా. అన్నారు. ఈ కార్యక్రమంలో "ఫెయిల్యూర్ బాయ్స్"చిత్రానికి పనిచేసిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొని సినిమా విజయంపై నమ్మకాన్ని వ్యక్తం చేశారు.



## ప్రొడక్షన్ నంబర్1గా రాబోతోన్న 'అమీర్ లోగ్' ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్



**యూత్ ఫుల్** కామెడీతో వచ్చే కంటెంట్‌కు ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. యూత్‌ను ఆకట్టుకునే చిత్రాల్ని తెరకెక్కించడంలో మేకర్స్ ఎప్పుడూ ముందుంటారు. ఈ క్రమంలో అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్ నుంచి ప్రొడక్షన్ నంబర్ 1గా రానున్న చిత్రంలో ఎంసీ హరి, మనోజ్, శశిధర్ హీరోలుగా.. వేదశ్రీ, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయియోగి కీలక పాత్రలు పోషిస్తున్నారు. రమణ రెడ్డి సోమ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి మాధవి రెడ్డి సోమ నిర్మాతగా, మనోహర్ రెడ్డి మంచురి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ఈ ప్రొడక్షన్ నెం.1 చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్‌ను మేకర్స్ అధికారికంగా ఆవిష్కరించారు. సక్సెస్ ఫుల్ హీరో శ్రీ విష్ణు చేతుల మీదుగా రిలీజ్ చేయించిన 'అమీర్ లోగ్' టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌ను లాంచ్ చేసిన అనంతరం నటుడు శ్రీ విష్ణు టీంకి ఆల్ ది బెస్ట్ తెలిపారు. 'అమీర్ లోగ్' పేరుతో ఉన్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ చూస్తుంటే.. ముగ్గురు స్నేహితుల చుట్టూ తిరిగే ఓ వినోదాత్మకమైన కథ అని తెలుస్తోంది. పోస్టర్‌లో ఛార్మినార్, ఇరానీ చాయ్ అని రాసి ఉన్న బోర్డుని చూస్తుంటే ఈ స్టోరీ అంతా కూడా హైదరాబాద్ నేపథ్యంలోనే సాగనున్నట్టుగా అనిపిస్తోంది.

ఈ చిత్రానికి ఎస్వికె సినిమాటోగ్రఫీని అందిస్తుండగా.. స్మరన్ సాయి సంగీతం అందిస్తున్నారు. రోహిత్ పెనుమత్స ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ పాజిటివ్ ఇంప్రెషన్ ఇవ్వడంతో 'అమీర్ లోగ్' ప్రేక్షకులలో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసింది. ఈ మూవీకి సంబంధించిన ఇతర విషయాల్ని త్వరలోనే ప్రకటించనున్నారు. తారాగణం: ఎంసీ హరి, మనోజ్, శశిధర్, వేదశ్రీ, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయియోగి తదితరులు.

## మిత్రమండలి సెన్సార్ పూర్తి

**యు/ఎ సర్టిఫికెట్ ప్రియదర్శి,** నిహారిక ఎన్ ఎం హీరో హీరోయిన్లుగా విజయేందర్ దర్శకత్వంలో బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీ వాస్ సమర్పణలో సప్తాస్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీ అక్టోబర్ 16న రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన సాంగ్స్, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఇక రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న క్రమంలో సెన్సార్ కార్యక్రమాల్ని కూడా చిత్రయూనిట్ పూర్తి చేసుకుంది. మిత్ర మండలిఆద్యంతం వినోదభరితంగా ఉందని, సమాజంలోని వ్యవస్థల మీద సున్నితంగా విమర్శనాస్త్రాల్ని సంధించారని కొనియాడారు. మిత్ర మండలిని బడ్డీ కామెడీ యాంగిల్‌లో చూపిస్తూనే మంచి సెటైరికల్ మూవీగా తెరకెక్కించారని అభినందించారు. అన్నివర్గాల ప్రేక్షకులు చూడాల్సిన చిత్రమని యు/ఎ సర్టిఫికెట్‌ను జారీ చేశారు. ఆద్యంతం అందరినీ ఆకట్టుకునేలా మిత్ర మండలిని తెరకెక్కించారు. మిత్ర మండలిచిత్రంలో ప్రియదర్శి, నిహారిక ట్రాక్.. విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా కామెడీ హైలెట్ కానుందని అర్థం అవుతోంది. ఇక స్పెషల్ అట్రాక్షన్‌గా వెన్నెల కిషోర్, సత్య, వీటీవీ గణేష్ పాత్రలు ఉండబోతోన్నాయి. అందరినీ సర్ ప్రైజ్ చేసేందుకు బ్రహ్మానందం కూడా కనిపించబోతోన్నారు. పాజిటివ్ బజ్ క్రియేట్ చేసిన ఈ మూవీని అక్టోబర్ 16న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. నటీనటులు : ప్రియదర్శి, నిహారిక ఎన్‌ఎమ్, విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా నటించారు, వీరిలో వెన్నెల కిషోర్, సత్య, విటివి గణేష్‌తదితరులు. సాంకేతిక బృందం:బ్యానర్: సప్తఅశ్వమీడియా వర్క్స్, వైరా




ఎంటర్టైన్మెంట్స్ సమర్పణ బివివర్క్స్ బ్యానర్, బన్నీవాస్, నిర్మాతలు: కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల, సహనిర్మాత: సోమరాజు, పెన్మెట్సా, ఎగ్జిక్యూటివ్ నిర్మాత : రాజీవ్‌కుమార్, రామ సంగీతం: ఆర్‌ఆర్ ధ్రువన్‌సినిమాటోగ్రఫీ : సిద్ధార్థ్ ఎస్జెఎడిటింగ్ పీకే ప్రొడక్షన్ డిజైన్: గాంధీ నడికుడికర్:కాస్ట్యూమ్స్ శిల్ప టంగుటూరు పీఆర్వో : లక్ష్మీమీ వేణుగోపాల్.

## సురేశ్ ప్రొడక్షన్స్ గోదావరి సిరీస్ 'ఆనందలహరి'

సురేశ్ ప్రొడక్షన్స్ ఎస్పిఐ మినీ సగర్వంగా ప్రజెంట్ చేస్తున్న 'ఆనందలహరి' తూర్పు, పశ్చిమ గోదావరి నేపథ్యంలో సాగే హార్ట్ టచ్చింగ్ ఫ్యామిలీ రొమాంటిక్ కామెడీ. ప్రేమ, నవ్వులు కలిపిన ఈ సిరీస్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించబోతోంది.

ఈ సిరీస్‌ను 13వదాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత సాయి వనపల్లి రచన, దర్శకత్వంవహించగా, ప్రవీణ్ ధర్మపురి నిర్మించారు. ఈ అద్భుతమైన ప్రాజెక్ట్‌ని విజనరీ సురేశ్ దగ్గుబాటి బ్యానర్ పై సమర్పిస్తున్నారు. ద్వారాయువ దర్శకులు, రచయితలు, టెక్నీషియన్లకు తమ కథలు, ఆలోచనలను అత్యుత్తమ నాణ్యతతో రూపొందించడానికి అవకాశం కల్పించడం సురేశ్ బాబు లక్ష్యం. రామానాయుడు స్టూడియోస్‌లో ఆధునిక సదుపాయాలతో ఈ కలనునిజంచేస్తోంది. ఆనందలహరిలోఅభిషేక్ బొడ్డేపల్లి, భ్రమరాంబి కాటుటిక ప్రధానపాత్రల్లో నటించారు, జాయ్ సోలమన్ సంగీతాన్ని అందించారు. ఈట్రైలర్‌ఇప్పటికే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. రిఫ్రెషింగ్ టోన్, ప్లజెంట్ విజువల్స్ హ్యూమర్‌తో సిరీస్ కోసం అంచనాలను పెంచింది.

ఈదీపావళికి అక్టోబర్ 17న, ఎహెచ్ఎలో విడుదలకానున్న "ఆనందలహరి"తో గోదావరి కుటుంబాల ఆనందాలు, ఎమోషన్స్‌ని మనసారా ఆస్వాదించడానికి సిద్ధంగా ఉండండి.



12-10Pg5 9_12-10Pg5.qxd 10/11/2025 9:56 PM Page 1



# పప్పు దినుసుల సాగు మరింత పెరగాలి

## పిఎం ధన్‌ధాన్య కృషి యోజనను ప్రారంభించిన ప్రధాని మోడీ

## రైతుల ఆదాయం పెంచేదిశగా చర్యలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే వరి, గోధుమ పంటలతోపాటు ప్రొటీన్ అధికంగా లభించే పప్పుల సాగును మరింత పెంచాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచించారు. ఆయన పీఎం ధన్ ధాన్య కృషి యోజన, మిషన్ ఫర్ ఆత్మనిర్భరత కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, దేశ వికసిత్ భారత్ లక్ష్య అడుగులు వేయడంలో రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను మన దేశంలో పండించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చును తగ్గించి రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్ల కాలంలో వ్యవసాయ రంగానికి రూ. 5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే, తమ ప్రభుత్వం పదేళ్ల కాలంలో రూ. 13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని ఆయన తెలిపారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని మోదీ అన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చామని వెల్లడించారు. గత ప్రభుత్వం దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనుకబడినవిగా ప్రకటించి వదిలేసిందని, తాము అధికారంలోకి వచ్చాక ఆ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలు చేస్తోందని తెలిపారు. వీటన్నింటినీ ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు. వెనుకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు వేయించలేదని, అలాంటి ప్రాంతాలను తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోందని అన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని, పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయని తెలిపారు.



# వయనాడ్ పంటపొలంలో మోడీ ఆకృతిలో సాగుచేసిన రైతు!

**తిరువనంతపురం, అక్టోబరు 11:** ప్రధాని నరేంద్ర మోడీపై తనకున్న అభిమానాన్ని కేరళకు చెందిన ఓ రైతు తయ్యిల్ ప్రసీద్ తన పొలంలో వివిధ రకాల, రంగుల వరి వంగడాలతో మోడీ చిత్రం ఆకృతిలో సాగు చేశారు. 40మీటర్ల పొడవు, 30 మీటర్ల వెడల్పుతో ఉన్న ఈ పొలాన్ని పై నుంచి చూసినప్పుడు అందులో మోడీ చిత్రం ఓ అందమైన పెయింటింగ్‌లా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. దశాబ్దానికి పైగా ఆయన వివిధ ఆకృతుల్లో పంటలను సాగు చేస్తున్నారు. గతంలోనూ బుద్ధుడు, స్వామి వివేకానంద, ఆదియోగి వంటి పలు ఆకృతుల్లో పంటలు పండించినట్లు ప్రసీద్ పేర్కొన్నారు. మొదటిసారి భారతదేశ పటం ఆకృతిలో సాగు చేసినట్లు తెలిపారు. వాస్తవానికి సెప్టెంబర్ 17న ప్రధాని మోదీ 75వ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రధాని చిత్రం ఆకృతిని రూపొందించడానికి ప్రయత్నించినప్పటికీ పంట పెరుగుదల ఆలస్యం కావడంతో మోడీ చిత్రం ఆకృతిలోని సాగు ఇప్పుడు వెలుగులోకి వచ్చిందన్నారు. వివిధ రకాల వరిని పెంచడంతో పాటు తయ్యిల్ ప్రసీద్ దేశంలో దొరికే 350కి పైగా రకాల వరి వంగడాలను సేకరించి బతేరీలో ఓ మ్యూజియం ఏర్పాటు చేశారు. సంప్రదాయ వరి వంగడాలను సంరక్షించడం కోసమే దీనిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2023లో తయ్యిల్ ప్రసీద్ ఉత్తమ రైతుగా నేషనల్ ప్లాంట్ జీనోమ్ అవార్డును పొందారు.



# డబ్లిన్‌లో భారతీయ మహిళపై జాత్యహంకార దూషణలు

**డబ్లిన్, అక్టోబరు 11:** ఐర్లాండ్ రాజధాని డబ్లిన్‌లో నివసిస్తున్న స్వాతి వర్మ అనే భారత యువతికి ఒక భయానక అనుభవం ఎదురైంది. జిమ్ నుంచి ఇంటికి నడిచి వెళ్తున్న ఆమెపై గుర్తు తెలియని మహిళ జాత్యహంకార దూషణలకు పాల్పడింది. ఈనెల 8న జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర దుమారం రేగుతోంది. స్వాతి వర్మ తన ఇంటికి సమీపంలో ఉండగా, డబ్లిన్ సిటీ యూనివర్సిటీ (డీసీయూ) బ్యాడ్జ్ ధరించిన ఒక మహిళ ఆమెను సమీపించింది. దారి అడుగుతుందేమోనని స్వాతి భావించగా ఆమె అనూహ్యంగా నువ్వు ఐర్లాండ్‌కు ఎందుకొచ్చావు, ఇక్కడ ఏం చేస్తున్నావు మీ దేశానికి తిరిగి వెళ్ళిపో అంటూ దురుసుగా ప్రశ్నించడం ప్రారంభించింది. ఈ అనూహ్య పరిణామంతో స్వాతి ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆ మహిళ అక్కడితో ఆగకుండా నీకు వర్క్ వీసా ఉందా అని ప్రశ్నించింది. దానికి స్వాతి బదులిస్తూ అవును, నేను ఇక్కడ ఉచితంగా ఉండటం లేదు. పన్నులు చెల్లిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు నా వంతు సహకారం అందిస్తున్నానని స్పష్టం చేశారు. అయితే, ఆ మహిళ నువ్వు చేసిన అతిపెద్ద తప్పు అదే వెంటనే ఇండియాకు తిరిగి వెళ్లు అని బదులిచ్చింది. ఈ సంభాషణలో కొంత భాగాన్ని స్వాతి తన ఫోన్‌లో రికార్డ్ చేశారు. ఆ వీడియోలో, నువ్వు ఇక్కడ ఇల్లు అద్దెకు తీసుకుని యజమానులకు డబ్బులిస్తున్నావు. వాళ్లకు అధికారం ఇస్తున్నావు. కానీ, నేనే అధికారం, నేనే శక్తిని అంటూ ఆ మహిళ వింతగా మాట్లాడటం వినిపిస్తోంది. ఈ క్రమంలో ఒక బాటసారి కల్పించుకోగా, అతడిపై కూడా ఆమె అదే విధంగా దూషణలకు దిగింది. ఈ దాడితో తాను తీవ్రంగా భయపడ్డానని, షాక్‌కు గురయ్యానని స్వాతి తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పేర్కొన్నారు. తాను సురక్షితంగా ఉండాలన్నదే తన మొదటి ఆలోచన అని తెలిపారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, స్వాతికి భారీగా మద్దతు లభిస్తోంది. ఆమె ధైర్యాన్ని, సంయమనాన్ని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

# ట్రంప్ వయసు 79.. ఆయన గుండెకు 65!



## వైట్‌హౌస్ డాక్టర్లు వెల్లడి

**వాషింగ్టన్, అక్టోబరు 11:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (79) అసాధారణ ఆరోగ్యంతో ఉన్నారని వైట్‌హౌస్ విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టిన అత్యధిక వయసు కలిగిన వ్యక్తిగా ట్రంప్ గుర్తింపు పొందారు. అయితే ఆయన గుండె వయస్సు మాత్రం అతని వయస్సు కన్నా 14 యేళ్లు చిన్నదిగా ఉన్నది వైట్‌హౌస్ వైద్యవర్గాలు పేర్కొన్నాయి. గత జనవరిలో వైట్‌హౌస్‌లో తిరిగి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన 79 యేళ్ల ట్రంప్ తన పరిపాలనలో వినూత్న మార్పులు తీసుకువచ్చారు. 'ట్రంప్ అసాధారణ ఆరోగ్యంతో ఉన్నారు. అతని గుండె ఎంతో చక్కగా పనిచేస్తున్నదని ట్రంప్ వ్యక్తిగత వైద్యుడు సీన్ బార్బబెల్లా తెలిపారు. ఈ విషయాన్ని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మీడియాకు వెల్లడించారు. ట్రంప్ తన అంతర్జాతీయ ప్రయాణానికి ముందుగా కోవిడ్-19 బూస్టర్ టీకాలు తీసుకోవడంతో పాటు పలు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. మంచి రోగనిరోధక శక్తి పొందారని కరోలిన్ లీవిట్ తెలిపారు. ట్రంప్ గుండె పని తీరు అతనికన్నా 14 యేళ్ల చిన్న వయసులో అంటే 65 యేళ్ల వయసులో ఉన్న గుండె మాదిరిగా చురుకుగా పని చేస్తున్నదన్నారు. ట్రంప్ ఆరోగ్యంపై యేడాదిగా పలు వార్తలు వెలువడుతున్నాయి. 2024 ఎన్నికల సమయంలో నాటి అధ్యక్షుడు జో బైడెన్ వయసు, ఆరోగ్యంపై అప్పటి ప్రత్యర్థి ట్రంప్ పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ నేపథ్యంలో బైడెన్ అధ్యక్ష పోటీ నుంచి తప్పుకున్నారు. ఆ సమయంలో ట్రంప్ తాను ఆరోగ్యంపరంగా ఫిట్‌గా ఉన్నానని ప్రకటించుకున్నారు. తాజాగా ట్రంప్ మేరీల్యాండ్‌లోని బెథెస్డాలోని వాల్టర్ రీడ్ నేషనల్ మిలిటరీ మెడికల్ సెంటర్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆరు నెలల తర్వాత ట్రంప్ చేయించుకున్న వైద్య పరీక్షల్లో కొలెస్ట్రాల్‌నియంత్రణలో ఉందని వెల్లడయ్యింది. గత జూలైలో అధ్యక్షుడు ట్రంప్ తన కాళ్ల దిగువ భాగంలో వాపు, కుడి చేతిలో గాయాల సమస్యలను ఎదుర్కొంటున్నట్లు వైట్‌హౌస్ వెల్లడించింది. దీనికి సంబంధించిన ఫొటోలు కూడా అప్పట్లో దర్శనమిచ్చాయి. ఈ సమయంలో వ్యక్తిగత వైద్యుడు సీన్‌బార్బబెల్లా మాట్లాడుతూ 70 యేళ్లు పైబడిన వారిలో కాళ్లలో వాపు కనిపించడం సాధారణమైన స్థితి అని తెలిపారు. అలాగే తరచూ కరచాలనం చేయడం, ఆస్పిరిన్ వాడకం కారణంగా ట్రంప్ చేతికి గాయాలు కనిపిస్తున్నాయని తెలిపారు. 2020లో ట్రంప్ తన మొదటి పదవీ కాలంలో కోవిడ్-19 బారిన పడి కోలుకున్నారు.


# తేజస్వి యాదవ్‌కే ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రజల ఓటు!



**పాట్నా, అక్టోబరు 11:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న కొద్దీ రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. తాజాగా వెలువడిన సీ ఓటర్ ఒపీనియన్ పోల్ ఫలితాలు ఈ ఉత్కంఠను మరింత పెంచాయి. ఈ సర్వే ప్రకారం, అధికార బీజేపీజేడీయూ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 40 శాతం అవకాశాలు ఉన్నాయని తేలింది. అయితే, ముఖ్యమంత్రి అభ్యర్థిగా మాత్రం ఆర్జేడీ యువనేత తేజస్వి యాదవ్‌కే ప్రజలు పట్టం కట్టారు. సీ ఓటర్ సర్వే అంచనాల ప్రకారం ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ కూటమి 38.3 శాతం ఓట్లతో ఎన్డీఏకు గట్టి పోటీ ఇస్తోంది. మరోవైపు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్ పార్టీ కూడా 13.3 శాతం మద్దతుతో మూడో స్థానంలో నిలిచి కీలక పాత్ర పోషించనుంది. కూటముల వారీగా ఫలితాలు ఇలా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రిగా ఎవరిని చూడాలనుకుంటున్నారనే ప్రశ్నకు భిన్నమైన సమాధానాలు వచ్చాయి. ఏకంగా 36.5 శాతం మంది ప్రజలు తేజస్వి యాదవ్‌కు మద్దతు తెలిపారు. ఆ తర్వాత 23.2 శాతంతో ప్రశాంత్ కిశోర్ రెండో స్థానంలో నిలవగా, ప్రస్తుత ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కేవలం 15.9 శాతం మద్దతుతో మూడో స్థానానికి పరిమితం కావడం గమనార్హం. ఎన్నికల తేదీలు సమీపిస్తున్నా, రెండు ప్రధాన కూటముల్లోనూ సీట్ల పంపకాలపై ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. ఎన్డీఏలో జేడీయూ 102, బీజేపీ 101 స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) 45 సీట్లు డిమాండ్ చేస్తుండటంతో చర్చలు కొలిక్కి రావడం లేదు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పాట్నా చేరుకుని నేతలతో సమావేశమయ్యారు. ఇక విపక్ష మహాఘట్‌బంధన్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఆర్జేడీ 135 నుంచి 140 స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తుండగా, మిత్రపక్షమైన కాంగ్రెస్‌కు 50నుంచి 52 సీట్లు ఆఫర్ చేసింది. అయితే, కాంగ్రెస్ 70 సీట్లు కావాలని పట్టుబడుతోంది. గత ఎన్నికల్లో 70 స్థానాల్లో పోటీ చేసి కేవలం 19 సీట్లే గెలుచుకున్న నేపథ్యంలో, ఈసారి కాంగ్రెస్ డిమాండ్‌కు ఆర్జేడీ తలొగ్గడం లేదు. సీపీఐ (ఎంఎల్) కూడా తమకు కేటాయించిన సీట్లపై అసంతృప్తితో ఉన్నట్టు సమాచారం. బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్టు ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. నవంబర్ 6న తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు. ఈ నేపథ్యంలో, త్వరలో సీట్ల సర్దుబాట్లు పూర్తి చేసుకుని అభ్యర్థులను ప్రకటించేందుకు పార్టీలు కసరత్తు ముమ్మరం చేశాయి.

# కరూర్ బాధిత కుటుంబాలకు 17న విజయ్ పరామర్శ

## ప్రత్యేక వేదిక వద్ద వారితో సమావేశం



**చెన్నై, అక్టోబరు 11:** టివికె పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో విజయ్ భారీ భద్రత నడుమ బాధిత కుటుంబాలను కలవనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. బాధిత కుటుంబాలను వారి ఇళ్ల వద్ద కాకుండా ఓ ప్రత్యేక వేదికలో ఈ నెల 17న పరామర్శించనున్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే వేదికకు సంబంధించిన వివరాలు ఇంకా వెల్లడించలేదు. విజయ్ బాధితులను కలిసే సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ భద్రతను ఏర్పాటు చేయాలని టివికె పార్టీ విజ్ఞప్తి చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ధృవీకరించారు. ఈ కార్యక్రమానికి పరిమిత సంఖ్యలో మాత్రమే మీడియాను అనుమతిస్తామని తెలిపారు. తిరుచ్చి విమానాశ్రయం నుంచి కరూర్‌లోని సమావేశ వేదిక వద్దకు విజయ్ చేరుకునే వరకు దారిలో ఎక్కడా జనం గుమిగూడకుండా విమానాశ్రయ, ట్రాఫిక్ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు వెల్లడించారు. కరూర్‌లోని వేదిక నుంచి ఒక కిలోమీటరు మేర ప్రజలెవరూ రాకుండా చర్యలు తీసుకోవాలని పార్టీ వర్గాలు కోరినట్లు తెలిపారు. కేవలం బాధిత కుటుంబ సభ్యులకు మాత్రమే వేదిక వద్దకు ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు. కరూర్‌లో విజయ్ నిర్వహించిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాట దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనకు సంబంధించి టివికెకు సంబంధించిన కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ విజయ్ పార్టీ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. దీన్ని తొలుత వ్యతిరేకించిన న్యాయస్థానం ఆ తర్వాత సిట్ దర్యాప్తుకు ఆదేశించింది. మరోవైపు ప్రామాణిక నిర్వహణ విధాన నిబంధనలు రూపొందించేవరకు హైవేలపై ఏ రాజకీయ పార్టీ సభలకు పోలీసులు అనుమతివ్వరని తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది.

# దగ్గుమందు మరణాలకు అధికారుల నిర్లక్ష్యమే కారణం: వెల్లడించిన కేంద్రం



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** దగ్గుమందు మరణాలకు తమిళనాడు అధికారుల నిర్లక్ష్యమే కారణమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ కంపెనీని ఇప్పటివరకు వారు ఒక్కసారి కూడా తనిఖీ చేయ లేదన్నాయి. దర్యాప్తులో భాగంగా కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ పలు వైఫల్యాలను గుర్తించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. కోల్డ్‌రిఫ్ దగ్గుమందు వద్ద మధ్యప్రదేశ్‌లో 20 మందికిపైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దగ్గుమందును తమిళనాడులోని కాంచీ పురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా సిరప్‌లో 48.6శాతం డైఇథైలిన్ గ్లైకాల్ ఉందని తేలింది. ఇది అత్యంత విషపూ రితమైనదిగా అధికారులు పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ తన దర్యాప్తులో పలు లోపాలను గుర్తించినట్లు సమాచారం.

# సంక్షిప్తంగా..

## పోలీసు శిక్షణా కేంద్రంపై ఆత్మాహుతి దాడి: ఏడుగురు మృతి



**ఇస్లామాబాద్, అక్టోబరు 11:** దాయాది పాకిస్థాన్‌లో ఉగ్రమూక మరోసారి రెచ్చిపోయింది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని ఓ పోలీసు శిక్షణా కేంద్రంపై ఆత్మాహుతి దాడికి పాల్పడింది. ఈ దాడిలో ఏడుగురు పోలీసులు మరణించారు. దాడి తర్వాత అక్కడ కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. డేరా ఇస్మాయిల్ ఖాన్ జిల్లాలోని రట్టా కులాచి పోలీసు శిక్షణా పాఠశాలపై ఉగ్రవాదులు శుక్రవారం రాత్రి ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. పేలుడు పదార్థాలు నిండిన ట్రక్కు శిక్షణ పాఠశాల ప్రధాన ద్వారాన్ని ఢీకొట్టింది. ఈ దాడిలో ఏడుగురు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దాడికి ప్రతీకారంగా పోలీసులు ఆప్రాంతంలో కాల్పులు జరిపారు. ఈ ప్రతీకార కాల్పుల్లో తొలుత ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. అయితే, ఆ ప్రాంతంలో మరింత మంది ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న అనుమానంతో దాదాపు 5 గంటల పాటు భద్రతా సిబ్బంది ఆపరేషన్ చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో మరో ముగ్గురు ఉగ్రవాదులు మరణించారు. ఇక ఈ ఘటనలో 13 మంది పోలీసులు కూడా గాయపడ్డారు.

## లాహోర్‌లో అల్లర్లు:11 మంది మృతి



**ఇస్లామాబాద్, అక్టోబరు 11:**గాజాలో మరణాలు, ట్రంప్ శాంతి ప్రణాళికను నిరసిస్తూ తెహ్రీక్-ఇ-లబైక్ పాకిస్థాన్ (టిఎల్‌పి) కార్యకర్తలు గురువారంనుంచి పాకిస్థాలోని పలు ప్రాంతాల్లో ఆందోళనలు కొన సాగిస్తున్నారు. ఈ అల్లర్లలో పంజాబ్ పోలీసులు తమ 11 మంది కార్యకర్తలను హత్య చేసినట్లు ఆపార్టీ చీఫ్ సాద్‌రిజ్వి ఆరోపించారు. ఘర్షణల సమయంలో 24 మందికిపైగా కార్యకర్తలు గాయపడినట్లు పేర్కొన్నారు. వారిని ఆస్పత్రులకు తీసుకువెళ్తే వైద్యం చేయడానికి కూడా అక్కడి వైద్యులు నిరాకరిం చారన్నారు. తమ పార్టీ కార్యకర్తలపై పోలీసులు ఉద్దేశపూర్వకంగానే దాడులు చేస్తున్నారని సాద్ రిజ్వి ఆరోపించారు. శాంతియుతంగా చేపట్టిన నిరసనలను హింసాత్మకంగా అణచివేయాలని చూస్తున్నారన్నారు. ఎవరి ఆదేశాలతో తమపై కాల్పులు జరుపుతున్నారని పోలీసులను ప్రశ్నించారు. తన నివాసంపై దాడిచేసి తన తల్లిని, భార్యా పిల్లలను అదుపులోకి తీసుకున్నారని మండిపడ్డారు. గాజాలో మరణాలు, ట్రంప్ శాంతి ప్రణాళికను నిరసిస్తూ తెహ్రీక్-ఇ-లబైక్ పాకిస్థాన్ కార్యకర్తలు గురువారం పాక్‌లోని పలు ప్రాంతాల్లో నిరసనలు చేపట్టారు.

## అమెరికాలోని టెన్నెస్సీలో భారీ పేలుడు: 19 మంది గల్లంతు



**వాషింగ్టన్, అక్టోబరు 11:** అమెరికాలోని టెన్నసీ రాష్ట్రంలో భారీ పేలుడు సంభవించింది. స్థానిక మిలిటరీ యుద్ధ సామగ్రి ప్లాంట్‌లో ఒక్కసారిగా భారీపేలుడు జరగగా 19మందివరకు గల్లంతైనట్లు సమాచారం. పేలుడు దాటికి సమీపంలోని కార్లు చెల్లాచెదురయ్యాయి. చాలా కార్లు మంటల్లో దగ్ధమయ్యాయి. దీంతో ఆఅటవీప్రాంతమంతా దట్టంగా పొగ వ్యాపించింది. స్థానిక అక్యురేట్ ఎనర్జెటిక్‌సిస్టమ్స్ (ఎఇఎస్)అనే కంపెనీ ప్రాంగణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. భారీపేలుడు జరిగినసమయంలో ఫ్యాక్టరీలో 19మంది కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. ప్రమాదతీవ్రతకు వారంతా గల్లంతయ్యారు. వీరిలో చాలా మంది చనిపోయి ఉంటారని భావిస్తున్నారు.

## నా తలరాత నాకు తెలుసు: డికె శివకుమార్



**బెంగళూరు, అక్టోబరు 11:** కర్ణాటకలో కొంతకాలంగా సిఎం మార్పుపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది చివర్లో ముఖ్యమంత్రి మార్పు ఉండవచ్చన్న కథనాలపై శనివారం డిప్యూటీ సిఎం డికె శివకుమార్ స్పందించారు. తనకేంతొందరలేదని, తన తలరాత ఏంటో తనకు తెలుసునని వ్యాఖ్యానించారు. కొన్ని మీడియా సంస్థలు వాస్తవాలను వక్రీకరిస్తున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ముఖ్యమంత్రి పదవి చేపట్టాలనే ఆశ తన కు ఉందనేలా పరోక్షంగాబదులిచ్చారు. కర్ణాటక ప్రభుత్వంలో ప్రస్తుతం రెండున్నరేళ్లు పూర్తి చేసుకున్న 50శాతంమంది మంత్రులను తొలగించి, కొత్తవారికి అవకాశం ఇస్తారన్న కథనాలు వినిపిస్తున్నాయి.

## ఉత్తరకొరియాలో 'హాస్వాంగ్ 20' క్షిపణి ప్రదర్శన

**ప్యాంగ్యాంగ్, అక్టోబరు 11:** అంతర్జాతీయంగా తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నప్పటికీ తన సైనిక శక్తిని ప్రదర్శించడంలో ఉత్తర కొరియా వెనక్కి తగ్గడం లేదు. రష్యా, చైనా వంటి అగ్రరాజ్యాల మద్దతుతో మరింత ధీమాగా కనిపిస్తున్న ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్, తాజాగా అత్యంత శక్తిమంతమైన ఆయుధాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు. అధికార వర్కర్స్ పార్టీ 80వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్యాంగ్యాంగ్‌లో భారీ స్థాయిలో నిర్వహించిన సైనిక కవాతులో ఈ ఆయుధ ప్రదర్శన చోటుచేసుకుంది. ఈ కార్యక్రమానికి రష్యా, చైనాలకు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధులు హాజరుకావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భారీ సైనిక కవాతులో 'హ్వాసోంగ్20' అనే సరికొత్త ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని (ఐసీబీఎం) ఉత్తర కొరియా ప్రదర్శించింది.

# ముత్తాకి ప్రెస్‌మీట్‌కు అనుమతిలేని మహిళలు!

## తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేసిన మహిళా జర్నలిస్టులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తఖీ ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ సమావేశానికి మహిళా జర్నలిస్టులను అనుమతించకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ ఘటనపై పెద్ద ఎత్తున దుమారం రేగడంతో భారత ప్రభుత్వం తాజాగా స్పందించింది. ఈ ప్రెస్ మీట్ నిర్వహణలో తమకు ఎలాంటి పాత్ర లేదని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఢిల్లీలోని ఆఫ్ఘన్ రాయబార కార్యాలయంలో ఈ మీడియా సమావేశం జరిగింది. అయితే, దీనికి మహిళా జర్నలిస్టులెవరినీ అనుమతించలేదు. కొంతమంది మహిళా రిపోర్టర్లను లోపలికి రాకుండా అడ్డుకున్నారని కూడా వార్తలు వచ్చాయి. దీంతో పలువురు జర్నలిస్టులు సోషల్ మీడియా వేదికగా తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. తామంతా నిబంధనల ప్రకారం డ్రెస్ కోడ్ పాటించినా అనుమతించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివాదంపై భారత విదేశాంగ శాఖ వివరణనిచ్చింది. ముంబైలోని ఆఫ్ఘన్ కాన్సుల్ జనరల్ కార్యాలయం నుంచి ఢిల్లీలోని కొందరు జర్నలిస్టులను ఎంపిక చేసి ఆహ్వానాలు పంపారని తెలిపింది. ఆఫ్ఘన్ రాయబార కార్యాలయ ప్రాంగణం భారత ప్రభుత్వ పరిధిలోకి రాదని స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఘటన రాజకీయ రంగు పులుముకుంది. మహిళా జర్నలిస్టులను అవమానించడంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రతిపక్షాలు ప్రశ్నించాయి. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీవాద్రా ఈ విషయంపై స్పందిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశానికి గర్వకారణమైన మహిళలకు ఇలాంటి అవమానం జరగడం దారుణమని ఆమె అన్నారు. పర్యటనలో భాగంగా ఆఫ్ఘన్ మంత్రి ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమయ్యారు. వాణిజ్యం, అభివృద్ధి సహకారం వంటి అంశాలపై చర్చించారు. అయితే, ఆ తర్వాత జరిగిన మీడియా సమావేశానికి మాత్రం చాలా మంది జర్నలిస్టులకు సమాచారం ఇవ్వలేదు. కేవలం 1516 మందిని మాత్రమే ముంబై కాన్సులేట్‌కు చెందిన తాలిబన్ అధికారి ఇక్రముద్దీన్ కామిల్ స్వయంగా ఫోన్ చేసి పిలిచినట్లు తెలిసింది. ఇలా కొందరినే ఎంపిక చేసి పిలవడం, మహిళలను పూర్తిగా దూరం పెట్టడం పత్రికా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆఫ్ఘనిస్థాన్‌లో మహిళలపై తాలిబన్ల కఠిన ఆంక్షల నేపథ్యంలో ఢిల్లీలో జరిగిన ఈ ఘటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# కాల్పుల విరమణ అమలుకు వచ్చిందన్న ఇజ్రాయెల్ మిలటరీ

**టెల్‌అవీవ్, అక్టోబరు 10 :** ఇజ్రాయెల్‌హమాస్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం శుక్రవారం నుంచి అమలులోకి వచ్చినట్టు ఇజ్రాయెల్ మిలిటరీ ప్రకటించింది. చర్చల్లో పేర్కొన్న విధంగా మోహరించిన తమ దళాలు వెనుదిరుగుతున్నట్టు ఐడీఈ ఎక్స్‌లో తెలిపింది. కాగా, సదరన్ కమాండ్‌లో మోహరించిన ఐడీఈ దళాలు మాత్రం కొనసాగుతూ ఏదైనా ముప్పు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటాయని పేర్కొంది. ఇజ్రాయెల్ దాడులతో స్వస్థలాలను వీడిన పాలస్తీనీయులు తిరిగి వెనక్కి వస్తున్నారు. ఒప్పందంలో భాగంగా హమాస్‌కు 72 గంటల కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఆ డెడ్‌లైన్ లోగా హమాస్ తన వద్ద ఉన్న బందీలందరినీ ఇజ్రాయెల్‌కు అప్పగించాల్సి ఉంది. ప్రస్తుతం ఐడీఈ దళాల ఆధీనంలో 53 శాతం గాజా ప్రాంతం ఉంది. కాగా, హమాస్ చేతిలో ఉన్న బందీలందరూ సజీవంగానే ఉన్నారని భావిస్తున్నామని, వారిని సోమవారం మధ్యాహ్నం 12 గంటలలోగా అప్పగించాల్సి ఉందని ఇజ్రాయెల్ అధికారి పేర్కొన్నారు. ఇంతకు ముందు జరిగిన అప్పగింత రెడ్‌క్రాస్ చేతుల మీదుగా జరిగింది. ఒప్పందంలో భాగంగా 28 మంది బందీల మృతదేహాలను కూడా అప్పగించాల్సి ఉంది. అయితే దీనిని ఎప్పుడు చేస్తారన్న దానిపై స్పష్టత లేదు. అలాగే ఇజ్రాయెల్ జైళ్లలో జీవిత ఖైదును అనుభవిస్తున్న 250 మంది పాలస్తీనావాసులు, గాజా నుంచి 1700 మంది ఖైదీలను కూడా విడుదల చేయాల్సి ఉంది.

# అమేథిలో రాహుల్‌కు ఎదురైనట్లే రఘోపూర్‌లో తేజస్వికి తప్పదు

## జన్‌సురాజ్ పార్టీ అధినేత జోస్యం

**పాట్నా, అక్టోబరు 11:** కాంగ్రెస్ కంచుకోట అమేథీలో 2019లో రాహుల్ గాంధీకి ఎదురైన పరాభవం లాంటిదే, రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌కు కూడా తప్పదని జన్‌సురాజ్ పార్టీ అధినేత, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తేజస్వీ ప్రాతినిధ్యం వహిస్తున్న రఘోపూర్ నియోజకవర్గంలోనే ఈ ఎన్నికల్లో ఆయన అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని జోస్యం చెప్పారు. పాట్నాలోని రఘోపూర్‌లో తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రశాంత్ కిశోర్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్‌కు 15 ఏళ్లుగా కంచుకోటగా ఉన్న అమేథీలో రాహుల్ గాంధీ, బీజేపీ నేత స్మృతి ఇరానీ చేతిలో అవమానకర రీతిలో ఓడిపోయారు. ఇప్పుడు ఆర్జేడీకి, తేజస్వీ యాదవ్‌కు కూడా అదే గతి పడుతుందని స్పష్టం చేశారు. రఘోపూర్ నియోజకవర్గం దశాబ్దాలుగా లాలూ కుటుంబం ఆధిపత్యంలోఉందని ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. 1995, 2000లలో లాలూ ప్రసాద్ యాదవ్, 2005లో రబ్రీ దేవి, ఆ తర్వాత 2015, 2020లలో తేజస్వీ యాదవ్ ఇక్కడి నుంచే గెలిచారని గుర్తు చేశారు.


# అడవిపందులను చంపి తినేందుకు కేంద్రం అనుమతించాలి

## కేరళ మంత్రి ప్రసాద్ సంచలన వ్యాఖ్యలు



**తిరువనంతపురం, అక్టోబరు 11:** అడవి పందులు పంట పొలాలను నాశనం చేస్తున్నాయని, వాటి నుంచి పంటలను కాపాడాలని తన వద్దకు వచ్చిన గ్రామస్తులకు ఒక మంత్రి ఇచ్చిన సమాధానం వారిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఆ అడవి పందులను చంపి తినడమే మార్గమని, మరో మార్గంలేదని ఆయన సూచించడంతో గ్రామస్తులు కంగుతిన్నారు. కేరళలోని పాలమేల్ గ్రామ పంచాయతీ నిర్వహించిన ఒక కార్యక్రమంలో కేరళ వ్యవసాయ మంత్రి పి.ప్రసాద్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో పంట పొలాలలో అడవి పందుల సమస్యను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రజలు కోరారు. స్పందించినమంత్రి, వాటిని చంపడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించదన్నారు. కానీ, పంట నష్టాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే అడవి పందులను చంపడమే మార్గమని అన్నారు. అడవిపందులను చంపి తినేందుకు కేంద్రం ప్రజలకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా అడవి పందుల సమస్యను వేగంగా పరిష్కరించి పంటలను కాపాడుకోగలమని అన్నారు.

# వికలాంగురాలిపై అత్యాచారం..నిందితుడి అరెస్టు



**కోల్‌కత్తా, అక్టోబరు 11:** పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో తాజాగా మరో వైద్య విద్యార్థినిపై అత్యాచారం జరిగిన ఘటన నుంచి తేరుకోకముందే ఇంకో ఘోరం చోటుచేసుకుంది. బెంగాల్ రాజధాని కోల్‌కతాలో వికలాంగు రాలిపై ఓ యువకుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. పోర్ట్ డివిజన్లోని నైదాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. బాధితురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలించారు. శనివారం ఉదయం నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. అయితే నిందితుడి వివరాలను వెల్లడించేందుకు పోలీసులు నిరాకరించారు. అతడిని కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు. కాగా, గతంలో ఆర్జీకర్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్‌లో వైద్యవిద్యార్థినిపై అత్యా చారం, హత్యఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఆ ఘటన తాలూకూ చేదు జ్ఞాపకాలను మరువకముందే తాజాగా ఒకే రోజు రెండు జరిగాయి. ఒకటి వికలాంగురాలిపై అత్యాచారం కాగా, మరొకటి ఒడిశా నుంచి వచ్చిన వైద్యవిద్యార్థినిపై అత్యాచారం. రెండో ఘటనపై కూడా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

12-10pg6exHMNWJQE 10TH_12-10pg6exHMNWJQE.qxd 10/11/2025 11:37 PM Page 1



# అన్నపర్రు బిసి హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య స్థితిని తెలుసుకున్న సిఎం చంద్రబాబు

## ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకోవాలని ఆదేశం

**విజయవాడ, అక్టోబర్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం అన్నపర్రు బీసీ బాలుర హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై మంత్రి సవిత, అధికారులతో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారు. విద్యార్థుల అనారోగ్య కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గుంటూరు జనరల్ ఆస్పత్రిలో 24 మంది విద్యార్థులు ఉన్నారని.. వీరిలో ఒక విద్యార్థికి ఇతర అనారోగ్య సమస్యలు కూడా ఉండటంతో ఏయిమ్స్‌లో ఉంచి ప్రత్యేక వైద్యం అందిస్తున్నట్టు సీఎంకు అధికారులు వివరించారు. పెదనందిపాడు వైద్య శిబిరంలో చికిత్స పొందిన వారిలో ఇద్దరు మినహా అందరిని డిశ్చార్జ్ చేశామని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని సీఎం అడిగారు. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని మంత్రి తెలిపారు. ఏయిమ్స్‌లో ఉన్న ఓ విద్యార్థికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని... అయితే నిపుణుల సూచనలతో ఆ విద్యార్థిని మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రి తరలించినట్టు అధికారులు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పూర్తిగా మెరుగైన తర్వాతే ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్నపర్రు హాస్టల్లోని సౌకర్యాలు, ఆహారంలో నాణ్యత, మంచి నీటి సరఫరా వంటి అంశాలపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం అన్నపర్రు గ్రామంలో సహా హాస్టల్లో శానిటేషన్ కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి సవిత తెలిపారు. ఫుడ్ పాయిజన్ వల్ల ఈ ఘటన జరిగిందని వైద్యులు ప్రాథమికంగా చెప్పారని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. నీటి, ఆహార నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబుకు పంపామని మంత్రి సవిత సీఎం దృష్టికి తెచ్చారు. ఆస్పత్రిలో ఉన్న విద్యార్థుల పరిస్థితిని తనకు ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేయాలని మంత్రి, అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆస్పత్రిలో ఉన్న విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేలా తాము చర్యలు తీసుకుంటున్నామని సీఎం భరోసా ఇచ్చారు.



# తిరుపతిలో ప్రమాదకరంగా గరుడవారధి

## - కనీస రక్షణచర్యలు తీసుకోని అధికారులు

**తిరుపతి,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** యాత్రా స్థలంగా ఖ్యాతిగడించిన తిరుపతినగరంలోని గరుడవారధిపై ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వరుసగా జరుగుతున్న ప్రమాదాలకు కారణాలను కనిపెట్టడంలో స్మార్ట్‌సిటీ అధికారులుగానీ, పోలీసు అధికారులుగానీ అక్కడ రక్షణ చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు. తిరుచానూరుమార్గంలోని మార్కెట్‌యార్డు సమీపంలోనుండి తిరుమలకు వెళ్ళే మార్గంలో కపిలతీర్థం కూడలి సమీపం వరకు ఉన్న గరుడ వారధి ఫ్లయిఓవర్‌పై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు అదే ప్రాంతంలో 50వరకు ప్రమాదాలు జరగ్గా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం నాటి ఘటనను పరిశీలిస్తే చంద్రగిరి మండలం కందులవారిపల్లికి చెందిన కనిష్క(22),కొట్టాలకు చెందిన వాస్తవ్ నమినేని(19) ఇంజనీరింగ్ విద్యార్థులు బుల్లెట్‌ను నడుపుతూ అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొన్నారు. వారధిపై నుండి 30అడుగుల క్రిందపడటంతో సంఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయవిదారకఘటనతో పోలీసులు కలవరపడింది. తిరుమలకు దేశం నలువైపుల నుండి వస్తున్న యాత్రికులు నగరంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, ఇబ్బందులు లేకుండా గరుడవారధిపై యాత్రికులు సాఫీగా సాగిపోయే వీలుంది. అయితే ఈ వారధిపై అమితమైన వేగంతో వాహనాలు వచ్చి ప్రమాదాలకు గురవుతున్నాయి. రాత్రి వేళల్లో వాహనాలు నడిపే సమయంలో అవగాహన లేకపోవడం, అతివేగం వివరకు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. అలాగే తిరుపతి ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని శ్రీనివాసం నుండి కపిలతీర్థం మార్గంవరకు ఉన్న ఈ వారధిపై కూడా తరచూ వాహనాలు వేగంతో దూసుకెళ్ళి అదుపుతప్పి బోల్తాపడటం, ద్విచక్రవాహన దారులు క్షతగాత్రులవటం, కార్లు ఢీకొనడం వంటివి జరుగుతున్నాయి. అయినా గరుడ వారధిపై ప్రమాదాల నియంత్రణకు పోలీసులను నియమించడం చేయాల్సి ఉన్నా ఆ దిశగా ఆలోచన కూడా లేకపోతున్నారు. దీంతో తరచూ తిరుమలకు ప్రముఖులు ఎవరైనా వచ్చిన సమయాల్లో వారధిపై రాకపోకలు నిలుపుదలచేస్తున్నారు. అంతేతప్ప జెట్‌వేగంతో దూసుకెళుతున్న వాహనదారులను పట్టుకుని అవగాహన కల్పించడంలో విఫలమయ్యారు. తిరుపతిలో గరుడవారధికి ఇరువైపులా సేఫ్టీరైలింగ్స్, స్పీడ్ లిమిట్ కెమెరా గన్స్ ఏర్పాటు అవసరం ఎంతైనా ఉంది. ప్రమాదాలను నివారించడానికి ఇవి తక్షణం ఏర్పాటు చేయాలని పలువురు నిపుణులు సూచిస్తున్నారు. గరుడవారధిపై నిబంధనలు పాటించేలా, వేగనియంత్రణ చేయాలని కాంట్రాక్టర్ నవీన్‌కుమార్‌రెడ్డి కోరారు. అంతేగాక వారధిపై సిసికెమెరాలు ఏర్పాటుఅవసరం ఉంది.

# రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో జగ్గయ్యపేట స్విమ్మర్ల ప్రభంజనం

## 38 స్వర్ణపతకాలు, 17 రజిత పతకాలు, 9 కాంస్య పతకాలు కైవసం చేసుకున్న క్రీడాకారులు



రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో అత్యంత ప్రతిభతో అత్యధిక పతకాలను కైవశం చేసుకున్న జగ్గయ్యపేట స్విమ్మర్స్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త** రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ టోర్నమెంట్స్‌లో మరోకసారి ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట స్విమ్మర్లు ప్రతిభ ప్రదర్శించి అత్యధికంగా 64 పతకాలు కొల్లగొట్టారు. గుంటూరులో ఆదివారం రాత్రి పొద్దుపోయే వరకు జరిగిన 8వ మాస్టర్స్ స్విమ్మింగ్ చాంపియన్ షిప్ (ఇంటర్ డిస్ట్రిక్ట్ మాస్టర్స్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్)-2025 పోటీల్లో దివంగత జిడిఎంఎస్‌ఏ అధ్యక్షులు కెప శ్రీకాంత్‌రెడ్డి స్మృతికి అంకితం చేస్తూ ఏపిఎంఎస్‌ఏ అధ్యక్షులు ఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో అత్యంత ప్రతిభతో ఎన్‌టిఆర్ జిల్లా క్రీడాకారులు చాంపియన్‌షిప్‌ను కైవశం చేసుకున్నారు. ఆర్గనైజర్ యుగంధర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఎంపి శ్రీకృష్ణదేవరాయలు ఉదయం ఈపోటీలను ప్రారంభించగా రాత్రి జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ చీఫ్ జస్టిస్ ఎస్ హరినాథ్ విజేతలకు పతకాలు, సర్టిఫికెట్లు బహూకరించారు. ఈపోటీల్లో 11 మంది మహిళలు, 9 మంది పురుషులుపాల్గొని మొత్తం 64 పతకాలు కొల్లగొట్టి విజయదుందుభి మ్రోగించారు. 38 స్వర్ణపతకాలు, 17 రజిత పతకాలు, 9 కాంశ్య పతకాలు సాధించారు. డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు పురుషులకు, యువకోచ్ పి సందీప్ యువకులకు శిక్షణ ఇవ్వగా పాండురంగారావు సతీమణి స్టేట్ విన్నర్ లక్ష్మీ మహిళలకు శిక్షణిచ్చి వారు సైతం విజయకేతనం ఎగురవేసేందుకు విశేష పరిశ్రమచేశారు. అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, టోర్ని మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్ విజేతల వివరాలను పత్రికలకు వెల్లడించారు. పోటీల్లో వయసుల వారి కేటగిరిలో, నాలుగు రకాల పోటీల్లో కస్తాల ఏసుమణి (+65) 4 సర్ణపతకాలు, భోగిరెడ్డి వనజాగలక్ష్మి (+60) 4 స్వర్ణపతకాలు, జంపాని శారద (+60), కోచ్ పొట్టాబత్తిన లక్ష్మి (+55) 4 స్వర్ణపతకాలు, అలాగే యలదండి ఉమామహేశ్వరి (+55) 1 స్వర్ణం, 2 రజితాలు, ఏనుగుల సీతరావమ్మ (+50) 4 స్వర్ణపతకాలు, యన్నాకుల ఉషారాణి (+50) 2 స్వర్ణం, 3 రజితాలు, కూరపాటి సరితాదేవి (+40) 1 స్వర్ణం, 1 రజితం, 2 కాంస్యం, తుమ్మడపు నాగమణి (+45) 4 స్వర్ణపతకాలు, చిట్టిప్రోలు రాధ (+45) 1 స్వర్ణం, 2 రజితం, ఎండ్ల వెంకట్రావమ్మ (+40) 1 స్వర్ణం, 2 రజితాలు, గంజి మోహన్‌రావు (+70) 3 స్వర్ణం, 1 రజితం, యన్నాకుల రాంబాబు (+55) 1 స్వర్ణం, 1 రజితం,1 కాంస్యం, డాక్టర్ సామినేని దీపక్ (+45) 2 రజితం, కూచిపూడి శ్రీనివాస్ (+45) 2 రజితం, కొండ అశ్విని ప్రసాద్ (+35) 1 స్వర్ణం, 2 రజితం, కోజ గోపి (+30) 2 స్వర్ణం, 1 రజితం, 1 కాంస్యం, దిడ్డి కృష్ణ (+50) 1 రజితం, 2 కాంస్యం, గుంటుపల్లి సాయిభరత్ (+25) 1 స్వర్ణం, 2 రజిత పతకాలు సాధించారు. అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు స్విమ్మర్లకు ప్రయాణ సౌకర్యాలను సొంత ఖర్చుతో ఏర్పాటుచేశారు. కాగా విజేతలను జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, మాజీవిప్ సామినేని ఉదయభాను ఉన్నారు.

# దుర్గమ్మ ఆలయ చైర్మన్‌గా బొర్రా రాధాకృష్ణ

## - నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం



నూతన ధర్మకతృత్వమండలి ప్రమాణ స్వీకార దృశ్యం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 11, ప్రభాతవార్త** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారి ఆలయానికి నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం శనివారం నిర్వహించారు. చైర్మన్‌గా బొర్రా రాధాకృష్ణ, సభ్యులుగా అవ్వారు శ్రీనివాసరావు, బడేటి ధర్మారావు, గూడపాటి వెంకట సరోజిని దేవి, జిబి నాగేశ్వరరావు, జి హరికృష్ణ, జింకా లక్ష్మిదేవి, మన్నె కళావతి, మోరు శ్రావణి, పనబాక మాలక్ష్మి, పెనుమత్స రాఘవరాజు, ఏలేశ్వరపు సుబ్రహ్మణ్యకుమార్, ఎస్ సరిత, టి రమాదేవి, తరిగొప్పల పార్వతిలతో పాటు ఎక్స్ అఫిషియో మెంబర్‌గా ఆలయ ప్రధాన అర్చకులు లింగంబొట్ల దుర్గాప్రసాద్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఇఓ వికె శీనా నాయక్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.

మరో మెంబర్ పద్మావతి ఠాకూర్ వ్యక్తిగత కారణాలతో అందుబాటులో లేనందున మరో రెండు రోజుల్లో ప్రమాణ స్వీకారం చేస్తారని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. నూతన పాలకమండలికి మంత్రులు కొలుసు పార్థసారధి, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య లు అభినందనలు తెలిపారు.

# మీ బిడ్డ ఆరోగ్య బాధ్యత మాది..

## అన్నపర్రు బిసి హాస్టల్ విద్యార్థి తల్లిదండ్రులకు మంత్రి ఎస్.సవిత భరోసా

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** మీ బిడ్డ ఆరోగ్య బాధ్యత మాది.. మీ బిడ్డ కోలుకునేలా మెరుగైన వైద్యమందిస్తాం.. అధైర్యపడొద్దు అంటూ ఎయిమ్స్ లో చికిత్స పొందుతున్న అన్నపర్రు బీసీ హాస్టల్ విద్యార్థి నరసింహరావు తల్లిదండ్రులకు రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి ఎస్.సవిత భరోసా ఇచ్చారు. జీజీహెచ్ లో చికిత్స పొందుతున్న బీసీ హాస్టల్ విద్యార్థి నరసింహకు మెరుగైన వైద్యం కోసం మంత్రి సవిత ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖాధికారులు శనివారం ఎయిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్న విద్యార్థిని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి సత్యనారాయణతో కలిసి మంత్రి సవిత పరామర్శించారు. నరసింహా ఆరోగ్య పరిస్థితి, వైద్య సేవల గురించి అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి తక్షణమే కోలుకునేలా వైద్య సేవలందించాలని మంత్రి సవిత తెలిపారు. ఎయిమ్స్ డైరెక్టర్ నటరాజన్ తోనూ మంత్రి సవిత ఫోన్లో మాట్లాడారు. మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందని ఆయన తెలిపారు. అక్కడే ఉన్నవిద్యార్థి తల్లిదండ్రులు గురవయ్య, సుజాతను మంత్రి పరామర్శిస్తూ ఓదార్చారు. మీ బిడ్డకు మెరుగైన వైద్యం అందిస్తాం... మీ బిడ్డ ఆరోగ్య బాధ్యత మాది,అధైర్యపడొద్దు అంటూ భరోసా ఇచ్చారు. విద్యార్థి ఆరోగ్యం మెరుగుపడే వరకూ ఆసుపత్రిలోనే బీసీ సంక్షేమ శాఖాధికారులు ఉండాలని మంత్రి సవిత ఆదేశించారు. మంత్రి సవిత వెంట జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి మయూరి, ఇతర అధికారులు ఉన్నారు.

# గిరిజన కుటుంబాలను ఆదుకుంటాం: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**కొడవలూరు,(నెల్లూరు) అక్టోబర్ 11 ప్రభాతవార్త:** మండలంలోని నార్త్ రాజుపాలెం వినాయక కాలనీలో అగ్ని ప్రమాదానికి నాలుగు పూరి గుడిసెలు దగ్గమైనాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని బాధ్యతలను ఆరా తీశారు. బాధ్యత ఒక్కో కుటుంబాలనికి నిత్యవసర సరుకులు, 25 వేల రూపాయలు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలోనే ఇళ్ల స్థలం కల్పించి ఇల్లు నిర్మాణం చేసే విధంగా జిల్లా కలెక్టర్ తో మాట్లాడడం జరుగుతుందని 12 కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాకు వెంకటేశ్వర నాయుడు, తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో సుబ్బారావు, టిడిపి నాయకులు మంచి మంది పాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, కర్కట మల్లికార్జున్,

తువ్వారా ప్రవీణ్ కుమార్ , పోలంరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, గరికపాటి రాజేంద్ర,పార్టీ యువ నాయకులు బండి కిరణ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ రాములు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం నివారణకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్

## - కాసుల కక్కుర్తితో కల్తీకి తెరలేపిందే జగన్ రెడ్డి - కల్తీ మద్యం కేసులో ఎవరున్నా, ఎంతటి వారున్నా వదిలిపెట్టం : మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కల్తీ మద్యం గురించి వైసీపీ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. విజయవాడలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో పత్రికా సమావేశం నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా మొకలకలచెరువులో కల్తీ మద్యం దొరకడం వాస్తవం. ఆ కేసును క్షుణ్ణంగా విచారిస్తున్నాం. 23 మంది నిందితులుగా గుర్తించాం. 14 మందిని ఇప్పటికే అరెస్టు చేశాం. ప్రధాన సూత్రధారి జనార్ధన్ రావును కూడా గన్నవరం విమానాశ్రయంలో అరెస్టు చేశాం. భవానీపురంలో మరో కేసును గుర్తించాం. అక్కడ 12 మందిని నిందితులుగా గుర్తించి 5 గురిని అరెస్ట్ చేశాం. నలుగురికి పీటీ వారెంట్ ఇచ్చాం. జయచంద్రారెడ్డి పాత్ర కూడా ఉందని తేలింది. అందుకే అతని కోసం గాలిస్తున్నాం. ఈ స్కాం మొత్తాన్ని నాలుగు టీములుగా విడిపోయి కేసు విచారణ చేస్తున్నాం. హైదరాబాద్, బెంగళూరు సహా పలు ప్రాంతాల్లో ఆయా బృందాలు తిరిగి నిందితులను గుర్తించే పనిలో ఉన్నాయి. జయచంద్రారెడ్డి కల్తీ మద్యం కేసులో ఉన్నాడని తెలియగానే తెలుగుదేశం పార్టీ నుండి సస్పెండ్ చేశాం. తెనాలికి చెందిన వైసీపీ బూత్ కన్వీనర్ ఇదే స్కాంలో ఉంటే ఎందుకు సస్పెండ్ చేయలేదో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. కాకాణి గోవర్ధన్ రెడ్డి, మల్లాది విష్ణు లాంటి వారు తమ కల్తీ మద్యంతో ఎంతో మంది ప్రాణాలు తీశారు. వారిని సస్పెండ్ చేయకపోగా పదవులివ్వడమే జగన్ రెడ్డి నైతికతా అని ప్రశ్నించారు. కల్తీ మద్యాన్ని ప్రజలెవరైనా గుర్తించే విధంగా అప్తాట్స్యా ప్ రూపొందించాం. బాటిల్ పై ఉండే క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ బాటిల్‌కు చెందిన ప్రతి సమాచారం తెలుసుకోవచ్చు. తయారైన చోటు, బ్యాచ్, డిపో, ఏ షాపుకు చేరింది అనే ప్రతి వివరాలు తెలుసుకునే వెసులుబాటు కల్పించాం. కల్తీ వ్యాపారం చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచబోం. ఒక బాటిల్ వస్తే అది ఎక్కడ తయారైంది, ఏ షాపుకు చేరిందనే ప్రతి వివరాలు ట్రాక్ చేస్తున్నాం. గత ఐదేళ్ల ట్రాక్ అండ్ ట్రేస్ విధానాన్ని జగన్ రెడ్డి నాశనం చేశారు. కూటమి వచ్చాక ఎక్సైజ్ వ్యవస్థ మొత్తాన్ని ప్రక్షాళన చేశాం. ఎక్సైజ్ శాఖ మెరుగైన పనితీరు కారణంగానే ఈ రెండు చోట్ల కల్తీ మద్యాన్ని గుర్తించాం సేల్స్ ఎప్పటికప్పుడు మానిటర్ చేయడం కారణంగానే ఈ రోజు ఈ స్కాం బయటపడింది. గత ఐదేళ్లు.. సరిహద్దుల్లో అక్రమ మద్యం రవాణా చాలా ఎక్కువగా ఉండేది. పొరుగు రాష్ట్రాల కంటే ఇక్కడ ఎక్కువ ధరలు ఉండడంతో.. అక్రమంగా రవాణా చేశారు. నేడు ధరలు సమానం చేయడంతో పాటుగా, క్వాలిటీ మద్యాన్ని అందించడంతో అక్రమ రవాణా దాదాపు నిర్మూలించాం. ఇప్పటికీ చాలా రాష్ట్రాల్లో ఈఎన్‌ఏ, రెక్టిఫైడ్ స్పిరిట్ అమల్లో ఉంది. కానీ, మన రాష్ట్రంలో ఇలాంటి కల్తీ లేకుండా చూస్తున్నాం. నవోదయం 2.0 ద్వారా నాటు సారాను పూర్తిగా నిర్మూలించాం. 21 జిల్లాలను ఇప్పటికే సారా రహిత జిల్లాలుగా మార్చాం. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ప్రతి బాటిల్‌ను 13 సార్లు పరీక్షిస్తున్నాం. డిపోల నుండి షాపులకు చేరిన తర్వాత కూడా పరీక్షిస్తున్నాం. అత్యంత పారదర్శకంగా మద్యం విధానాన్ని అమలు చేస్తూ, ప్రజల కోసం పని చేస్తుంటే.. జగన్ రెడ్డి ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నాడు. గత ఐదేళ్లు ప్రభుత్వ మద్యం షాపుల ద్వారా పారదర్శకంగా మద్యం అమ్మామని చెబుతున్నారు. అప్పటి వరకు ఉన్న మల్టీ నేషనల్ బ్రాండ్లు 2019 తర్వాత రాష్ట్రంలో ఎందుకు లేకుండా పోయాయి.? ప్రపంచంలో ఎక్కడా కనీ వినీ ఎరుగని బ్రాండ్లు ఎలా వచ్చాయి? ప్రభుత్వ షాపుల పేరుతో తన వారికి ప్రభుత్వ ఖజానాను దోచిపెట్టారు. రవాణా మొత్తాన్ని తమ వారి చేతుల్లో పెట్టారు. రాష్ట్రంలోని మద్యం వ్యాపారం మొత్తాన్ని సిండికేట్ చేసిన జగన్ రెడ్డి మద్యం గురించి మాట్లాడడం హాస్యాస్పదం.

# కల్తీ మద్యంపై సిబిఐ విచారణకు డిమాండ్

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

**నెల్లూరు రూరల్,అక్టోబర్ 11 ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రోలింగ్ పాయింట్స్ రాష్ట్రంలో అక్రమ సంపాదన కోసం నకిలీ మద్యం తయారీ ప్రారంభించారు.అమాయక ప్రజల ప్రాణాలు హరించే హక్కు కూటమి ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారు. ఈ నకిలీ మద్యం తయారీ సీఎం చంద్రబాబు సొంత జిల్లాలో జరిగింది. కుటీర పరిశ్రమలాగా నకిలీ మద్యాన్ని తయారీ చేపట్టారు. నకిలీ మద్యం బాగోతం బయట పడ్డాక కొత్త డ్రామాలకు తెరలేపుతున్నారు.ఈ మాఫియా కేవలం మూడు నాలుగు ప్రాంతాలకే పరిమితం కాలేదు అనే అనుమానాలు వున్నాయి. అసలు మద్యం బాటిల్స్ ను పోలినట్లుగా తయారీ చేయడం వెనుక అధికార పెద్దల హస్తం వుంది.ఇలాంటి మాఫియా పనులులో టిడిపీ ప్రభుత్వం ఆరితేరిపోయింది.జయచంద్రరెడ్డి టిడిపీ ఎమ్మెల్యేఅభ్యర్థి నేటికి తంబళ్లపల్లె ఇన్చార్జ్ ఈ మాఫియాలో మరో ముగ్గురు కట్టా సురేంద్ర నాయుడు, జనార్ధన్ రావ్ చంద్రబాబు, లోకేష్ లతో సత్సంబంధాలు లేవా...మా హయాంలో ప్రభుత్వమే మద్యం షాపులు నడిచాయిక్యూఆర్ కోడ్ ద్వారా నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిపాముఅలాంటిది అక్రమ మద్యం కుంభకోణం మోపి మా వారిని జైలు పాలు చేశారు నేడు పట్టుబడ్డ వారు మా పార్టీ వారు కాదని వాదిస్తున్నారు దొంగ దొరికితే వైసీపీ కోవర్టు అంటూ డ్రామాలు ఆడటం పరిపాటిగా మారిందిచంద్రబాబు నాయుడు నోటిలో రానురాను అబద్దాలు మితిమీరిపోయాయి .జయచంద్ర వైసీపీ కోవర్ట్ అంటే ఎలా టికెట్ ఇచ్చాడో సమాధానం చెప్పాలి నేడు మీ పార్టీలో ఎమ్మెల్యేలు, మంత్రిలుగా వున్న మా పార్టీ నుండి వచ్చిన వారు అందరూ కోవర్టులేనా..? తప్పు చేసి దొరికిపోతే ఏదో ఒక డైవర్షన్ పాలిటిక్స్ చేయడంఏపిలోని ఇబ్రహీంపట్నం, ఏలూరు, అనకాపల్లిలో కూడా నకిలీ మద్యం తయారీకి ఆఫ్రికాకి లింకేంటి..రాష్ట్రంలో బెల్ట్ షాపులపై ఎక్కడా చర్యలు లేవు బెల్ట్ షాపులు నడుస్తున్నది టిడిపీ నేతల కనుసన్నల్లోప్రతి నియోజకవర్గంలో నకిలీ మద్యం యూనిట్స్ వున్నాయి.. మా వారిపై అక్రమ మద్యం కేసు పెట్టి ఆధారాలు లేకుండా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారునకిలీ మద్యం తయారీ పై ఎందుకు సిబిఐ ఎంక్వరీ వేయడం లేదు నెల్లూరులో నిజాలను ప్రచురించిన సాక్షి పేపర్ పై అక్రమ కేసులు మోపారు కలిగిరి సాక్షి రిపోర్టర్ ఇంటిపై ఎక్సైజ్ దాడులు చేయించారు.

# బాలికా విద్య, సాధికారతకు సమష్టిగా కృషిచేద్దాం

## డి ఆర్వో ఎం. లక్ష్మీ నరసింహం


**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** వివక్ష అనే దానికి తావులేకుండా బాలికలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం పురోగతి సాధిస్తుందని, బాలికా విద్య, హక్కుల పరిరక్షణకు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందని డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం అన్నారు.అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శనివారం శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వొకసీ ఫౌండేషన్ (సీఆంఏఎఫ్) ఆధ్వర్యంలో భాగస్వామ్య పక్షాలకు ప్రత్యేక వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్వో లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ బాలికా విద్య, ఆరోగ్యం, హక్కుల పరిరక్షణ; సామాజిక వివక్షను రూపుమాపడం, బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడం తదితరాల్లో సమన్వయ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కోరారు. గ్రామ స్థాయిలో బాలల సంక్షేమం, భద్రతా కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. బాలికల హక్కులతో పాటు ఆధునిక సాంకేతిక ప్రపంచంలో ఎదురవుతున్న సవాళ్లపై విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 18వ తేదీ వరకు వివిధ రకాల పోటీలు కూడా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అతిథులు అంతర్జాతీయ బాలికా దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## పెదపాలపర్రు గంగాసమేత మల్లేశ్వర స్వామి దేవస్థానం అర్చక నివాస గృహప్రవేశం

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** గంగాసమేత మల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి రూ.17 లక్షలు గ్రామస్తుల భక్తి, శివ శంకర నామ స్మరణతో ఘనంగా అర్చక నివాస గృహం ప్రారంభం శనివారం ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామానికి శుభదినంగా నిలిచింది. గ్రామంలోని పురాతనమైన, పవిత్రమైన శ్రీ గంగాసమేత మల్లేశ్వర స్వామి దేవస్థానం అర్చక నివాస గృహప్రవేశం కార్యక్రమం గ్రామస్తులందరి భక్తి, ఆనందాల మధ్య ఘనంగా జరిగింది. ఈ పుణ్యకార్యానికి ప్రధాన కర్తగా గన్నమనేని హరి రామ కృష్ణ ప్రసాద్, దయాళ్ ప్యారి దంపతులు నిలిచారు. వీరు తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు గన్నమనేని భాస్కరరావు సీతారావమ్మ స్మారకార్థంగా ఈ భవన నిర్మాణానికి రూ.17 లక్షలు విరాళంగా అందించారు. ఈ నిర్మాణం వారి దాతృత్వానికి చిహ్నం .

# జొన్నవాడ కామాక్షితాయి ట్రస్టు బోర్డు ప్రమాణస్వీకారం

**బుచ్చి (నెల్లూరు)అక్టోబర్ 11 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం ట్రస్టు బోర్డు ప్రమాణ స్వీకారం ఎం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమక్షంలో అట్టహాసంగా జరిగింది. వేమిరెడ్డి దంపతులకు ఆలయ పాలక వర్గ సభ్యులు, వేదపండితులు మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. స్వామి,అమ్మ వారిని దర్శించుకున్న తరువాత ప్రమాణస్వీకారం నిర్వహించారు.మొదట ట్రస్టు బోర్డు చైర్మన్‌గా తిరుమూరు అశోక్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు.అనంతరం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ కావాలన్నా,పాలక మండలి సభ్యులు కావాలన్నా పూర్వ జన్మ సుకృతం అని అన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,నేను ఎంపిగా శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆశీస్సులతో గెలివడం జరిగిందని చెప్పారు. నూతన పాలక మండలి సభ్యులు కామాక్షితాయి దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.



అనంతరం పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు జొన్నవాడ కామాక్షితాయి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచానని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహాయ సహకారాలతో టెంపుల్ టూరిజం కార్యక్రమంలో భాగంగా జొన్నవాడ శ్రీకామాక్షితాయి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత ట్రస్టు బోర్డు చేతులో ఉందని ఆమె సూచించారు. నిస్వార్ధంగా సేవ చేస్తు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం రాష్ట్ర బిజెపి నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి మాట్లాడుతు కూటమి ప్రభుత్వం హాయంలో ఆలయాలు పవిత్రతో విరాజిల్లుతున్నాయని అన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అనుభవజ్ఞుల కన్నా నియోజక అభివృద్ధి బాగా చేస్తున్నారని అభినందించారు.

దాతృత్వానికి,దైవభక్తికి నిదర్శనం వేమిరెడ్డి దంపతులు : కమలాకర్‌రెడ్డి

# ఉపాధ్యాయుల రెగ్యులరైజ్ హామీ అమలు జరపాలి

## : రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



ధర్నాలో పాల్గొన్న ఉపాధ్యాయులు

**అమరావతి, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** అధికారంలోకి వచ్చిన వెంటనే రెగ్యులర్ ఉపాధ్యాయులుగా చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందనీ శనివారం ధర్నా చౌక్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలాసార్లు రెగ్యులర్ చేయాలని అధికారులను కలసి వినతి పత్రాలు సమర్పించటం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ కలవడం జరిగింది. 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు ఉద్యోగస్తులుగా పని చేస్తున్న మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు జరపాలని విజ్ఞాపన సభ ద్వారా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నామని, నష్టపడిన మమ్ములను రెగ్యులర్ చేసి, ఉద్యోగ కాలపరిమితి వయస్సు 60 నుండి 62 సంవత్సరాలకి పొడిగించాలని, ఏడాదికి 11 నెలల జీతం మాత్రమే ఇస్తున్నారని ఒక నెల సెలవు జీతం కూడా కలిపి 12 నెలల జీతం ఇవ్వాలనీ, 4072 మంది ఉపాధ్యాయుల్లో రిటైర్మెంట్ అయినన వారికి కనీసం 20 వేల పెన్షన్, అందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

12-10P g7exHMNWJQE 11_12-10P g7exHMNWJQE.qxd 10/11/2025 11:40 PM Page 1



## రాష్ట్రంలో జాతీయ ఆయుర్వేద ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేయండి

### కేంద్రమంత్రికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జాతీయ స్థాయి ఆయుర్వేద ఇనిస్టిట్యూట్(ఏఐఐఏ)ను మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విజ్ఞప్తి చేశారు. 2030 నాటికి దేశంలో 10 ఆల్ ఇండియా ఆయుర్వేద ఇనిస్టిట్యూట్లను నెల కొల్పాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని.. అందులో ఒకటి తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర ఆయుష్, ఆరోగ్యశాఖ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్‌కి మంత్రి దామోదర్ రాజనర్సింహ లేఖ రాశారు. తెలంగాణ అడవుల్లో అద్భుతమైన ఆయుర్వేద సంపద ఉన్నదని, మెడిసినల్ వాల్యూస్ ఉన్న మూలికలు, మొక్కల జాతులు ఉన్నాయని మంత్రి లేఖలో పేర్కొన్నారు.

రాష్ట్రంలో సాంప్రదాయ ఆయుర్వేద వైద్య విధానాలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవలే సుమారు 800 మంది యోగా ఇన్‌స్ట్రక్టర్లను నియమించామని తెలిపారు. ఆయుష్ హాస్పిటళ్లను బలోపేతం చేస్తున్నామని లేఖలో స్పష్టం చేశారు. రాష్ట్రంలో వందల సంవత్సరాలుగా ఆయుష్ వైద్య విధానాలకు మంచి ప్రాచుర్యం ఉన్నదని, ఇక్కడి ప్రజలు ఆయుష్ వైద్య సేవలను కూడా వినియోగించుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. కేంద్రం ఏర్పాటు చేయబోయే ఆయుర్వేద ఇనిస్టిట్యూట్స్‌లో ఒకటి తెలంగాణకు కేటాయించాలని, అవసరమైన భూమి, ఇతర వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి కేంద్రానికి రాసిన లేఖలో వివరించారు. తెలంగాణ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్‌బాబు శనివారం హైదరాబాద్‌కు వచ్చిన కేంద్రమంత్రి ప్రతాప్ రావుజాదవ్‌ని కలిసి మంత్రి రాసిన లేఖను అందజేశారు.

## బిజెపి మండల అధ్యక్షుడు ఆత్మహత్యకు కారకులైన 13 మందిపై కేసు నమోదు

### ఎస్‌ఐ కోటేశ్వర్‌పై బదలీ వేటు

**వేమనపల్లి, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లాలోని వేమనపల్లి బిజెపి మండల అధ్యక్షుడు ఆత్మహత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. అట్రాసిటీ కేసు, రాజకీయ వేధింపులు ఆరోపణలపై మనస్తాపంతో ఏట మధుకర్ శుక్ర వారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు కారకులపై చర్యలు తీసుకోవాలని కుటుంబసభ్యులు, బిజెపి, బిఆర్ఎస్ నాయకులు, కుల సంఘాల నాయకులు మృతదేహంతో నిన్నరాత్రి ధర్నా చేయగా ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. మంచిర్యాల ఎసిపి ప్రకాష్, బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ చేరుకొని ఆత్మహత్యకు గల కాలకులపై చర్యతీసుకుంటామని తెలపడంతో ఆందోళన విరమించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం చెన్నూరు తరలించారు. మృతుడి సోదరుడు రవికుమార్ ఫిర్యాదు మేరకు శనివారం మృతికి కారకులైన 13 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఏ1 ఆర్ సంతోష్‌కుమార్, ఏ2 గాలి మధు, ఏ3 చింతకింది కమల, ఏ4 చెన్నూరు సమ్మయ్య, ఏ5 సయ్యద్ షాబీర్ అలీ, ఏ6 మంత్రి రమేష్, ఏ7 జడగళ్ల శారద, ఏ8 అద్దరపల్లి రాజేశ్వరి, ఏ9 మానపల్లి ప్రమీల, ఏ10 జంపం మారక్క, ఏ11 కొండపల్లి లక్ష్మి, ఏ12 మానపల్లి మల్లేష్, ఏ13 నాయన శైలజ కాగా కేసు విషయంలో నిరక్ష్యంగా వ్యవహరించిన నీల్వాయి ఎస్సై కోటేశ్వర్‌ను ఉన్నతా ధికారులు బదలీ చేశారు. మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, సిర్పూర్ ఎమ్మె ల్యే పాల్వాయి హరీశ్‌బాబు, ఇరువురు ఏట మధుకర్ పాడె మోశారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, దుర్గం అశోక్, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మహిళ అత్యాచారానికి గురైన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

## చెట్టుకు కట్టేసి మహిళపై అత్యాచారం

**కొల్చారం, అక్టోబరు 11, ప్రభాతవార్త:** గుర్తుతెలియని వ్యక్తులు ఒక గిరిజన మహిళపై అత్యాచారానికి పాల్పడిన ఘటన కొల్చారం మండలం ఏడు పాయల వెళ్లే రహదారి పక్కన చోటుచేసుకుంది. కొల్చారం పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ మండలం రాళ్లమడుగు పంచాయతీ పరిధిలోని జానకంపల్లి సంగాయిగూడ తండా కు చెందిన గిరిజన మహిళ పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ నుండి ఏడుపాయలకు వెళ్లే రహదారిలో ఉన్న గాలి అనిల్‌కుమార్ ఖాళీస్థలం వెనక భాగంలో ఉన్న చెట్లకు కట్టేసి అత్యాచారానికి పాల్పడ్డారు. విషయం తెలిసిన కొల్చారం పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని మహిళను మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలాన్ని మెదక్ డిఎస్పీ ప్రసన్నకుమార్, రూరల్ సీఐ జార్జ్, కొల్చారం ఎస్సై మోహినుద్దీన్ సందర్శించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

### ఎంచగూడెంలో విషాదం..

## ఇద్దరు చిన్నారులు బావిలో పడి మృతి

**కొత్తగూడ అక్టోబరు 11, ప్రభాతవార్త :** మండలంలోని ఎంచగూడెం గ్రామంలో ఇద్దరు పిల్లలు మృతి చెందడంతో విషాదం చోటుచేసుకుంది. దసరా పండగ సందర్భంగా ఎంచగూడ గ్రామానికి చెందిన ఇటికాల నర్సయ్య స్వాతి దంపతుల కుమారుడు రిథిక్ (10) నర్సయ్య సోదరి అనిత శ్రీనివాస్ దంపతుల కుమారుడు జతిన్(9) అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. కుటుంబ సభ్యులు అందరు వారి బంధువులు చనిపోవడంతో వేరే గ్రామానికి వెళ్లారు. వీరు ఇద్దరు ఇంటివద్ద ఉన్నారు. ఇంటి పక్కనేఉన్న వ్యవసాయ బావి వద్ద బహిర్భూమి కి వెళ్లిన చిన్నారులు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందారు. బావి వద్ద చెప్పులు బట్టలు ఉండ డంతో గ్రామస్తులు వెతకడంతో ఇటికాల రితిక్ అనే బాలుడి మృతదేహం లభ్య మైంది. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై రాజ్‌కుమార్ స్వయంగా రంగంలోకిదిగి గ్రామస్తుల సహాయంతో మరో బాలుడు జతిన్ మృతదేహం కూడా లభ్యమైంది. ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

## రూ.1.3 లక్షల కోట్లు పెరిగిన స్థూల ఉత్పత్తి

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ స్థూల ఉత్పత్తిలోఏడాదిలో రూ.1.3 లక్షల కోట్లు వద్ధి రేటు నమోదైంది. దీంతో తెలంగాణ తలసరి స్థూల ఉత్పత్తి రూ.3.79 లక్షలకు చేరుకుంది. రిజర్వ్ బ్యాంక్ గణాంకాల ప్రకారం 2023-24లో రాష్ట్ర స్థూల ఉత్పత్తి రూ.13,22,808 కోట్లు కాగా, ఏడాది కాలంలో రూ.1.3 లక్షల కోట్లు పెరిగి అది 2024-25కు రూ.14,56,837 కోట్లుగా రికార్డయింది. 2024-25లో రూ.3,79,751 గా తలసరి స్థూల ఉత్పత్తి నమోదు కాగా, ఇది 2023-24తో పోలిస్తే రూ.33 వేలు పెరిగిందని వెల్లడించింది. తెలంగాణ ఏర్పాటైన ఏడాది 2014-15లో తలసరి స్థూల ఉత్పత్తి రూ.1,24,104 కాగా, ఇప్పుడు మూడురెట్లు కంటే ఎక్కువ పెరుగుదల చోటుచేసుకుంది. పదేళ్లలో రూ. 2.55 లక్షలు పెరిగింది. ఇక రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణాంకాలు కూడా ఇదే నిష్పత్తిలో పెరిగాయి. రాష్ట్రం ఏర్పాటైన ఏడాది తెలంగాణ స్థూల ఉత్పత్తి.

## 'స్థానికం' ఆగినా సంస్థాగత బలోపేతానికి కసరత్తు

**ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఏఐసిసి పరిశీలకుడు మహేంద్రన్**

**కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్లలో డిసిసి పట్టు కోసం ఔత్సాహికుల పోటీ**

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే విధించడంతో నిలిచిపోవడంతోడిసిసి అధ్యక్షుల నియామకం దిశగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. నాలుగు జిల్లాల పరిధిలో ఒకట్రెండు రోజుల్లో అభిప్రాయ సేకరణ ప్రారంభమవనుంది. ఏఐసిసి నియమించిన 22 మంది ప్రతి నిధులు వారికి కేటాయించిన తెలంగాణ జిల్లాల్లో పర్య టించి ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలవను న్నారు. పార్టీ సీనియర్ నాయకుల మనోభావాకూడా తెలుసుకోనున్నారు. ఆశావహుల సమాచారం సేకరించి వారు పార్టీకి అందించిన సేవ, గత రాజకీయ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోనున్నారు.2023లో శాసనసభ ఎన్నికలు జరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డిసిసిలకు కొత్త అధ్యక్షులను నియమించాలనే ప్రతిపాదనలు వచ్చాయి. తెలంగాణలో ప్రస్తుతం అనేక జిల్లాల డిసిసి ల అధ్యక్షులు గత ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలిచారు. వీరు అటు నియోజకవర్గ అభివృద్ధి.. ఇటు పార్టీ కార్యకలాపాలతో తీరిక లేకుండా ఉంటున్నారు. వీరి స్థానంలో వేరేవారికి పూర్తి బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందని ఏఐసిసి వ్యవహారాల రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ భావిస్తున్నారు. తెలంగాణలో పలు నియోజకవర్గంలో ఆమె పాదయాత్ర చేపట్టిన సందర్భంలో నాయకుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టగా చాలామంది కొత్తవారిని నియమించాలని విన్నవించారు. ఈ మేరకు ఇప్పటికే తమకు కేటాయించిన జిల్లాలకు చేరుకున్న అబ్జర్వర్ల కమిటీ పిసిసి కమిటీ సభ్యులతో కలిసి డిసిసిల విషయంలో ఆశావహుల నుంచి దరఖాస్తులు, జిల్లా నాయకుల అభిప్రాయా లను సేకరిస్తోంది. వారం రోజులపాటు ఈ పర్యటనలు కొనసాగ నున్నాయి. రాబోయే రోజుల్లో పార్టీలో డీసీసీలతే కీలక పాత్ర కాబోతోందని ఏఐసీసీ ఇప్పప్పటికే ప్రకటించింది. స్థానిక ఎన్నికలు, ఎమ్మెల్యేల అభ్యర్థుల ఎంపికలో డీసీసీలు కీలకం కాబోతున్నారు. ఈ నేపథ్యంలో పార్టీని సమర్థవంతంగా నడిపించగల సత్తా కలిగిన సమర్థులైన డిసిసి కోసం హైకమాండ్ ప్రత్యేక దృష్టి సారించింది. శనివారం ఖమ్మంలో ఏఐసిసిఅబ్జర్వర్ మహేంద్రన్ పర్యటించారు. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 వరకు ఆసక్తి కలిగిన నేతలు దరఖాస్తులు చేసుకోవాలని వచ్చిన దరఖాస్తులను తాము క్షుణ్ణంగా పరిశీలించి వాటిని ఏఐసిసి కార్యాలయానికి పంపిస్తామ న్నారు. అక్కడ పార్టీ పెద్దలు డీసీసీలను నియమిస్తారని చెప్పారు. పార్టీ పెద్దల సమక్షంలో జరగనున్న ఈ నియామకాలు పారదర్శకంగా ఉంటాయన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నాలుగు జిల్లాలుగా విభజించబడ్డాయి. ఆ నాలుగు జిల్లాలకు చెందిన ప్రస్తుత అధ్యక్షులు ఎమ్మెల్యేలుగా గెలుపొందడంతో ఎలాగైనా డిసిసి అధ్యక్షులు కావాలని పట్టుదలతో నాయకులు ఉన్నారు. కరీంనగర్ డిసిసి అధ్యక్షుడిగా ప్రస్తుతం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వారసుడిగా జిల్లా పగ్గాలు పట్టడానికి సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్రెడ్డి, పార్టీ కరీంనగర్ ఎంపిగా పోటీ చేసిఓడిపోయిన వెలిచాల రాజేందర్రావు, డిసిసి కార్యనిర్వాహక అధ్యక్షుడు పద్మాకర్రెడ్డితోపాటు భాస్కర్రెడ్డి, పత్తి కృష్ణారెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, బొమ్మ శ్రీరాంచక్రవర్తి, మహిళా కోటాలో సత్య ప్రసన్నలక్ష్మి పోటీ పడుతున్నట్లు ఆ పార్టీ చర్చజరుగుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఉండగా ఆయన తరువాత పార్టీ నిర్వహణ బాధ్యతలు చేపట్టడానికిసంగీతం శ్రీనివాస్, చక్రధర్రెడ్డి, గడ్డం నర్సయ్య తదితరులు ప్రయత్నిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా డిసిసి అధ్యక్షుడైన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ స్థానంను పొందాలని కాచె శశిభూషణ్, తిరుపతి యాదవ్, సదానందం, సారయ్యగౌడ్ ప్రయత్నాలు చేస్తున్నారు. జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్థానంలో అందుకోవాలని సుజిత్‌రావు, కొమిరెడ్డి కరంచంద్, జువ్వాడి కృష్ణారావు తదితర నాయకులు దస్తీవేయాలని చూస్తు న్నారు. నిజామాబాద్,కామారెడ్డిలో కూడా రెడ్డి,మున్నూరు కాపు సామాజికవర్గం మధ్య అధ్యక్షపీఠంపై పాగావేసేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు.



మాట్లాడుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్

## బిజెపి కార్యకర్తలు ఆత్మహత్యలకు పాల్పడవద్దు

### అధైర్య పడవద్దు.. పార్టీ అండగా ఉంటుంది

### కేంద్ర మంత్రి బండి సంజయ్

**వేమనపల్లి, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లాలోని వేమనపల్లి బిజెపి మండల అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మహత్య చేసుకొని మరణించిన విషయం తెలిసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వారి కుటుంబ సభ్యులను శనివారం రోజున పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడి సూచన మేరకు ఏటా మధుకర్ కుటుంబానికి పరామర్శిచడానికి రావడం జరిగిందని వారి కుటుంబానికి బిజెపి తరుపున ప్రగాడ సానుభూతి తెలిజేస్తున్నట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మధుకర్ ది ఆత్మహత్య కాదని కాంగ్రెస్ నాయకుల హత్యగా భావిస్తున్నట్లు తెలిపారు. బిజెపి కార్యకర్త ఆత్మహత్య చేసుకోడని కాంగ్రెస్ నాయకులు, పోలీసులు ఎంత ఇబ్బంది పెడితే తప్ప ఆత్మ హత్యకు చేసుకోవడం జరిగిందని అన్నారు.వచ్చేది తమ బిజెపి ప్రభుత్వం అని కాంగ్రెస్, బిఆర్ఎస్ చుక్కలు చూపిస్తామని హెచ్చరించారు.

బిజెపి కార్యకర్తలకు ఆత్మ హత్యలు అనేవి పరిష్కారం కావని సమాజానికి బరోసా ఇచ్చేది బిజెపి పార్టీ అని అన్నారు.మధుకర్ కుటుంబానికి,ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తలకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు బరోసా ఇచ్చారని అన్నారు.

మధుకర్ ఆత్మహత్యకు కారకులను 48 గంటలలో అరెస్ట్ చేయాలని అలాగే సంబంధించి పోలీస్ అధికారులను కూడా సస్పెండ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరితో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నాగునూరి వెంకటేశ్వర్లు, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌రావు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

### యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో

## హైకోర్టు చీఫ్‌జస్టిస్ ప్రత్యేక పూజలు

### వర్చువల్‌గా మంచిర్యాల జిల్లా కోర్టు భవన సముదాయానికి శంకుస్థాపన

### పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు, అధికారులు



**భువనగిరి, అక్టోబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్‌కుమార్ సింగ్ యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని శనివారం ఉదయం భక్తిపూర్వకంగా దర్శించుకున్నారు. ఉదయం 10:25 గంటలకు కొండపైకి చేరుకున్న సిజె అతిథి గృహంలో సాంప్రదాయ దుస్తులు ధరించి, పోలీసుల గౌరవవందనం స్వీకరిం చారు. అనంతరం 10:45 గంటలకు తూర్పు రాజగోపురం గుండా ఆలయంలోకి ప్రవేశించారు. క్షేత్ర పాలక ఆంజనేయ స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు నామ తిలకం, చందనం బొట్టుపెట్టి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ధ్వజస్తంభ దర్శనం అనంతరం సిజె ప్రధాన గర్భాల యంలోకి ప్రవేశించి స్వయంభు నరసింహ స్వామి వారి సన్నిధిలో పది నిమిషాలపాటు ప్రత్యేక పూజలు చేశారు. అష్టోత్తర సువర్ణ పుష్పార్చన పూజలను అర్చకస్వాములు మంగళపల్లి సాందీపని, అరుణ కుమార్‌చార్యులు నిర్వహించారు. అనంతరం అండాళ్ అమ్మవారి దర్శనం చేసుకున్న సిజెకు ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, బట్టర్ సురేంద్ర చార్యులు, ఇతర అర్చక బృందం వేద, దివ్య ప్రబంధ ఆశీర్వచనములు చేసి అభిషేక లడ్డు ప్రసాదంను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఇఒ రవినాయక్, చీఫ్‌జస్టిస్‌కు స్వామివారి చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు. పశ్చిమ రాజగోపురం గుండా ఉదయం 11:10 గంటలకు ఆలయం నుంచి బయలుదేరి, ప్రత్యేకబ్యాటరీ వాహనంలో తిరిగి అతిథి గృహానికి చేరు కున్నారు. అనంతరం సిజె వర్చువల్ మోడ్ ద్వారా మంచిర్యాల జిల్లా నరసాపురం నూతన జిల్లా కోర్టు భవన సముదాయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు కే శరత్, కే లక్ష్మణ్, కె.సృజన, వాకిటి రామకృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఏ.జయరాజు, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, పలువురు న్యాయాధికా రులు పాల్గొన్నారు. ఆలయ అధికారులు, పోలీసు శాఖ అధికారులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు.

## బిసి రిజర్వేషన్లపై తక్షణమే అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు విషయంలో హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేయాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్రకమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాష్ట్ర సర్కార్ కులగణన నిర్వహించి, శాసనసభలో ఏకగ్రీవంగా బిల్లును రూపొందించి కేంద్రానికి పంపిస్తే, 6 నెలలైనా రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విమర్శించారు. గతంలో కొన్ని తీర్పులలో సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారం రాష్ట్రపతి అయినా సరే మూడు నెలల్లోగా తేల్చాలని, లేదంటే బిల్లులను వెనక్కి పంపించాలని సూచించిందని.. కానీ ఇది జరగలేదన్నారు. మూడు నెలలు పూర్తయినందున చట్టంగా తీసుకోవచ్చని సుప్రీంకోర్టు చెప్పినందున .. బిసిలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేసుకునే అవకాశం ఉందని, అలా సాధ్యం కాకపోతే మొత్తం బిసి రిజర్వేషన్స్ మీద కేంద్ర ప్రభుత్వంతో పోరాడి బిల్లును అమలు చేసే విధంగా 9వ షెడ్యూల్లో చేర్చే విధంగా పోరాటం సాగించాలన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధంగా చేయాల్సిన ప్రయత్నం చేస్తూనే, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి సాధించడం కోసం ఉద్యమాన్ని కొనసాగించాలని జాన్‌వెస్లీ సూచించారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీజేపీకి 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంనరద మంత్రులు, మరికొందరు ఎమ్మెల్యేలు ఉన్నారని.. వాళ్ళందరూ రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్స్‌కు అనుకూలంగా మాట్లాడుతూ, కేంద్రంలో మాత్రం వ్యతిరేకంగా ఉంటున్నారని విమర్శించారు. కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి అమలు చేయించాల్సిన బాధ్యత బీజేపీ నాయకులు, ఆ పార్టీ ఎంపీలు, కేంద్ర మంత్రుల మీద ఉందన్నారు. అది సాధ్యం కాకపోతే వారే బాధ్యత వహించి రాజీనామాలు చేయాలన్నారు. బిజెపి మనువాద పార్టీ, రిజర్వేషన్లకు వ్యతిరేకమైన పార్టీ అని ఆ పార్టీ ఇదే వైఖరి కొనసాగిస్తే రాష్ట్రంలో జూబ్లిహిల్స్, స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాదు, ఏ ఎన్నికలు జరిగినా బీజేపీకి ఓట్లు వేయకుండా సామాజిక తరగతులన్ని తగిన గుణపాఠం చెప్పాలని జాన్ వెస్లీ పిలుపునిచ్చారు.

## గిరిజన జాతుల జనాభాకు అనుగుణంగా బడ్జెట్ పెట్టాలి

### బంజారా భారత్ వ్యవస్థాపకుడు మాజీ ఎంపి రవీంద్రనాయక్

**హైదరాబాద్, అక్టోబరు 11,ప్రభాతవార్త:** గిరిజన జాతుల జనాభా నిష్పత్తికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు చేయాలని బంజారా భారత్ వ్యవస్థాపకులు మాజీ ఎంపి రవీంద్రనాయక్ కోరారు. శనివారం హైదరాబాద్‌లోని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, తెలంగాణ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, సెక్రటరీ సవ్యాచిలను కలిసి గిరిజనుల మధ్య సమన్వయం కోసం నిజనిర్ధాణకమిటి వేయాలని కోరారు.తెలంగాణలో లంబాడాలు, ఎరుకలు 8శాతం ఉండగా, గోండ్లు,కోలాం,కోయ తదితర జాతులు కేవలం మూడు శాతంలోపే ఉంటాయని బడ్జెట్ ఆయా జనాభా దామాషపద్దతిలో కేటాయించాలని దీనితో అక్రమాలు జరగకుండా కట్టడి చేయగలమని ఆయన వివరించారు. రాజకీయనిరుద్యోగులు ఉద్దేశ పూర్వకంగానే గిరిజనలను విడదీస్తున్నారని లంబాడాలను వలసవచ్చినవారిగా చిత్రీకరణ చేస్తూ దాడులకు పురికగొల్పుతున్నారని ఆయన ఆవేదన చెందారు. బంజారాభారత్ మహిళా కన్వీనర్ నాగమణి నాయక్ బంజారా భారత్ చైర్మన్ జగన్‌నాయక్ విశ్వలత తదితరులు ఉన్నారు.

## ఆర్థికమంత్రిగా హరీశ్ గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి చేసింది శూన్యం

### రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి

**హైదరాబాద్, అక్టోబరు 11,ప్రభాతవార్త:** రేవంత్ సర్కార్ అమలు చేస్తున్న గల్ఫ్ సంక్షేమ కార్యక్రమాలపై అబద్దాలు ఆడుతున్న హరీశ్‌రావును గల్ఫ్ కార్మికులు తిరగబడే పరిస్థితి ఏర్పడిందని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ అనిల్ ఈరవత్రి హెచ్చరించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రెండువేల మంది తెలంగాణ కార్మికులు గల్ఫ్ దేశాలలో చనిపోతే వారికి ఎక్స్ గ్రేషియా ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. గల్ఫ్ కార్మికుల పాలిట కెసిఆర్ ఒక నరరూప రాక్షసుడని, కెటిఆర్, కవిత, హరీష్ చిన్న రాక్షసులని అనిల్ విమర్శించారు. ఆర్థిక మంత్రిగా పనిచేసిన హరీష్ రావు, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఒక్క రూపాయి కేటాయించలేదని ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని మాట్లాడుతున్నాడని ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్, అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్ ప్రశ్నించారు. బొగ్గుబాయి బొంబాయి దుబాయి అనే నినాదంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోవలస కార్మికులను రెచ్చగొట్టి వాడుకుని, అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని వదిలేసి, నట్టేట ముంచిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని కమిటీ సభ్యులు చెన్నమనేని శ్రీనివాసరావు అన్నారు. గల్ఫ్ కార్మికులకు ఎన్నో హామీలు ఇచ్చిన కెసిఆర్, కెటిఆర్, కవిత తో పాటు ఆర్థిక మంత్రులుగా పనిచేసిన ఈటల రాజేందర్, తన్నీరు హరీశ్‌రావు మాట తప్పారని కమిటీ సభ్యులు నంగి దేవేందర్ రెడ్డి అన్నారు. ఈ అయిదుగురూ 'గల్ఫ్ ద్రోహులు'గా చరిత్రలో నిలిచిపోయారని అన్నా రు. ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి మాట్లాడుతూ హరీష్ రావు గల్ఫ్ కార్మికులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

గల్ఫ్ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని, ప్రవాసీ ప్రజావాణి ని సందర్శించాలని సూచించారు. బిఆర్ఎస్ హయాంలోని రెండు వేల మంది గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల చొప్పున వంద కోట్ల రూపాయలను బిఆర్ఎస్ పార్టీ నిధుల నుండి చెల్లించి పాపానికి ప్రాయచిత్తం చేసుకోవాలని హితవు పలికారు.



గాంధీభవన్‌లో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి

## నటుడు శ్రీకాంత్ అయ్యంగార్‌పై చర్యలు తీసుకోండి

### మంత్రి కోమటిరెడ్డికి ఫిర్యాదు చేసా: ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్



**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ పట్ల అనుచిత వాఖ్యలు చేసిన నటుడు శ్రీకాంత్ అయ్యంగార్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో శనివారం మాట్లాడుతూ ఇప్పటికే నటుడు శ్రీకాంత్ అయ్యంగార్‌పై సిసిఎల్‌లో ఫిర్యాదు చేశానని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డితోపాటు, మా అసోసియేషన్, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేస్తామని వివరించారు. శ్రీకాంత్ అయ్యంగార్‌పై కేసులు నమోదు చేసి శిక్షించాలని కోరారు. నటుడు శ్రీకాంత్ అయ్యంగార్‌ను మా అసోసియేషన్ నుంచి సభ్యత్వం తొలగించాలని సూచించారు. అల్లు అర్జున్ విషయంలో స్పందించిన ఫిల్మ్ ఇండస్ట్రీ వారు.. శ్రీకాంత్ అయ్యంగార్ గాంధీజీపై చేసిన కామెంట్స్‌పై స్పందించకపోవడం బాధాకరమని రాష్ట్రవ్యాప్తంగా పోలీసుస్టేషన్లలో ఫిర్యాదులు చేయాలని కోరారు. మహాత్మాగాంధీజీపై సోషల్ మీడియాలో అసభ్యకర, అనుచితవ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ చిన్నారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం ప్రభుత్వమే ప్రత్యేకంగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో వేలాది మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్నారని, అయితే వారిని ప్రైవేట్ ఏజెన్సీలు నియమించడం వల్ల శ్రమ దోపిడీకి గురవుతున్నారని చిన్నారెడ్డి పేర్కొన్నారు.ప్రైవేట్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు ఈపిఎఫ్, ఈఎస్‌ఐ వంటి సౌకర్యాలు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇవ్వకపోవడంతోపాటు దాదాపు 20శాతం వరకు వేతనాల్లో కోత విధిస్తున్నారని, పైగా ఆ వేతనాలు కూడా ప్రతి నెల ఆలస్యం చేస్తున్నారని చిన్నారెడ్డి సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం ప్రభుత్వ పరంగా నూతనంగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారని చిన్నారెడ్డి ఆ లేఖలో వివరించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం 2023 కంపెనీస్ యాక్ట్ 8 ప్రకారం ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో సైతం ఇదే తరహా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్‌ను ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేయాలని చిన్నారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

MN 12 VJA_12-10pg10.qxd 10/11/2025 10:01 PM Page 1





## మెర్సిడిస్ వరల్డ్ గోల్ఫ్ ఫైనల్‌లో

# మెరిసిన ఇండియా టీమ్!

**స్టట్‌గార్ట్, అక్టోబరు 11:** జర్మనీలోని స్టట్‌గార్ట్‌లో జరిగిన మెర్సిడెస్ గోల్ఫ్ ట్రోఫీ వరల్డ్ ఫైనల్ 2025లో టీమ్ ఇండియా అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది, ప్రపంచ గోల్ఫ్ కప్ నెట్ విభాగంలో మొత్తం 163 పాయింట్లతో మొదటి స్థానంలో నిలిచింది, చైనీస్ తైపీ (156) మరియు స్వీడన్ (155) కంటే ముందుంది. భారత జట్టులో విజయ్ కుమార్ రెడ్డి (హైదరాబాద్), ఈశ్వర్ కాప్సి (బెంగళూరు) మరియు శివ్ అగర్వాల్ (ముంబై) మెర్సిడెస్‌బెంజ్ యొక్క ప్రధాన అమెచ్యూర్ గోల్ఫ్ ఛాంపియన్‌షిప్‌కు నిలయమైన 'డెర్ ఓఫ్‌బర్గ్‌హోఫ్'లో ఆకట్టుకున్నారు. రెండురౌండ్లలోను విజయ్‌కుమార్‌రెడ్డి 43 మరియు 34 పాయింట్లు సాధించగా, కాప్సి 38 మరియు 34, మరియు అగర్వాల్ 23 మరియు 48 పాయింట్లు సాధించి భారతదేశం మొట్టమొదటి మెర్సిడెస్ గోల్ఫ్ ట్రోఫీ వరల్డ్ ఫైనల్ టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. ప్రతి ఏటా జరిగే వరల్డ్ ఫైనల్ 60 కి పైగా దేశాలలో జరిగే మెర్సిడెస్ ట్రోఫీ జాతీయ క్వాలిఫైయర్‌ల నుండి విజేతలను ఎంపికచేస్తుంది, ఇందులో మూడు రౌండ్లలో దాదాపు 200 మంది గోల్ఫర్లు పోటీ పడుతున్నారు. 2025 ఈవెంట్ మెర్సిడెస్‌బెంజ్ గ్లోబల్ కార్యాలయం స్టట్‌గార్ట్‌లో జరిగే ట్రోఫీ ఇండియా సిరీస్ యొక్క దీర్ఘకాలిక విజయలక్ష్యాన్ని సాధించింది, ఈ సిరీస్ ప్రతి ఏటా 60వేల మందికి పైగా భారతీయ గోల్ఫర్లను ఆకర్షిస్తుంది. భారతదేశ జాతీయ ఫైనల్స్ విజేతలు 'స్టట్‌గార్ట్'లో దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని పొందారు, అయితే ప్రత్యేకమైన "డ్రైవ్ టు మేజర్" పోటీ మరోసారి ఒక విశిష్ట భారతీయుడికి ది ఓపెన్ ఛాంపియన్‌షిప్‌కు విఐపి ట్రిప్‌ను అందించింది. ఈ సంవత్సరం "డ్రైవ్ టు మేజర్" విజేత కేదార్ థాపర్, గత జూలైలో ఉత్తర ఐర్లాండ్‌లోని రాయల్ పోర్ట్‌రష్‌లో జరిగిన ది ఓపెన్ ఛాంపియన్‌షిప్‌కు అన్ని ఖర్చులతో కూడిన ట్రిప్‌ను సంపాదించాడు, అక్కడ అతను ది ఓపెన్ యొక్క అధికారిక ఆటోమొబైల్ భాగస్వామి అయిన మెర్సిడెస్‌బెంజ్ అతిథిగా చివరి రౌండ్ తర్వాత ఛాంపియన్ షిప్ వేదికలో ఫైనల్స్ ఆడాడు. మెర్సిడెస్‌బెంజ్ యొక్క ప్రపంచ ప్రధాన కార్యాలయం స్టట్‌గార్ట్‌లో ఏటా జరిగే మెర్సిడెస్‌ట్రోఫీ వరల్డ్ ఫైనల్ అమెచ్యూర్ గోల్ఫ్ యొక్క అత్యంత ప్రతిష్టాత్మక ఈవెంట్‌లలో ఒకటిగా ఉంది ఈ పోటీ వివిధ దేశాలమధ్య స్నేహం మరియు బ్రాండ్ ప్రభావిత ఆతిథ్యరంగాన్ని కలపడం లక్ష్యాలుగా ఈ ఈవెంట్ జరుగుతుంటుంది.



## జోహోర్ కప్ తొలి మ్యాచ్‌లో భారత్ విక్టరీ

**న్యూఢిల్లీ:** సుల్తాన్ ఆఫ్ జోహోర్ కప్-2025, తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ గ్రేట్ బ్రిటన్‌ను భారత్ ఓడించింది. మలేషియాలోని జోహోర్ బహ్రులో శనివారం జరిగిన 2025 సుల్తాన్ ఆఫ్ జోహోర్ కప్‌లో భారత పురుషుల హాకీ జట్టు గ్రేట్ బ్రిటన్‌తో తన ప్రచారాన్ని ప్రారంభించింది. గ్రేట్ బ్రిటన్ జట్టుతో తలపడిన భారత్ 3-2 తేడాతో ఉత్కంఠభరితమైన విజయంతో టోర్నమెంట్‌ను ప్రారంభించింది. 22వ నిముషంలో భారత్ ఎదురుదాడిలో మ్యాచ్‌లో తన తొలి గోల్ సాధించింది. 26వ నిముషంలో గ్రేట్ బ్రిటన్ భారత రక్షణకు వ్యతిరేకంగా 3 ఆన్ 2 పరిస్థితిలో 1-1తో సమం చేసింది.



మొదటి క్వార్టర్ తర్వాత రెండు జట్లు గోల్ కోసం చేసిన గట్టి ప్రయత్నంలో రెండు గోల్స్ వచ్చాయి. రెండవ అర్ధభాగంలో భారత్ ఆటను తన ఆధీనంలో ఉంచుకుంటూ బ్రిటిష్ రక్షణ వ్యవస్థపై ఒత్తిడి తెచ్చింది. ఆట ముగియడానికి కేవలం 2 సెకన్లు మాత్రమే ఉండగా, భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించింది. 45వ నిముషంలో కెప్టెన్ రోహిత్ గోల్ కీపర్ శక్తివంతమైన డ్రాగ్‌ఫ్లిక్‌తో సులభంగా గోల్‌గా మార్చాడు. అయితే 46వ నిముషంలో బ్రిటన్ చివరి క్వార్టర్ మొదటి నిమిషంలో పెనాల్టీ స్ట్రోక్‌తో స్కోరును 2-2గా సమం చేసింది. 52వ నిముషంలో రోహిత్ తన రెండవ పెనాల్టీ కార్నర్ కన్వర్షన్ తర్వాత రెండు గోల్స్ పూర్తి చేసి భారత్‌ను తిరిగి 3-2తో ఆధిక్యంలోకి తీసుకెళ్లి బ్రిటన్‌ను ఓడించాడు.




# కంగారూలకు టెర్రర్

### ఆస్ట్రేలియాను తారెత్తించిన బౌలర్లు

**న్యూఢిల్లీ:** టీమిండియా, ఆస్ట్రేలియా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఈ నెల 19న పెర్త్‌లో ప్రారంభమవుతుంది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికైంది. గత సిరీస్‌లో టీమ్ ఇండియాలో భాగమై ఆసిస్‌ను బెంబేలెత్తించిన ప్లేయర్లలో ఇద్దరికి ఈసారి చోటు దక్కలేదు. గత ఆస్ట్రేలియాతో జరిగిన చివరి ఐదు వన్డే సిరీస్‌లను పరిశీలిస్తే భారత్ బౌలర్లు కంగారులను కంగారెత్తించారు. ఈ బౌలర్లను చూస్తే ఆస్ట్రేలియాకు టెర్రర్.

అయితే ఇప్పుడు జరగనున్న మ్యాచ్‌కు టీమిండియాలో వారిలో ఇద్దరికి భారత్ సెలక్టర్లు స్థానం కల్పించకపోవడం విశేషం. గత సిరీస్‌లలో ఆసిస్‌ను తారెత్తించిన 5 గురు భారత్ బౌలర్లలో 2019లో ఆస్ట్రేలియాతో జరిగిన స్వదేశీ వన్డే సిరీస్‌లో కుల్దీప్ యాదవ్ భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉన్నాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో అతను 10 వికెట్లు పడగొట్టాడు. రెండవ, మూడవ వన్డేల్లో అతను మూడు వికెట్లు పడగొట్టాడు. ఈ సిరీస్‌ను ఆస్ట్రేలియా 3-2తో గెలుచుకున్నప్పటికీ, కుల్దీప్ ఖచ్చితంగా ఆసీస్‌కు కష్టకాలం ఇచ్చాడు. అలాగే 2020లో ఆస్ట్రేలియాతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో మహ్మద్ షమీ అద్భుతంగా రాణించాడు. ఈ సిరీస్‌లో షమీ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు, మూడు మ్యాచ్‌ల్లో మొత్తం 7 వికెట్లు పడగొట్టాడు. అందుకే టీం ఇండియా ఆస్ట్రేలియాను 2-1 తేడాతో ఓడించింది. 2021లో భారత్, ఆస్ట్రేలియా మూడు వన్డేలు కూడా ఆడాయి. ఈ సిరీస్‌ను ఆస్ట్రేలియా 2-1తో గెలుచుకుంది. సిరీస్‌ను గెలవడంలో టీమ్ ఇండియా విఫలమైనప్పటికీ, మహమ్మద్ షమీ, జస్‌ప్రీత్ బుమ్రా ఆసీస్‌కు కష్టకాలం ఇచ్చారు. ఇందులో ఇద్దరు బౌలర్లు చెరో 4 వికెట్లు పడగొట్టారు. శార్దూల్ ఠాకూర్ కూడా 3 వికెట్లు పడగొట్టాడు. అలాగే 2022లో భారత్, ఆస్ట్రేలియా జట్లు మూడు వన్డేల సిరీస్ కూడా ఆడాయి.

ఈ సిరీస్‌ను ఆస్ట్రేలియా 2-1తో గెలుచుకుంది. టీమ్ ఇండియా తరఫున మహమ్మద్ సిరాజ్ అసాధారణ ప్రదర్శన ఇచ్చి 5 వికెట్లు తీసుకుని అత్యధిక వికెట్లు పడగొట్టిన ప్లేయర్‌గా ఉన్నాడు. 2023 ఐసీసీ వన్డే ప్రపంచ కప్‌కు ముందు, భారత్, ఆస్ట్రేలియా మూడు వన్డేల సిరీస్ ఆడాయి. ఈ సిరీస్‌లో భారత్ ఆస్ట్రేలియాను 2-1 తేడాతో ఓడించింది. భారత్ విజయంలో మహమ్మద్ షమీ కీలక పాత్ర పోషించాడు. భారత్ తరఫున షమీ కేవలం రెండు మ్యాచ్ ల్లోనే 6 వికెట్లు పడగొట్టాడు.

# భారత్ 518తో ఇన్నింగ్స్ డిక్లేర్

### 378 రన్స్‌తో వెనుకబడిన వెస్టిండీస్

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో రెండో టెస్ట్‌లో టీమిండియా పట్టు బిగించింది. ముందుగా బ్యాటింగ్‌లో భారీ స్కోర్ చేసిన భారత్ ఆ తర్వాత బౌలింగ్‌లో చెలరేగింది. రవీంద్ర జడేజా (3/98) తీన్మార్ బౌలింగ్‌తో రెండో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 43 ఓవర్లలో 4 వికెట్లకు 140 పరుగులు చేసింది. ఆ జట్టు ఇంకా 378 పరుగుల వెనుకంజలో ఉంది. ఓపెనర్లు త్యాగనరైన్ చంద్రపాల్ (67 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 34), జాన్ కాంప్‌బెల్ (25 బంతుల్లో 2 ఫోర్లతో 10) మరోసారి నిరాశపర్చగా, అలిక్ అథనాజే (84 బంతుల్లో 5 ఫోర్లతో 41), షైహోప్ (46 బంతుల్లో 5 ఫోర్లతో 31 బ్యాటింగ్) పర్వాలేదనిపించారు. రోస్టన్ ఛేజ్ (0) డకౌట్ కాగా, టెవిన్ ఇమ్లాచ్ (14 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. భారత బౌలర్లలో జడేజా మూడు వికెట్లు, కుల్దీప్ యాదవ్ ఒక వికెట్ పడగొట్టాడు. అంతకు ముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 134.2 ఓవర్లలో 5 వికెట్లకు 518 పరుగుల భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (258 బంతుల్లో 22 ఫోర్లతో 175), శుభ్‌మన్ గిల్ (196 బంతుల్లో 2 సిక్స్‌లతో 16 ఫోర్లతో 129 నాటౌట్) శతకాలతో చెలరేగారు. నితీష్ కుమార్ (43), ధ్రువ్ జురెల్ (44), కేఎల్ రాహుల్ (38) హాఫ్ సెంచరీలు చేజార్చుకున్నారు. వెస్టిండీస్ బౌలర్లలో జొమెల్ వారికన్ 3, రోస్టన్ ఛేజ్ ఓవికెట్ పడగొట్టారు. కాగా, రెండోరోజూ టీమిండియా ఆధిపత్యం చెలాయించింది. 318/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆట ప్రారంభించిన భారత్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. రెండో ఓవర్‌లో అనవసర పరుగుకు యత్నించి యశస్వి జైస్వాల్ రనౌట్‌గా వెనుదిరిగాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 74 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన నితీష్‌తో కలిసి గిల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో గిల్ 95 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. మరో ఎండ్‌లో నితీష్ దూకుడుగా ఆడే యత్నంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. క్రీజులోకి ధ్రువ్ జురెల్ రాగా, మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడిన గిల్ తొలి సెషన్‌ను ముగించాడు. దాంతో టీమిండియా 427/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.





## జిఎస్టీ తగ్గింపుతో ట్రాక్టర్ సేల్స్‌జోరు

**ముంబయి, అక్టోబరు 11:** జీఎస్టీ తగ్గింపు, పండుగ సీజన్ నేపథ్యంలో పెరిగిన డిమాండ్‌తో సెప్టెంబర్ ట్రాక్టర్ల అమ్మకాలు రికార్డులను సృష్టించాయి. ట్రాక్టర్, మెకనైజేషన్ అసోసియేషన్ డేటా ప్రకారం సెప్టెంబర్‌లో దేశీయ మార్కెట్లో 1.46లక్షల కంటే ఎక్కువ ట్రాక్టర్లు అమ్ముడయ్యాయి. గతంలో అత్యధిక సంఖ్య అక్టోబర్ 2024లో 1,44,675 ట్రాక్టర్లు అమ్ముడయ్యాయి. కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీ రేట్లను తగ్గించింది. తాజాగా ట్రాక్టర్లపై జీఎస్టీని 12 శాతం నుంచి కేవలం 5శాతానికి తగ్గించారు. 1,800 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం కలిగిన రోడ్ ట్రాక్టర్లపై పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ మధ్య మొత్తం 7.61 లక్షల ట్రాక్టర్లు అమ్ముడయ్యాయి. ఇది గత సంవత్సరం ఇదే కాలం కంటే 20 శాతం ఎక్కువ. దీపావళి సీజన్‌లో డిమాండ్ మరింత పెరుగుతుందని, వార్షికఅమ్మకాలు మొదటిసారిగా 10లక్షల యూనిట్లను దాటవచ్చని నిపుణులు భావిస్తున్నారు. భారత్‌లో అతిపెద్ద ట్రాక్టర్ తయారీదారు మహీంద్రా అండ్ మహీంద్రా, సెప్టెంబర్‌లో డీలర్‌షిప్‌లకు సరఫరాలను 50 శాతం పెంచింది. ఎంఅండ్ఎం వ్యవసాయ పరికరాల వ్యాపార అధ్యక్షుడు విజయ్ నక్రా మాట్లాడుతూ.. జీఎస్టీ రేటు తగ్గింపు నవరాత్రి తొమ్మిది రోజుల్లో అమ్మకాల్లో గణనీయమైన పెరుగుదలకు దారి తీసింది. ఎస్కార్ట్స్ కుబోటా అమ్మకాలు సెప్టెంబర్‌లో 49 శాతం పెరిగి 17,800 యూనిట్లకు చేరుకున్నాయి. ఇది కంపెనీ చరిత్రలో అత్యుత్తమ నెలగా నిలిచింది. సోనాలికా ట్రాక్టర్స్ దాదాపు 27,800 ట్రాక్టర్లను విక్రయించింది.

## క్రిప్టో మార్కెట్‌లో 7 లక్షల కోట్ల డాలర్లు ఆవిరి!

### చైనాపై 100% సుంకాలు వేస్తామన్న ట్రంప్ ప్రకటన కీలకం



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తీసుకున్న కొత్తనిర్ణయం క్రిప్టో మార్కెట్‌ను సమూలంగా వణికించింది. క్రిప్టోమార్కెట్‌లో ఏకంగా రెండు లక్షలకోట్ల డాలర్లు ఆవిరి అయ్యాయి. చైనాపై 100శాతం సుంకాలనుప్రకటించడమే క్రిప్టోమార్కెట్‌పై ఒత్తిడిని పించింది. బిట్‌కాయిన్, ఎథెరియం, డాగ్‌కాయిన్‌వరకూ క్రిప్టో ఆస్తులన్నీ దెబ్బకు క్షీణించాయి. ఇవేకాకుండాఅమెరికా స్టాక్ మార్కెట్‌కూడా గణనీయమైన నష్టాలు ఎదుర్కొంది. టెస్లా, అమెజాన్‌స్టాక్‌లు ఒత్తిడికి లోనయ్యాయి. ట్రంప్ నిర్ణయం ప్రపంచ వ్యాప్తంగా 1.6 మిలియన్లకుపైగా క్రిప్టో పెట్టుబడిదారులను ప్రభావితంచేసింది. ఆయన నిర్ణయం 19 బిలియన్‌డాలర్లకుపైగాక్రిప్టో షేర్లను తుడిచిపెట్టింది. ఒక గంటలోనే ఏడు బిలియన్ డాలర్లకుపైగా వాటాలు తుడిచిపెట్టుకుపోఆయయి. డిజిటల్ ఆస్తుల చరిత్రలో అతిపెద్ద అమ్మకంగా రికార్డు అయింది. క్రిప్టో మారెనకట్‌క్యాప్ 560 బిలియన్ డాలర్లుగా చెపుతున్నాయి. క్రిప్టో, స్టాక్ మార్కెట్లను కలిపితే పెట్టుబడిదారులు ఒక్కరోజులో సుమారు రెండు ట్రిలియన్ డాలర్లు లేదా 177.44 లక్షలకోట్లు కోల్పోయారని బిజినెస్ అనలిస్టులు చెపుతున్నారు. ట్రంప్ ప్రకటించిన ట్రేడింగ్ మొదటి గంటలోనే ఏడు బిలియన్ డాలర్లకుపైగా పొజిషన్లు స్క్వేర్‌చేసారని తేలింది. మల్టీకాయిన్ క్యాపిటల్ ప్రధాన వ్యాపారి బ్రియాన్ స్ట్రుగాట్స్ ఎక్స్ఛేంజిలు డీఫై ప్లాట్‌ఫామ్‌ల ద్వారా భయాందోళనలు రావడంతో మొత్తం మార్కెట్‌నష్టాలు 30 బిలియన్ డాలర్లకు మించే ఉంటుందని అంచనావేస్తున్నారు.




# డీమార్ట్ రాబడులు రూ.16,218 కోట్లు!

**ముంబయి, అక్టోబరు 11:** ప్రముఖ రిటైల్ సంస్థ డీమార్ట్ (అవెన్యూ సూపర్‌మార్ట్స్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను శనివారం ప్రకటించింది. ఈ ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. కంపెనీ ఆదాయం గణనీయంగా పెరిగినప్పటికీ, నికర లాభం గత త్రైమాసికంతో పోలిస్తే తగ్గింది. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో డీమార్ట్ రూ. 746.55 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. ఇది గత త్రైమాసికంలో నమోదైన రూ. 829.73 కోట్లతో పోలిస్తే సుమారు 10 శాతం తక్కువ. అయితే, గతేడాది ఇదే సమయంతో (రూ. 710.37 కోట్లు) పోల్చినప్పుడు లాభం 5 శాతం పెరగడం గమనార్హం. మరోవైపు, కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం భారీగా పెరిగింది. ఈ త్రైమాసికంలో ఆదాయం రూ. 16,218.79 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 15 శాతం అధికం. అదేవిధంగా, గత త్రైమాసికంతో పోలిస్తే ఆదాయం దాదాపు 2 శాతం వృద్ధి చెందింది. ఆదాయం పెరిగినా లాభం తగ్గడానికి ప్రధాన కారణంగా ఖర్చులు పెరగడమేనని తెలుస్తోంది. ఈ త్రైమాసికంలో కంపెనీ మొత్తం ఖర్చులు రూ. 15,248.89 కోట్లకు చేరాయి. ఇది గతేడాదితో పోలిస్తే 16 శాతం, గత త్రైమాసికంతో పోలిస్తే 2.5 శాతం ఎక్కువ. దీంతో కంపెనీ లాభదాయకతపై ప్రభావం పడింది. ఎబిటా (వడ్డీ, పన్నులు, తరుగుదల ముందు లాభం) మార్జిన్ గతేడాది 7.9 శాతం ఉండగా, ఈసారి 7.6 శాతానికి తగ్గింది. ఈ ఫలితాలపై అవెన్యూ సూపర్‌మార్ట్స్ సీఈఓ అన్షుల్ అసావా మాట్లాడుతూ, ఈ త్రైమాసికంలో మా ఆదాయం 15.4 శాతం పెరిగింది. నికర లాభం 5.1 శాతం వృద్ధి చెందింది. ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లలో చేసిన మార్పుల ప్రయోజనాన్ని వినియోగదారులకు బదిలీ చేశాం. ఈ త్రైమాసికంలో 8 కొత్త స్టోర్లను ప్రారంభించాం. దీంతో సెప్టెంబర్ 30 నాటికి మా మొత్తం స్టోర్ల సంఖ్య 432కు చేరిందని వివరించారు.



## రిలయన్స్ పవర్ సిఎఫ్ఒను

# అరెస్టు చేసిన ఇడి!

**ముంబయి, అక్టోబరు 11:** ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. రూ.68 కోట్ల నకిలీ బ్యాంక్ గ్యారెంటీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో రిలయన్స్ పవర్ లిమిటెడ్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) అశోక్ కుమార్ పాల్‌ను శనివారం అరెస్ట్ చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) నిబంధనల కింద ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఏడేళ్లుగా రిలయన్స్ పవర్‌లో సీఎఫ్‌వోగా పనిచేస్తున్న అశోక్ పాల్, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఈసీఐ)కి రూ.68 కోట్లకు పైగా విలువైన నకిలీ బ్యాంక్ గ్యారెంటీని సమర్పించారని ఈడీ ఆరోపించింది. ఈ నకిలీ గ్యారెంటీలను నిజమైనవిగా నమ్మించేందుకు, ఎస్‌బీఐ, పీఎన్‌బీ వంటి ప్రముఖ బ్యాంకుల పేర్లను పోలిన ఫేక్ ఈమెయిల్ డొమైన్లను సృష్టించి ఉపయోగించినట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాకుండా, ఫిలిప్పీన్స్‌లోని మనీలాలో అసలు ఉనికిలోనే లేని ఓ విదేశీ బ్యాంక్ బ్రాంచ్ నుంచి కూడా గ్యారెంటీ పత్రాలు సృష్టించినట్లు అధికారులు గుర్తించారు. ఈ మోసంలో ఒడిశాకు చెందిన బిస్వాల్ ట్రేడ్‌లింక్ అనే చిన్న కంపెనీ కీలక పాత్ర పోషించినట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. కేవలం కాగితాలపై మాత్రమే ఉన్న ఈ కంపెనీ ద్వారానే రిలయన్స్ పవర్ తరఫున నకిలీ గ్యారెంటీలను ఏర్పాటు చేసినట్లు తేలింది. ఈ ఆరోపణలకు సంబంధించి బిస్వాల్ కంపెనీ డైరెక్టర్‌ను గత ఆగస్టులోనే అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు రూ.17 వేల కోట్లకు పైగా బ్యాంకు రుణాలను దారి మళ్లించాయన్న ఆరోపణలపై ఈడీ ఇప్పటికే విస్తృత దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా యస్ బ్యాంక్ నుంచి పొందిన రూ.3 వేల కోట్ల రుణం, రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు సంబంధించిన రూ.14వేల కోట్ల మోసంపై విచారణ కొనసాగుతోంది. ఈ కేసుల దర్యాప్తులో భాగంగానే తాజా అరెస్ట్ జరిగినట్లు తెలుస్తోంది. గతంలో ఈడీ అధికారులు అనిల్ అంబానీని కూడా విచారించిన విషయం తెలిసిందే.

## గూగుల్‌పేతో చెల్లింపుల

# రక్షణ లేదు!

### టెలికాం సెక్రటరీ నీరజ్ మిట్టల్

G Pay


**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** గ్లోబల్ పేమెంట్ అగ్రిగేటర్ గూగుల్‌పే ఇప్పటివరకూ ఫ్రాడ్‌రిస్క్ ఇండికేటర్ (ఎఫ్ఆర్ఐ)వ్యవస్థలోకి రాలేదని టెలికాం సెక్రటరీ నీరజ్ మిట్టల్ అన్నారు. దీనితో గూగుల్‌పేలో జరుగుతున్న లావాదే వీలకు ఎలాంటి రక్షణ లేదని అన్నారు. ఎఫ్ఆర్ఐలో చేరకపోవడంవల్ల మూడోవంతు యుపిఐ చెల్లింపులు సురక్షితంగా లేవని అన్నారు. సైబర్‌మోసాల కట్టడికోసం టెలికాం డాట్ ఫైనాన్షి యల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్ (ఎఫ్ఆర్ఐ)ను ప్రవేశపెట్టింది. బ్యాం కులు, యుపిఐ సర్వీస్‌ప్రొవైడర్లు ఆర్థికసంస్థలతోముందుగానే ఉన్న సమాచారం ఆధారంగా పనిచేస్తుంది. డిజిటల్ చెల్లింపులను ఏదైనా మొబైల్ నంబరుకు చేసే సమయంలో ఈ టూల్ తనిఖీచేస్తుంది. ఏదైన మొబైల్‌నంబరువల్ల ఆర్థికమోసం జరిగేందుకు ఎంత అవకాశం ఉందో కూడా ఎఫ్ఆర్ఐ మీడియం, హై, వెరీ హై అని వర్గీకరించి తెలియచేస్తుంది.

# ఎక్ఛేంజిల్లో 'టాటాసన్స్' లిస్టింగ్‌చేయండి

### -షాపూర్జీ పల్లోంజీ మిస్త్రీ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** టాటాగ్రూప్‌ప్రధాన సంస్థ టాటాసన్స్‌ను స్టాక్ మార్కెట్‌లో నమోదుచేయాలంటూ ఎస్పీ గ్రూప్ ఛైర్మన్ షాపూర్జీ పల్లోంజీ మిస్త్రీ స్పష్టంచేసారు. టాటాసన్స్‌లో 66శాతం వాటా కలిగిన టాటా ట్రస్ట్ సభ్యుల వివాదాలనేపథ్యంలోమరోమారు మిస్త్రీ ఈ వ్యాఖ్యలుచేసారు. టాటాసన్స్‌లో 18.37శాతం వాటాతో షాపూర్జీ పల్లోంజీ కుటుంబం అతిపెద్ద మైనార్టీ వాటాదారుగా ఉంది. ఆర్బీఐ నిర్దేశించిన ఎన్‌బిఎఫ్‌సి అప్పర్‌లేయర్ వర్గీకరణ కింద టాటాసన్స్‌ను గతనెల 30లోగా స్టాక్ ఎక్ఛేంజిల్లో నమోదుచేయాల్సి ఉందని మిస్త్రీ అన్నారు. నిబంధనలు పాటించి ఎక్స్ఛేంజిల్లో నమోదుచేయాలని కోరారు. పారదర్శకత పరంగా ఈ ప్రతిష్టాత్మక సంస్థ తన వ్యవస్థాపకుడు జెంషెడ్‌జీ టాటాస్ఫూర్తిని కొనసాగిస్తుందనే ఆశిస్తున్నట్లు షాపూర్జీ అన్నారు. ఉద్యోగులు, ఇన్వెస్టర్లు, ప్రజలు ఇలా అన్ని వర్గాలకు ఈసంస్థపై ఉన్న విశ్వాసాన్ని కొనసాగిస్తుందనే అనుకుంటున్నామని పేర్కొన్నారు. సమానత్వం న్యాయం ప్రజాప్రయోజన సూత్రాల ఆధారంగా ఆర్‌బిఐ నిర్ణయం తీసుకుంటుందన్న నమ్మకం తమకు ఉందన్నారు. అనుకున్నట్లే బోర్డు సమావేశం జరిగినా వివాదాస్పద అంశాలేవీ చర్చకురాలేదు. బోర్డు నియామకాలు, పాలన అంశాలజోలికి పోలేదు.

ఆసుపత్రులు, గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులు వంటి ధాతృత్వఅంశాలపైనే నివేదికలు రాగా వాటిపై చర్చించారు. మెహ్లీ మిస్త్రీ ఆధ్వర్యంలోని నలుగురు ట్రస్టీలు, నియోల్ టాటా వర్గానికి మధ్య పొరపొచ్చాలు వచ్చి టాటాసన్స్‌ను విభజించాలన్న స్థాయికి వివాదాలు చేరుకున్న సంగతి తెలిసిందే.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14